NOT FOR SALE
SPECIMEN COPY

ప్రాకృత గ్రంథకర్తలూ ప్రజాసేవాహూ

ధరించటానికి ఎందరో సాహిత్య పురావస్తుకారుల, సేకర్తల సహకారం మాకు తప్పనిసరి. ఇది నలుగురికీ ఉపయోగపడే మంచిపుస్తకం, శతాబ్దికి ముందటిది, అర్ధశతాబ్దికి ముందటిది అంటూ మా దృష్టికి అటువంటిదాన్ని లేదా అటువంటి పుస్తకాలను ఎవరూ తెచ్చినా వారికి ఋణపడి ఉంటాం.

మీ

ప్రాచీ పబ్లికేషన్స్

ప్రాకృత గ్రంథకర్తలూ ప్రజాసేవానూ

పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రి

ప్రాచీ పబ్లికేషన్సు

Prakrita Granthakartaloo Prajasevanoo.
By **Panchagnula Adinarayana Sastry.**

© Prachee Publications. 1994.

Price : Rs. 30/-

I S B N 81-7443-003-2.

Title : CHANDRA

Published by P. P. C. JOSHI,

for Prachee Publications,
1-1-336/73, Chikkadpally,
Hyderabad-500 020.

Printed at : Shivaji Press, Secunderabad.

పాతకొత్తల మేలుకలయిక పంచాగ్నులవారు

అక్కిరాజు రమాపతిరావు

ఆధునిక తెలుగుసాహిత్యంలో కందుకూరి, గురజాడ, గిడుగుల అధ్యాయం తర్వాత భాషాసాహిత్యసామాజిక విషయాలలో ఒక కొత్త దృక్పథమూ ఒక నూతనవికాసమూ బలపడ్డాయి. ఒక ఉదారవాదమూ ప్రాయికంగా సాంఘికవికాసానికే సాహిత్యంతోడుపడాలనే ప్రజాస్వామిక పురోగమన భావాలూ చోటుచేసుకున్నాయి. పండితులు పండితులకోసంచేసుకునే రచనలు సమాజానికి పరిత్యాజ్యాలు అనీ తేలింది. సామాన్యప్రజలలో విజ్ఞానం, సామాజిక అవ్యవస్థలపట్ల వైమనస్యం లక్ష్యించనిసాహిత్యం ఏంసాహిత్యమని ? కందుకూరినుంచి గిడుగువరకు ఒక ముప్పాతిక శతాబ్దం తెలుగువారిని ప్రబోధించడం జరిగింది. ఈ శతాబ్దపు ఈ పునరుజ్జీవన సాహిత్యోద్యమనేత ఉన్నవలక్ష్మీనారాయణ. పదివందల ఏళ్ళకిందట నన్నయగారు తెలుగుసాత్యానికి తత్రాపీపద్యానికి ఎటువంటి అపూర్వ, అనన్య వికాసం కలిగించారో ఈ శతాబ్దంలో ఉన్నవవారు వచనరచనకు అటువంటిగౌరవం కలిగించారు. నిజానికి అంతకుముందే గద్యతిక్కనత్వం ప్రేమమీర తెలుగువారు కందుకూరికి కట్టబెట్టారు కాబట్టి ఉన్నవను వచనతిక్కన అని అనలేకపోయాం. తిక్కనగారాశించిన సాహిత్యప్రయోజనాన్నే ఉన్నవవారు తమవాడుక భాషాప్రీతి ద్వారా సాధించారు.

ఇంగ్లీషు సాహిత్యంతో బాగా పరిచయముండి ఆ సాహిత్యంలోని వివిధ ప్రక్రియలనూ ఆకళింపుచేసుకొని కళాశాల విద్యాభ్యాసానికికూడా అంతో ఇంతో పాత్రమైఉన్న రచయితలు సాహిత్యంలో నవ్యరీతులపట్ల మోజుపడ్డారన్నా, వాటిని తెలుగులోకి తేవాలని అభిలాషించారన్నా అర్థంచేసుకోవచ్చు. కాని వేద వేదాంగవేత్తలై సంస్కృతవాసనలతో పుట్టిపెరిగినవారు గురుకుల అధ్యయన, అధ్యాపనల ద్వారా తమ సాహితీమూర్తిమత్వాన్ని రూపొందింప జేసుకున్నవారు కందుకూరి, గిడుగు, గురజాడల సాహిత్యోద్యమప్రభావితులైనారంటే, సర్వాత్మనా ఆ ముగ్గురుమూర్తుల మార్గదర్శనాన్ని ఆరాధించారంటే అది కొంత వింత అనిపించకపోదు. అంటే వాళ్ళు కాలజ్ఞానం కలవాళ్ళన్నమాట.

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారిని చూడండి. శ్రౌతస్మార్తాలు కూలంకషంగా సాధించిన పండితవంశం వారిది. మంత్రశాస్త్రవేత్తలు, జ్యోతిశ్శాస్త్రవేత్తలు వారు. అటువంటివాళ్ళ దగ్గరే వారు చదువుకున్నారు. అయినా ఈ శతాబ్ది తెలుగుకథా రచయితలలో ఘనాపాఠి శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రి. తెలుగుకథకి ఆయనలా హృద్యతను, అందచందాలను చేకూర్చినవారు మరి వేళ్ళమీదమాత్రమే లెక్కపెట్టగలిగినంతమంది అయినా ఉన్నారో లేరో! దీనికికారణం శ్రీపాదవారు హృదయవాది. మానవ హృదయవేది కూడాను. మానవత్వాన్ని మించిన మహితాదర్శం మరొకటి లేదనీ ఉండకూడదనీ ఆయన కథానుశాసనం. సనాతనులమని అనుకొనేవారిని సబబులేని ఆచార సంప్రదాయాందుల్ని శ్రీపాదవారు ఎంతగానో ఈసడించుకున్నారు. సమాజంలో తరతరాలుగా పైస్తరంలో ఉన్నవారిలో ఇటువంటి భావపరివర్తన ఒకటి ఈ శతాబ్దంలో కనపడుతుంది. అటువంటి వారికి ప్రతినిధులైన వారిలో పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రిగారుకూడా ఎంతగానో చెప్పుకోదగినవారు. పంచాగ్నులవారు సుమారు అరవైఏళ్ళుమాత్రమే జీవించారు. ఈయనవంటి వారివల్ల వ్యావహారికభాషకు శంఖంలోనితీర్థం ప్రతిపత్తి కలిగింది. గిడుగువారి మాటకు ఇక విప్రతిపత్తి అంటూ లేకుండా పోయింది.

1933వ సంవత్సరం డిసెంబర్‌నెల చివరివారంలో రాజమహేంద్రవరంలో గిడుగువారి సప్తతితమ జన్మదినోత్సవం మూడురోజులపాటు జరిగింది. అప్పుడు వ్యవహారికభాష పట్టాభిషేకోత్సవానికి శ్వేతచ్ఛత్రం పట్టినవారు, పంచాగ్నుల వారే. అంటే ఏమిటి? ఆ మహోత్సవానికి అధ్యక్షత వహించి వెండి'కేసు"(సూట్‌కేస్‌లాగా)లో గిడుగువారి రచనలను, అభినందన సంపుటమైన వ్యాససంగ్రహాన్ని ఆ అభినవ వాగనుశాసనుడికి బహూకరించినవారు పంచాగ్నులవారే. వృద్ధగౌతమి తీరాన మళ్ళీ ఇది ఒక మహత్తరసంఘటన అని వ్యాఖ్యానించారు ఆ సన్నివేశాన్ని పంచాగ్నులవారు. రామమూర్తిపంతులుగారికి కానుకగా ఇచ్చిన వ్యాససంగ్రహంలోదే 'ప్రాకృతగ్రంథకర్తలూ- ప్రజాసేవానూ' అనే చొక్కపు అపరంజితో తులతూగ గలిగిన ఈ రచన.

ఈ రచనలో ఆయన సంస్కృత, ప్రాకృత పాండిత్యం ఆశ్చర్యంగొలుపుతుంది. బౌద్ధ, జైన సాహిత్యాలగురించి లోకానికి పరిచితంకాని అనేకసంగతులాయన ఈ వ్యాసంలో తెలిపారు. ప్రాకృత సాహిత్యవిషయమై పంచాగ్నులవారి

లోతైనపరిశీలన అనిదంపూర్వ్యమని ఒక సందర్భంలో పుట్టపర్తి నారాయణాచార్యుల వారన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రాకృతసాహిత్యాన్నిగూర్చిన వారి విశిష్టోపన్యాసాలను తాము విన్నామని ఆచార్యులవారిని కడపలో ఒకసారి దర్శించినప్పుడు వారు నాతోచెప్పారు. నేటి వ్యావహారికభాషోద్యమానికీ ఒకనాటిసంస్కృత ప్రాకృత సాహిత్యస్పర్ధకూ చాలా పోలికలున్నాయనీ సంస్కృతాభిమానులు నేటి పరగ్రాంథికులలాగా అప్పట్లో ప్రాకృతాన్ని ఈసడించుకున్నారనీ అయినా ప్రాకృత గ్రంథకర్తలు ప్రజాసామాన్యంలో విజ్ఞానవ్యాప్తిని చేయగలిగి వారి ఆదరానికి నోచుకున్నారనీ పంచాగ్నులవారి నిరూపణ ఈ వ్యాసంలో సిద్ధాంతితమైంది.

అందుకనేగాబోలు రామ్మూర్తి పంతులుగారు తాము సుమారు ఒక సంవత్సరంమాత్రమే నడపగలిగిన తెలుగుపత్రిక ముఖపత్రం తిలకవాక్యంగా రాజశేఖరుడి సుందరసూక్తిని ప్రకటించేవారు. ఆ సూక్తి ఏమంటే 'తులసి పవిత్రమైనదేకావచ్చు కాని రసికుడైనవాడు జాజిపూలను అభిమానిస్తాడా లేక తన జారుసిగలోన తులసిని అలంకరించుకుంటాడా ?' అని. అప్పట్లో పురుషులు కూడా అలంకారార్థం పువ్వులు ధరించేవారని ప్రవరుడివంటి నైష్ఠిక గృహస్థు వర్ణనద్వారా అల్లసాని వారుకూడా చెప్పకనే చెప్పినట్లైంది. పాండురంగ మాహాత్మ్యంలో నిగమశర్మకు వాళ్ళక్క జుట్టుదువ్వింది. ఇంతకూ సంస్కృతం తులసివంటిదనీ ప్రాకృతం జాజిపూలవంటిదనీ ప్రాకృతగ్రంథకర్తల అభిప్రాయం.

గొబ్బూరి వేంకటానంద రాఘవరావుగారు "నక్షత్రాలు" అనే గ్రంథంలో అతి సంస్కృతపండితుల సంస్కృత గ్రాంథికలౌల్యాన్నిగూర్చి హాస్యంచేశారు. ఒక గొప్పపండితులవారు తమఇంట్లో రాత్రి చోరులు (దొంగలనకూడదుకదా!) తమకు పనికివచ్చేసామానులు పట్టుకొనిపోయే పరిశీలనలోఉండగా సేవకులను సంస్కృతంలో ఉద్బోధించారనీ, అయనేవో మంత్రాలు చదువుకుంటున్నాడు మనకెందుకులెమ్మని ఆపనివాళ్ళు వినిపించుకోలేదనీ మర్రోజు పొద్దున్నే ఏమిటిరా? ఇంతమొద్దునిద్రఅయితే నేనట్లాచచ్చేది? మీ ఇద్దరి అన్నదమ్ములను కేకవేసినా ఒకరూ లేవలేదుఅని వాళ్ళను తప్పుపట్టగా ఏమనిపిలిచారో మాకు తెలవనే తెలవందే? అన్నారటవాళ్ళు. "హేతండులాంశః, హేతదంశః" అని నా నోరు నొప్పిపుట్టేట్లు పిలిచానుకదరా అన్నార్ట పండితులవారు. మీ సంసుకురుతం

మాకెలాగా తెలుస్తదిబాబూ అన్నారట ఆ పనివాళ్ళు. ఇంతకూ ఆ పనివాళ్ళపేర్లు పెదనూకడు, చిననూకడూఅయితే, పండితులవారు ఆ గ్రామ్యనామాల్ని ఉచ్చరించరుకదా! సొత్తు చోరీఅయినా ఫరవాలేదు. ఇలా ఉంటుంది మన పండితుల సంస్కృతీకరణాభిమానం అని రాఘవరావుగారు పరిహాసంచేశారు.

రాజమహేంద్రవరంలో రామ్మూర్తిపంతులుగారి సప్తతితమజన్మదినోత్సవానికి పంచాగ్నులవారు అధ్యక్షతవహించడం వ్యావహారిక భాషోద్యమ వ్యాపనంలో ఆ శిబిరంవారు ఆదినారాయశాస్త్రిగారిని ఎంత గౌరవించారో తెలుపుతుంది. లక్ష్య లక్ష్యణ సమన్వయం చెయ్యాలికదా! ఆయన సిద్ధాంతవేత్త. అంతేకాదు అనువర్తిత భాషాశాస్త్రజ్ఞుడుకూడాను. అందుకే భట్టకుమారిలస్వామి తంత్రవార్తికం నుంచి నండురి సుబ్బారావు యెంకిపాటలదాకా నవ్యసాహిత్య నవ్యతాస్థాపనానికే వ్యావహారికభాషాప్రాశస్త్య నిరూపకానికి పంచాగ్నులవారికి ఉపాదేయం అయినాయి. సంప్రదాయపండితులలో సాధారణంగా కన్పించని ఉదారదృక్పథం, విశాలహృదయం పంచాగ్నులవారిలో పుష్కలంగాఉన్నట్లు యెంకిపాటలపై వచ్చిన విమర్శలో వారు నండూరివారిపక్షం వహించిన వైనం తెలియజేస్తున్నది.

పంచాగ్నులవారి అభిభాషణను - రామ్మూర్తిపంతుల సప్తతితమజన్మదినాభినందన అధ్యక్షోపన్యాసాన్ని — శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు తమ "ప్రబుద్ధాంధ్ర" పత్రికలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఉత్సాహోద్వేగాలతో ప్రకటించారు. రామ్మూర్తి పంతులుగారిని పంచాగ్నులవారు "వృద్ధాశిష్యాగురుర్యువా" అని ప్రస్తుతించారా సందర్భంలో. ఈ ప్రశంస పంచాగ్నులవారికికూడా వర్తిస్తుందేమోననాలి. ఏమంటే వ్యావహారికభాషావాదులందరికంటేనూ ముందున్నారు వారు "జైనుల మతకథలు" చెవుతున్నప్పుడు. బహుశా ఆ తరంవారిలో అంతటి చిక్కని వ్యావహారికం రాసినవారు చాలా అరుదుగానే కన్పిస్తారు.

మరి ఆయన ఇంత ఆధునికభావాలు కలవారుకదా వాత్స్యాయనమహర్షి లోకతంత్రాన్ని, గౌతముడి ధర్మసూత్రాలనూ, కౌటిల్యుడి అర్థశాస్త్రాన్ని, రాజశేఖరుడి కావ్యమీమాంసను తెలుగులోకి తీసుకొనిరావడమూ, తమకు నలభై ఏళ్ళుకూడా రాకుండానే'ఆర్యభారతీ గ్రంథమాలిక'ను స్థాపించడమూ, సంస్కృతంలోని శాస్త్రవిజ్ఞానాన్ని తెలుగులోకి తేవాలని అహరహం ఆరాటపడిపోవడమూ ఏమిటని ఎవరికైనా సందేహం కలగవచ్చు. అదేవారి విశిష్టవ్యక్తిత్వం.

సంస్కృతంలోని జ్ఞానసంపదనంతా శాస్త్రవైదుష్యాన్నంతా తెలుగులోకి తీసుకొని రాగలిగినప్పుడే తెలుగు పటిష్ఠమూ, పరిపుష్టమూ అవుతుందని ఆ తరంవారి విశ్వాసం. అప్పుడే ఏ దేశభాషకైనా భావప్రకటన సౌలభ్యం, సామర్థ్యం పరమ గరిష్ఠస్థాయికి చేరుకుంటాయని వాళ్ళనమ్మకం.

లేకపోతే పంచాగ్నులవారి వంటివారి విద్వత్తకు, వారు చదుకున్న చదువుకు సాఫల్యంఏమిటి? సార్థక్యంఏమిటి? వెనకటికి ఒక్కొక్క శాస్త్రంలో అమేయప్రతిభ సాధించటానికి ఆశాస్త్రాన్ని పన్నెండేళ్ళు అధ్యయనంచేసేవారుట. ఏ కాశీలోనో, వర్ధాంగలోనో, నవద్వీపంలోనో తర్కాన్నో, వ్యాకరణాన్నో, సాహిత్యాన్నో పన్నెండేళ్ళు పాఠంచెప్పగల మహాపండితులుండేవారు. అక్కడ ఆ చదువులు పూర్తిచేసుకుని మాతృభాషాప్రాంతాలకువచ్చినవారిని కాశీపండితులనేవారు. ఇంచుమించుగా కిందటిశతాబ్దిముగిసి ఈ శతాబ్ది తొలిదశకాలదాకా ఈ సంప్రదాయ పండితులుండేవారు.

చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారి కాశీయాత్రలో, కథలు - గాథలులో అలనాటి కాశీపండితుల సారస్వతమూర్తిమంతాన్ని సంతోషంగా సాక్షాత్కరింప చేసుకోవచ్చు.

పన్నెండేళ్ళచొప్పున ఒక్కొక్క శాస్త్రాన్ని మథించి సాధించినవారి కోవలోనివారు కాకపోయినా పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రిగారుకూడా కాశీ పండితులే. కాశీవెళ్ళి చదువుకున్నారాయన. కావ్యవ్యాకరణతీర్థులైనారు. ఒక్క శాస్త్రంలో తీర్థత్వం సంపాదించడమే గొప్పవిషయం. బహుశా పంచాగ్నులవారి తరం పండితులలో ఇలా రెండింటినీ సాధించినవారుఉంటే చాలా విరళంగానే ఉండిఉంటారు. పంచాగ్నులవారి ఈ విశిష్టతకు పరమరమణీయమైన నేపథ్యం ఉంది. ఆయన మానవల్లి గంగాధరశాస్త్రి మహోదయుల సారస్వత సంప్రదాయానికి చెందినవారు. ఆనాడు తెలుగువారు 'అఖిలభారతము మాదన్ననాడు' అనే స్థితిలోఉండేవారు. మానవల్లి గంగాధరశాస్త్రి మహోదయులు కాశీసంస్కృత గురుకుల ప్రాధ్యాపకులు, ఆనాటి బ్రిటిషు ప్రభుత్వంవారుకూడా ఆయన్ను ఘనంగా గౌరవించారు. ధర్మశాస్త్రాలకు సంబంధించిన సమస్యలేవైనా తలఎత్తినప్పుడు బ్రిటిషుప్రభుత్వం ఆయన్ను సంప్రదించేదిట. ఆయనకు సి. ఐ. ఇ. (కంపానియన్ ఆఫ్ ది ఇండియన్ ఎంపైర్) అని 'నైట్‌హుడ్'తో సమానమైన

ఘనగౌరవం కలిగించింది నాటి ప్రభుత్వం. శ్రీ గంగాధరశాస్త్రి మహనీయులను గూర్చి పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రిగారు సంస్కృతంలోనూ తెలుగులోనూ కూడా జీవితచరిత్ర విశేషాలు రచించి ప్రబుద్ధాంధ్ర పత్రికలో ప్రకటించారు.

ఈ మానవల్లి మహానుభావులు తమ శిష్యులను రెండు శ్రేణులుగా కూచో బెట్టి ఒకరికి మహాభాష్యాన్నీ, వేరొకరికి ధ్వన్యాలోకాన్నీ బోధించగల అపార శేముషీవిభవ సంపన్నులట. అదీ పంచాగ్నులవారి పాండిత్యనేపథ్యం. అందువల్ల పంచాగ్నులవారు కావ్యవ్యాకరణతీర్థులైనారు.

పంచాగ్నులవారి ఇంటిపేరునుగురించి శ్రీ నాయని సుబ్బారావుగారి జన్మ భూమి మహాకావ్యంలో ఒక ఆసక్తికరమైన కథఉంది. ఈ వంశంవారిలో ఒక గొప్ప ఉపాసకులు శ్రీశైలమహాక్షేత్రంలో శ్రీ విద్యాదీక్షాపరులై పంచాగ్ని మధ్యంలో తపస్సుచేసినందువల్ల ఆ కుటుంబానికి పంచాగ్నులవారనే మహత్తర వంశనామం వచ్చిందని శ్రీ సుబ్బారావుగారు హృద్యానవద్యంగా ఈ కథరాశారు.

పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రిగారి తల్లిదండ్రులు అలమేలుమంగా, వేంకటేశ్వరశాస్త్రులవారలు. ఆదినారాయణశాస్త్రిగారికి దక్షిణామూర్తిశాస్త్రిగారనే సోదరులుకూడా ఉండేవారు. వీరుకూడా సారస్వత సేవచేశారు.

ప్రస్తుతం ప్రకాశంజిల్లా ఒంగోలుసమీపంలోని ముక్తినూతలపాడు పంచాగ్నులవారి కుటుంబపు కుదురు. శ్రీ ఆదినారాయణశాస్త్రిగారు బరంపురంలో రాజావారి కళాశాలలో చాలాకాలం అధ్యాపకత్వం నిర్వహించారు. 1951 జూన్ 21న వారు కన్నుమూశారు.

వారి సారస్వత తేజోమూర్తికి నమస్కారం. ఇతిశమ్.

అక్కిరాజు రమాపతిరావు

హైదరాబాదు
24-12-1993

మా మనవి

అరుదయినవీ, అపురూపమైనవీ అయిన రచనల్ని అందరికీ- సాహిత్యాభిమానులకూ, విద్యార్థులకూ, అధ్యాపకులకూ, పరిశోధకులకూ- అందుబాటులోకి తేవాలనే సంకల్పంతో ప్రాచీ పబ్లికేషన్స్‌ను స్థాపించాం. పదిమందికీ అక్కరకు వస్తాయనుకొన్నవాటిని- ఇప్పుడందుబాటులో లేనివాటిని- గాలించి, అవసరమైతే పరిష్కరించి ప్రచురించటం మా ప్రధానధ్యేయం.

ఈ ధ్యేయంలో భాగంగా ఇప్పటికే రెండు పుస్తకాలను ప్రచురించాం. మొదటిది వెత్సా వెంకటశేషయ్య "సంస్కృతాంధ్ర నిఘంటు". వందేళ్ళ క్రిందటి ప్రచురణ (1893). తెలుగులోని సంస్కృతపదాల శబ్దార్థ విశేషాలను తెలుసుకోటానికి ఉపయోగించే 18,000 ఆరోపాల నిఘంటువిది. రెండోప్రచురణ కాశీనాధుని నాగేశ్వరరావుగారి సంపాదకత్వంలో, వారి విపులమైన పీఠికతో వెలువడిన"ఆంధ్ర వాఙ్మయ సూచిక". 1929 ఆంధ్రపత్రిక ప్రచురణకు పునర్ముద్రణ.

మూడో ప్రచురణగా పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రిగారి "ప్రాకృత గ్రంథకర్తలూ ప్రజాసేవానూ" అనే రచనను పుస్తకరూపం మొదటిసారిగా అందిస్తున్నాం. 1933లో గిడుగువారి సప్తతితమ జన్మదిన 'వ్యాససంగ్రహము'లో అచ్చయినది యీ వ్యాసం. ప్రజాభాష, ప్రజాసాహిత్యం అనే మాటల వెనుక తత్త్వాన్ని బోధపరచుకోటానికి ప్రాకృతభాషా సాహిత్యపరిచయం తప్పక తోడ్పడ గలదని మా విశ్వాసం. ఈ రచన ఈ రూపంలో వెలువడటానికి సంపాదించి, సహకరించిన సన్మిత్రులు శ్రీ తిరుమల రామచంద్ర, డా. అక్కిరాజు రమాపతి రావుగార్లు. వారికి మా కృతజ్ఞతలు.

మా ప్రచురణ సంస్థ ఇల్లాంటి పుస్తకాల్ని చాలా చాలా అందించాలని మా సహృదయమిత్రుల ఆకాంక్ష. మా ధ్యేయమూ, మిత్రుల ఆకాంక్షా కార్యరూపం

శ్రుతి : సక్తుమివ తితఉనా పునంతో
యత్ర ధీరా మనసా వాచ మక్రత,
అత్రాసఖాయ స్సఖ్యాని జానతే
భద్రైషాం లక్ష్మీ ర్నిహితాధివాచి. (పతంజలి)

స్మృతి : విద్వద్భి స్సేవిత స్సద్భి, ర్నిత్య మద్వేషరాగిభిః,
హృదయేనాఽభ్యనుజ్ఞాతో, యో ధర్మ స్తం నిబోధత.
(మనువు)

నేటి ఆంధ్రుల్లో సారస్వతారాధనే పరమార్థంగా ఉంచుకొని గ్రాంథిక వ్యావహారికపు తగాదాలు బయలుదేరినమోస్తరే, పూర్వకాలంలో గూడా సంస్కృత ప్రాకృతభాషలను గురించిన వివాదాలు ఉండడం అనేది స్పష్టం. నేటివలెనే నాడున్నూ మతభేదాలు ఖండనాలు మండనాలు వాదప్రతివాదాలు చర్చలు ఉండేవే. కాని వాదములూ-వాదులూ వీరిపద్ధతుల్లో, ప్రవృత్తుల్లో మాత్రం తేడా వుంది. శూరజాతులకు పరపక్షసహనం అనేది సహజం కాకున్నా, సత్త్వప్రధానమైన సారస్వతక్షేత్రం రజస్తమఃప్లుతం కావడమనేది చాలా దయనీయమూ శోచ్యమూ అవుతుంది. నేటిగ్రాంథిక వ్యావహారికపు తగవులకూ నాటి సంస్కృత ప్రాకృతాల వివాదలకూ చాలాపోలికలు వుండడంచేతా, ఆత్మపరీక్షకైనా సత్యాన్వేషణం చేయడం అవసరంగా వుండడంచేతా, దేశమంతటా సంచరించి. వ్యావహారికాంధ్రం గ్రంథప్రయోగార్హమే అని నిరూపించిన పూజ్యులు రామమూర్తి పంతులు వారి జన్మదినోత్సవసంపుటానికి చేతనైనకాన్క సమర్పించమని అంతరాత్మ బోధించడంచేతా, 'ఉత్పత్స్యతే మమ తు కోపి సమానధర్మా' అన్నట్లు నాలాంటివారికి కొందరికేనా పూర్వవృత్తం తెలియవలసివుండడంచేతా దీన్ని వ్రాస్తున్నాను. ఇందులో సామగ్రిఅంతా నాకంటె ముందు అన్వేషించి ఆర్జించిన వారిదే; కాని పాకంమాత్రం నా స్వంతం. కాబట్టి చదువరులు సామగ్రికోసరం ఆ పూర్వులకే నాతోబాటు కృతజ్ఞత చూపవలసివుంది. ఇది శిష్టాచారప్రాప్తమైన ధర్మం.

2

సంస్కృతప్రాకృతాలల్లో మాతృక ఏది ? పుత్రిక ఏది ?

ప్రాచీనకాలంలో భారతవర్షంలో సంస్కృతం అనీ ప్రాకృతం అనీ రెండే రెండుభాషలు ఉండేవి. ఇందులో ఏది మాతృక ? ఏది పుత్రిక ? అనే విషయం, లేక చర్చ, మొదట జ్ఞాపకందేస్తున్నాను. ఏమంటే అవి నాటిగ్రాంథికవ్యావహారిక భాష లన్నానుగనక. అయితే ఆచర్చ అంతా తూచా తప్పకుండా చెప్పడం అంత ప్రధానం కాదు. కాని సారం చూపెట్టాలె.

కొందరంటారూ :- అసలు సంస్కృతం అంటేనే ఆభాష సహజంగా నాటి వారిభాషకు మాతృకగా వుండలేదనీ, ప్రజలలోని నానాప్రకృతుల అనియతవ్యవహారంతో వున్న భాషను సంస్కరించికృత్రిమంగా నిర్మాణం చేయబడినట్టు తెలుపుతూ వుందనీ. మఱికొందరంటారు !. కానేకాదు. సంస్కృతం అనేది ఆసృష్టి-అద్యయావత్ మూలభూతంగా వస్తూవుందనీ, కనకే అది గీర్వాణభాష అనిపించుకొన్నదనీ, విద్యాసంస్కారశూన్యులయిన ప్రాకృతుల ఉచ్చారణలో నలిగి రూపాంతరం పొంది ప్రాకృతం అయిందనీ, కనుకే దాన్ని అపభ్రంశమన్నారనీ అంటారు. ఈ వాదాలను సౌకర్యంకోసం సంక్షేపిస్తే ఇవి సారాంశాలు :- (1) ఆదినుండీ ప్రాకృతమే అసలు మాతృక. దాన్ని సంస్కరించడంచేత, సంస్కృతం అన్న పేరేర్పడింది. కాబట్టి ప్రాకృతం మాతృకానూ, సంస్కృతం పుత్రికానూ. (2) ఆద్యబ్రహ్మణః గీర్వాణం కాబట్టి సంస్కృతమే మాతృకానూ, అది ప్రాకృత వ్యవహారంలో భ్రష్టం అయింది కాబట్టి ప్రాకృతమే పుత్రికానూ. ఈరెండు వాదాలూ ఆసృష్టి వస్తూన్నవే కాని, అధునాతనాలు కావు. కనుక రెండుపక్షాలవారివాదాలూ కొంచెం మచ్చుచూపి నాదారి నేను త్రొక్కుతాను.

ప్రాకృతమే మాతృక అనేవారి వాదానికి నిదర్శనాలు

ఉత్తరదక్షిణధ్రువాలలాగా వున్న యీ వాదాలకు ఆధారాలు లభిస్తవేమో చూడాలె. ఏమంటే ఇవే ఆధారాలు అవుతవి ఆనాటి గ్రాంథికవ్యావహారికభాషావాదాలకున్నూ సంస్కృతప్రాకృతాల పుత్రికా మాతృకాసిద్ధాంతాలకున్నూ. కాబట్టిన్నీ, నిదర్శనాలు పరీక్షించడంచేత పాఠకులు స్వయంగా ఒక నిశ్చితానికి రావడానికి వీలు ఇస్తుంది కాబట్టిన్నీ-ఇది ముఖ్యం. ప్రాకృతభాషే భారతవర్షంలో

ఆనాదినుండీ మాతృకగా వుండేది అనేవారివాదానికి ఈ చెప్పబొయ్యేవి దిగ్దర్శకంగా ప్రదర్శించిన ఒకటిరెండు వుదాహరణాలుగా వున్నవి. చిత్తగించండి.

ఒకటి:- వాక్పతిరాజు అనేఆయన పూర్వం గొప్పకవి అనిన్నీ ప్రామాణిక పండితుడనిన్నీ ప్రసిద్ధికెక్కాడు. ఆయన గౌడవధ అనేకావ్యం రాశాడు అది అచ్చుపడ్డది. ఆయన ఏమన్నాడో చూడండి.

శ్లో. ఉమ్మిల్లయి లావణ్ణం పాయిదచ్ఛాయాయే సక్కిదవయయాణం,
సక్కియసక్కారుక్కరిసణేణ పకిదస్సవి పహావో. (1)

ణవమత్థదంసణం సంనివేససిసిరాఓ బంధరుద్ధీయో,
అవిరళ మిణమో ఆభూవణబంధ మిహ ణవర పయిదమ్మి. (2)

సకలాయో ఇమివాయా
విసంతి ఏత్తో య ణేంతి వాయాయో,
ఏంతి సముద్దంచియ
ణేంతి సాయరాయో చ్చియ జలాయిం[1]. (3)

ఈ శ్లోకాల అర్థం ఇది :- ప్రాకృతభాషనీడ (వుండడం) చేతే సంస్కృతపు మాటలకు లావణ్యం ఉన్మీలితమౌతుంది. ఇల్లాగే ప్రాకృతానికి కూడా సంస్కృతసంస్కారపు వరిపిడి (వుండడం) చేతే ప్రభావం వస్తుంది. కొత్తకొత్త అర్థస్ఫూర్తిన్నీ కూర్పులో చల్లదనాన్నిఇచ్చే కావ్యబంధసంపదా- ప్రాకృతంలో ఆభువనబంధంగా కావలసినంత వుందే కాని కొఱత ఏమాత్రమూ లేదు. (ఈనాడు)

---

1 సంస్కృతచ్ఛాయ ఇదీ:-
ఉన్మీల్యతే లావణ్యం ప్రాకృతచ్ఛాయయా సంస్కృతవచ నానాం,
సంస్కృతసంస్కారోత్కర్షనేన ప్రాకృతస్యాఽపి ప్రభావః. (1)

నవమర్థ దర్శనం సంనివేశశిశిరా శ్చ బంధ(సం)బుద్ధయః,
అవిరళ మేన దాభువనబంధ మిహ నవరం ప్రాకృతే. (2)

సకలా ఇమా శ్చ వాచః విశం త్యేతస్మి న్నిర్యాంతి వాచః,
అయాంతి సముద్రమేవ నయంతి సాగరాదేవ జలాని. (3)

సంస్కృతాదిరూపుల్లో కనపడే ఈమాటలన్నీ దీనిలోనే (ప్రాకృతంలోనే) చేరు తాయి. దీనినుండే వెల్లడిఅవుతాయి. సమస్తజలాలున్నూ జలరాశిఅయిన సముద్రం లో ప్రవేశిస్తవి. సముద్రంనుండే నిర్గమిస్తవి; కాదూ ?-అని.

రెండూ :- మహర్షిప్రవరుడనిన్నీ[1] యోగశాస్త్రవ్యాకరణశాస్త్రవైద్య శాస్త్రాలు రాయడంవల్ల లోకులమనోమల వాఙ్మల శారీరమలాలు మూడింటినీ పోగొట్టిన మహానుభావుడనీ కీర్తితుడయ్యాడు పతంజలి. వ్యాకరణభాష్యంలో ప్పశాహ్నికంలో సుశబ్దాపశబ్దవిచారణ సందర్భాన-

భూయుంసోఽపశబ్దాః అల్పీయాంసశ్శబ్దాః.
నన్వేకస్య హి శబ్దస్య బహవోఽపభ్రంశాః,
తద్యథా-గౌరిత్యస్య గావీ గోణీ గోతా
గోపోతలికే త్యేవమాదయో బహవోఽపభ్రంశాః.

చాలా అపశబ్దాలున్నూ కొద్దిగా (సు) శబ్దాలున్నూ (వున్నవి). ఒక్కొక్క శబ్దానికి అనేకం అపభ్రంశ రూపాలు ఏర్పడ్డవి. ఎల్లాగంటే- గోవూ అనే శబ్దానికి గావీ, గోణీ, గోతా, గోపోతలికా-అని యీ మొదలయిన చాలా అపభ్రంశరూపాలు వున్నాయి- అని పతంజలిమహర్షి అన్నాడు.

ఈ ఇచ్చిన ఉదాహరణాలల్లో వాక్పతిరాజు చెప్పిందాన్నిబట్టి-సర్వభాషలూ ప్రాకృతంలో చేరినవే అనీ అందులోనుండే నేటి వివిధభాషలూ ఏర్పాడ్డాయనీ, జలములు సముద్రాల్లోంచి సూర్యకిరణాలద్వారా పైకి ఆకర్షింపబడి మేఘరూపంతో వేరైపోయినట్లే సంస్కరించుకొన్న కారణాన ప్రత్యేకంగా నాగరకభాషలుగా అయినవనీ, వాటిని ప్రజలు వాడుకచేసేకొద్దీ- మేఘరూపానవుండే నీరు భూమి మీద వర్షింపకతప్పనట్లూ, వర్షిస్తే మరల సముద్రంలో ప్రవేశింపక విధిలేనట్లూనూ ఆ సంస్కరింపబడిన నాగరకభాషలుకూడా ప్రజల నిరంతరవ్యవహారంచేత మరల మారి ఎప్పటిరీతి ప్రాకృతంగా ఏర్పడక తప్పవనిన్నీ, జీవద్వ్యవహారంలో వుండే

---

1 యోగేన చిత్తస్య పదేన వాచాం మలం శరీరస్య చ వైద్యకేన,
యోఽపాకరోత్తం ప్రవరం మునీనాం పతంజలిం ప్రాంజలి రానతోఽస్మి-
అని నమస్కరిస్తారు ఈ మహానుభావుణ్ణి పండితులూ.

భాషలరీతులన్నీ ఇంతే అనిన్నీ- మనకు స్పష్టంగా విశదమౌతూనే వున్నది. కాబట్టి ప్రాకృతమే మాతృక సంస్కృతమే పుత్రిక.[1]

పతంజలిమహర్షి గ్రంథంలోని వుదాహరణాన్నిబట్టి ప్రజలు నిత్యమూ వ్యవహరించడంవల్ల ఒక్కొక్కమాటకున్ను అనేక అపశబ్దాలు ఏర్పడినవనిన్నీ సంస్కరించినసుశబ్దాలలో మార్పు లేకుండా వున్నవివున్నట్టువుండే శబ్దాలు కొద్ది అనిన్నీ, ఏలాగంటే గోశబ్దం- గావీ గోణీ గోతా గోపోతలికా అనే మొదలయిన చాలా అపభ్రంశాలుగా మారినట్లే అనిన్నీ కాబట్టి ఆ అపశబ్దతాదోష పరిహారార్థం వ్యాకరణం ఆవశ్యకమే అని ఏర్పడుతూ వుంది.

వీటివల్ల తెలినది ఏమిటంటే- అన్నిభాషలకూ అసలు మాతృక ప్రాకృతమే అనీ, సంస్కృతాది భాషలు ఈమాతృకకు పుత్రికలు అనీ. ఇది పై సందర్భాల చర్చచేత తేలిన తాత్పర్యాంశం. కాని పూర్వుల్లో కొందరు ఈ ద్రావిడ ప్రాణాయామం లేకుండానే కంఠోక్తిగా చెప్పినవారు వున్నారు.

శ్లో. యద్యోనిః కిల సంస్కృతస్య సుదృశాం జిహ్వాసు యన్మోదతే
యత్ర శ్రోత్రపథావతారిణి కటు ర్భాషాక్షరాణాం రసః,
గద్యం చూర్ణపదం పదం రతిపతే స్తత్ప్రాకృతం య ద్వచః
తాన్ లాటాన్ లలితాంగి పశ్య నుదతీ దృష్టేర్నిమేషవ్రతమ్.
(రాజశేఖరబాలరామాయణం)

అర్థం ఏమిటంటే-ఏది సంస్కృతభాషకుకూడా మాతృకగా (మూలంగా) వుండేదో, ఏది లలితలగు స్త్రీల జిహ్వాగ్రరంగముల (తాండవిస్తూ) సమ్మోదిస్తూన్నదో, ఏది చెవిని సోకినతరవాత, సంస్కృతభాషయొక్క అక్షర (మాధుర్య) రసంకూడా వెగటుఅవుతుందో, మన్మథుని పాదన్యాసం- అనతగ్గచూర్ణపదమనే ఆ ప్రాకృతవచనరచనను ఉచ్చరిస్తూ దృష్టికి నిమేషవ్రతం కలిగిస్తూన్న ఆ లాటదేశీయులను లలితాంగీ ! కన్నారచూడుము- అని.

ఇల్లాగు చాలామంది పూర్వకాలపుకవిపండితుల్లో ప్రాకృతాన్నే మాతృక

---

1 మాతృక అనేమాటను Original Language అనే అర్థంలోనున్నూ, పుత్రిక అనే మాటను Derived Language అనే అర్థంలోనూ నేను వాడుక చేస్తున్నాను.

గానూ, సంస్కృతాన్నే పుత్రికగానూ చెప్పివున్నారు. ఇంకో విశేషం ఏమిటంటే- అసలు ఇన్నిభాషలు లేవనిన్నీ సంస్కృతం ప్రాకృతం-అని రెండే రెండు భాషల నిన్నీకూడ వారన్నారు. చూడండి :-

సక్కయా పాయియా చేవ్వ భణిదియో హోంతి దోణ్ణి వ్వా.
(స్థానాంగసూత్రం)

సంస్కృతా ప్రాకృతాచేతి భాషే ప్రాధాన్య మర్హతః. (సిద్ధర్షి)

అంటే సంస్కృతమనీ ప్రాకృతమనీ రెండేరెండు (సారస్వత) పణుతులున్నవని మొదటిదానికిన్నీ; సంస్కృతమూ ప్రాకృతమూ అని రెండేరెండు భాషలు ప్రాధాన్యమును పొందుతున్నవని రెండోదానికిన్నీ అర్థము. కాబట్టి ఆనాడు ఉన్నభాషలు ముఖ్యమైనవి రెండే అనీ, అవి నేటిగ్రాంథిక వ్యావహారి కాంధ్రాలలాగు (సంస్కృతప్రాకృతాలు) ఉండేవనీ తేలుతున్నది.

సంస్కృతమే అన్నింటికీ మూలం అనేవారి వాదానికి నిదర్శనాలు

సంస్కృతమే అన్నింటికీ మాతృకగా ఉండేదీ అనేవాదానికీ ఒకటి రెండు ప్రమాణాలు ఇస్తాను ఇంకను :

1. ప్రకృతే స్సంస్కృతాయాస్తు వికృతిః ప్రాకృతీ మతా.
(రూపకపరిభాష)

2. తద్భవా సంస్కృతభవా సిద్ధా సాధ్యేతి సా ద్వివిధా.
(షడ్భాషాచంద్రిక.)

3. సంస్కృతం నామ దైవీ వా గన్వాఖ్యాతా మహర్షిభిః,
తద్భవ స్తత్సమో దేశీ త్యనేకః ప్రాకృతక్రమః.
(దండికావ్యాదర్శ.)

ఇందులో మొదటిది ప్రాకృతం సంస్కృతపు పుత్రిక- అని స్పష్టంగా చెప్పుతున్నది. రెండోది మొదటిదానిలాగా స్పష్టంగా చెప్పకున్నా, తద్భవమన్న పేరుతో సంస్కృతంలోనుండే ప్రాకృతం వచ్చిందని సూచిస్తూ వుంది. మూడోది

దండిపండితులైన దండిపండితుడిది. కావ్యాదర్శం దశకుమారచరిత్రా ఈయన కృతుల్లో ఇప్పుడు ప్రధానాలుగా లభించే గ్రంథాలు. సంస్కృతగ్రంథకర్తలందరూ ఈయన్ను ప్రామాణికుడుగా అంగీకరిస్తారు. పైనియిచ్చినదండివాక్యం-సంస్కృతం దైవీవాక్కని మహర్షులు అనుశాసించారనీ, (పరిశేషన్యాయంచేత ప్రాకృతం అల్లా కాదనీ) ప్రాకృతభాష- తత్సమతద్భవదేశ్యాదిభేదాలతో అనేకవిధంగా వుందనీ-చెప్పుతున్నది.

మఱీన్నీ ఆ దండిపండితుఁడే ఆ కావ్యాదర్శంలోనే మఱోమాటకూడా చెప్పాడు. అదేమంటే-

> ఆభీరాదిగిరః కావ్యే ష్వపభ్రంశ ఇతిస్మృతాః,
> శాస్త్రేతు సంస్కృతా దన్య దపభ్రంశతయా ఉదితం—

అని. అంటే- కావ్యాలభాషలో అయితే గొల్లలూ మొదలయిన (నీచజాతుల) వారి భాషణాలు అపభ్రంశాలన్న పేరుతో చెప్పవలె ననిన్నీ, కావ్యాల్లోగాక శాస్త్రాల్లో అయితేమాత్రం సంస్కృతం తప్ప తక్కినభాషలన్నీ అపభ్రంశ మన్నమాటతో చెప్పవలెననిన్నీ అన్నట్లుగా ఆయన అభిప్రాయం అని- తెలుపుతుంది ఆ శ్లోకం. ఇక్కడ శాస్త్రాలంటే బహుశా వ్యాకరణశాస్త్రం మీమాంసాశాస్త్రంలాంటి శాస్త్రాలని అర్థంచేసుకోవాలె కాబోలు. ఏమంటే సుశబ్దాపశబ్దాల విచారణచేసి, సుశబ్ద ప్రయోగానికి స్వర్గాదిఫలాలున్నూ అపభ్రంశాలయిన (అపశబ్ద) ప్రయోగాలకు తద్భిన్నంగా ప్రత్యవాయాదులున్నూ విధించినశాస్త్రాలు ప్రధానంగా ఆ రెండే. అందువల్లనే ఇల్లా అర్థంచేసికోవాలెని అనుకుంటాను. వ్యాకరణమీమాంసాశాస్త్రాలలోని ఆ చర్చలు ఈ వ్యాసంలోనే స్థలాంతరాన వివరిస్తాను. మచ్చుకుగాను-

రుద్రటు డనేకవి సైతం ప్రాకృతభాషనే అపభ్రంశ మని అన్నాడు. ఆలంకారికులున్నూ తక్కినలాక్షణికులున్నూ మహర్షి భరతుని గొప్పప్రామాణికుడిగా అంగీకరిస్తారు. ఆయన నాట్యశాస్త్రం ప్రత్యేకవేదంగా ప్రసిద్ధికెక్కింది. ఆయన భరతశాస్త్రంలో అంటాడు గదా !-

> ఏవం తు సంస్కృతం పాఠ్యం మయా ప్రోక్తం సమాసతః,
> ప్రాకృతస్య తు పాఠ్యస్య సంప్రవక్ష్యామి లక్షణం.

ఏతదేవ విపర్యస్తం సంస్కారగుణవర్జితం,
విజ్ఞేయం ప్రాకృతం పాఠ్యం నానావస్థాంతరాత్మకం.-

అని. "ఈలాగా (వెనుకచెప్పినట్లుగా) సంగ్రహరీతిని సంస్కృత పాఠ్యము చెప్పాను. ఇకను ప్రాకృతపాఠ్యానికి లక్షణం చెప్పవలసిఉంది. ఈ సంస్కృత పాఠ్యమే సంస్కారగుణవర్జితమై వ్యత్యయము నొందినచో నానావస్థాంతరాత్మక మగు ప్రాకృతపాఠ్యము అగునని తెలియదగ్గది" అని అంటాడు. భరతమహర్షి మాటలోని సంస్కారగుణవర్జితం- అన్నవిశేషణము ప్రాకృతాన్ని ఆనాటి గ్రామ్యముగా (వ్యావహారికభాషగా) చెప్పినట్లూహించడానికి గమక మని కీర్తివిశిష్టులగు వేంకటరాయశాస్త్రిలుగారు వ్యాఖ్యానించారు. ఇంతేకాకుండా ఆ భరతమునే-

యే వర్ణా స్సంయుక్తా స్స్వరవర్ణా స్తనుతాం చాఽపి,
గచ్ఛంతి పదన్యస్తా స్తే విభ్రష్టా ఇతి జ్ఞేయాః.

అని. వర్ణలోప వర్ణవ్యత్యయ వర్ణాగమాదులచేత ప్రాకృతము సంస్కారపథమునుండి జారి అపభ్రంశతనొందిందనికూడా సూచిస్తాడు. నిరంతరమూ వ్యవహారంలో వుండే భాషలకే ఇట్టిభ్రంశాలు సహజంగా వస్తవి కాబట్టిన్ని, ప్రాకృతం నాడు వ్యావహారికభాషగా వుండేదని తేలుతూంది కాబట్టిన్ని మనవారుద్దేశించిన అపభ్రంశనామధేయం ప్రాకృతానికే అని స్పష్టమౌతూ వుంది.

కాబట్టి సంస్కృతప్రాకృతాలలో మాతృక ఏది ?- అనేచర్చలో పూర్వుల నిశ్చితమైన అభిప్రాయం ఏమిటీ ?- అంటే ద్వైధీభావం వున్నట్లు స్పష్టమే కదా ! అయినా మాధ్యస్థబుద్ధికి న్యాయ్యం ఏదో స్వతః గోచరిస్తూనే వుంది. అసలు వస్తుస్థితి ఇల్లాగు వున్నా ప్రాకృతభాషకు మొత్తాన అపభ్రంశభాష-అని పేరు రావడం మాత్రం నిజం. నేటి వ్యావహారికాంధ్రానికి గ్రామ్యత్వచిహ్నం వచ్చినట్లు ఇల్లాంటి పేరు రావడానికి ప్రధానకారణం నాకు తెలిసినంతవఱకూ, అది ఆనాడు బాలాది పరమవృద్ధపర్యంతం వ్యావహారిక భాషగా- అంటే వాడుకభాషగా ఉండడమే.

ప్రాకృతం నాడు ప్రజలవ్యవహారభాషగా ఉండేదనడానికి ఏమీ సందేహింప అవసరంలేదు. ఈ విషయం పైనిచూపిన చర్చలోనే అవగతమౌతున్నది. ఇంతే కాకుండా, సంస్కృతాలంకారికులు మొదలయిన లక్షణవేత్తలు నాటక పరిభాషలు వివరించేసందర్భంలో చెప్పిన ఆయాపాత్రలభాషానియమాలను బోధించే లక్షణ

వాక్యాలున్నూ జైనులూ బౌద్ధులూ మున్నగువారు జనసామాన్యాన్ని తమతమ మతాలవైపుకు ఆకర్షించుటకై చేసినమతబోధలున్నూ వ్రాసినగ్రంథాలున్నూ, మహాభాష్యం - మొదలయిన శబ్దానుశాసనగ్రంథాలు అపశబ్దోచ్చారణవిచారణ సందర్భంలో ప్రదర్శించిన వ్యవస్థలున్నూ స్పష్టంగా నాడు జనసామాన్యం ప్రాకృతాన్నే వాడుక చేసికొందనిన్నీ, దాన్నే అపభ్రంశమన్నా రనిన్నీ వెల్లడి చేస్తున్నవి. లక్షణవేత్తలవాక్యాలు మహాభాష్యకర్త వాక్యాలను విచారణచేసేచోట చెప్ప తలచుకొన్నాను; కాబట్టి జైనబౌద్ధాదులు తమతమ మతప్రచారాలను ప్రాకృతం లోనే సాగించేవారనడాన్ని మాత్రమే ఇక్కడ వుదాహరిస్తాను.

మహేశ్వరసూరి అనే పండితు డంటాడు- శబ్దభేదప్రకాశికలో-

శ్లో. సక్కయకవ్వస్సత్థం జే ణ జాణాంతి మందబుద్ధీయా,
సవ్వాణ వి సుహబోహం తే ణేమం పాయియం రయియం.

గూఢత్థదేసి రయియం సులయియవన్నేహిం విరయిదం రమ్మం,
పాయియ కవ్వం లోయే కస్స న హియయం సుహావేయి.

పరవువయారపరేణం సా భాసా హోయి ఏత్థ భణియవ్వా,
జాయయి జీయే విజహోసవ్వాణవి బాలమాయీణం.

అని అన్నాడు. అంటే సంస్కృతకావ్యపు అర్థం తెలియని మందబుద్ధులంద రికీ సుఖబోధంకోసరం ఇది ప్రాకృతంలో రచితమైంది. గూఢార్థంలేని దేశిపదా లతో లలితాలయినవర్ణాలతో వ్రాసిన అందమైన ప్రాకృతకావ్యం ఎవరికి సుఖం కలిగింపదూ ? పరోపకారపరుడైనకవి పిల్లలు తల్లులు మొదలయినవారికందరికీ తెలిసేటందుకై ఆ ప్రాకృతంలోనే గ్రంథరచన చెయ్యవలెనని తాత్పర్యం.

---

1 ఛాయ- సంస్కృతకావ్యస్యార్థం యే నజానంతి మందబుద్ధయః,
సర్వేషా మపి సుఖబోధం తేనేదం పాకృతం రచితం.

గూఢార్థదేశిరహితం సులలితవర్ణైర్విరచితం రమ్యం,
ప్రాకృతకావ్యం లోకే కస్య న హృదయం సుఖయతి ?
పరోపకారపరేణ సా భాషా భవతు అత్ర భణితవ్యా,
జాయతే యయా విబోధః సర్వేషా మపి బాలకాదీనాం.

వరరుచి రచించిన ప్రాకృతప్రకాశకు శ్లోకరూపమైన వ్యాఖ్యా వ్రాస్తూ ఆ గ్రంథ కర్త అంటున్నాడు కదా !

శ్లో. ప్రసీదంతు చ వాచ స్తాః యాసాం మాధుర్యముచ్ఛ్రితమ్,
ప్రాకృతచ్ఛద్మనా చక్రే కాత్యాయనమహాకవిః.
అహో తత్ప్రాకృతం హారి ప్రియవక్త్రేందుసుందరమ్,
సూక్తయో యత్ర రాజంతే సుధాయోనిష్యందనిర్భరాః.

ప్రాకృతమే నాటి ప్రజలభాష. అందులోనే ప్రజల గ్రంథాలుండేవి.

శ్లో. మత్తూణ దిట్ఠివాయం కాలియఉక్కాలియంగసిద్ధంతం,
థీబాలవాయణత్థం పాయియ మయియం జిణవరేయిం.

దృష్టివాదాన్ని వదలేసి కాలిక-ఉత్కాలికాంగసిద్ధాంత మంతా స్త్రీలున్నూ పిల్లలున్నూ చదివేనిమిత్తం జైనాచార్యులు (తమతమ మతగ్రంథాలను) ప్రాకృతం గానే- అంటే ప్రాకృతభాషయందే చెప్పారు- అని ఈ వాక్యపు తాత్పర్యం. ప్రాకృతం ఆనాటి ప్రజలలో వ్యావహారికభాషగా ఉన్నదనడానికిన్నీ, ఆ ప్రజల కొఱకే- అందులోనూ ఉన్నతవిద్యకు దూరమైన స్త్రీలూ బాలురూ చదివేందుకే ఆ ప్రాకృతభాషలో మతగ్రంథాలు కూడా వ్రాసేవారనీ ఇది చాటడం లేదా ? ఈ విధంగానే హరిభద్రసూరి అన్నాడు.

బాలస్త్రీ వృద్ధమూర్ఖాణాం నృణాం చారిత్రకాంక్షిణాం,
అనుగ్రహార్థం తత్వజ్ఞైః సిద్ధాంతః ప్రాకృతః స్మృతః.

బాలురున్నూ స్త్రీలున్నూ వృద్ధులున్నూ మూర్ఖులున్నూ- అయిన మనుష్యులకూ, చారిత్రాదిగుణాలు అలవరచుకొనే నిమిత్తం ప్రయత్నించేవారికి- అనుగ్రహం చూపేనిమిత్తమై తత్వవేత్తలుగా వుండే పెద్దలచేత ప్రాకృతమే (వ్రాయవలశినట్లు) ఏర్పరువబడ్డది- అని దీనిఅర్థం. ఈ హరిభద్రసూరి ఎన్నోప్రాకృత గ్రంథాలు

---

1 ఛాయ- ముక్త్వా దృష్టివాదం కాలికోత్కాలికాంగసిద్ధాంతమ్,
స్త్రీబాల వాచనార్థం ప్రాకృత ముదితం జినవరైః.
(వర్ధమానసూరి యుద్ధరించింది.)

వ్రాశాడు. జైనబౌద్ధపండితుల్లో హరిభద్ర- వర్ధమాన- శీలాంక- జినపతి- సూరి ప్రభృతులైన జైనాచార్యులున్నూ, మల్లవాది- శాంతిరక్షిత- కమలశీల- శీలరక్షితాదులగు బౌద్ధాచార్యులున్నూ వారివారి శాస్త్రగ్రంథాలను హెచ్చుపాళ్ళ ప్రాకృతంలోను, తక్కువపాళ్ళ సంస్కృతంలోనూ వ్రాశారు.

సంస్కృతప్రాకృతభాషల్లోని పండితులిద్దరిచేతానూ దండిపండితుడని కీర్తింపబడ్డ ఆచార్యదండిపండితుడు కూడా ముక్తకంఠంతో ప్రాకృతగ్రంథమైన సేతుబంధాన్ని ప్రశంసిస్తూ-

మహారాష్ట్రాశ్రయాం భాషాం ప్రకృష్టం పాకృతం విదుః,
సాగర స్సూక్తిరత్నానాం సేతుబంధాది యన్మయమ్.

(దండికావ్యాదర్శ).

అని మహారాష్ట్రప్రాకృతం ఉత్తమమైన ప్రాకృతం అనిన్నీ అనేకసూక్తిరత్నాలకు సాగరమని (అంటే రత్నాకరమని) చెప్పదగ్గ సేతుబంధాదికావ్యాలు ఆ మహారాష్ట్రభాషలోనే వ్రాశారనిన్నీ శ్లాఘింపక తప్పిందికాదు. ప్రాకృతమంజరిని (అంటే ప్రాకృతభాషకు వ్యాకరణాన్ని) నిర్మించేవారుకూడా- తమ గ్రంథం ఆరంభంలో ప్రాకృతభాషనుగురించి ఇల్లాగని ప్రశంసించారు.

శ్లో. అహో తత్ప్రాకృతం హారి ప్రియవక్త్రేందుసుందరమ్,
సూక్తయో యత్ర రాజంతే సుధానిష్యందనిర్భరాః.

అని. 'ఓహోహో! ఏమా-ప్రాకృతభాష ! ప్రియురాలిముఖచంద్రుడికిమల్లే ఎంతో మనోహరంగానూ అందంగానూ వున్నది. ప్రాకృతభాషలోని మాటలన్నీ అమృతాలు స్రవించడంలో నిర్భరాలు గదా" అన్నాడు. సరస్వతీకంఠాభరణం అనే అలంకారశాస్త్రాన్ని వ్రాసీ, సంస్కృతవాఙ్మయానికి స్వర్ణయుగం ప్రసాదించిన విద్వత్ప్రభువని ప్రసిద్ధిపడసీ, ప్రాతస్స్మరణీయుడైన భోజరాజు తనగ్రంథంలో-

కేఽభూవ న్నాఢ్యరాజ్యస్య రాజ్యే ప్రాకృతభాషిణః,
రాజ్యే శ్రీసాహసాంకస్య కే న సంస్కృతభాషిణః.

(విశ్వనాథకవిరాజు).

అని ఆఢ్యరాజుగారి రాజ్యంలో ప్రాకృతం మాట్లాడలేని అరసికులంటూ

ఉన్నారా ? అని ప్రాకృతాన్ని పోషించిన ఆ మహాప్రభువు ఔదార్యాన్ని స్తుతిస్తాడు. కొందరు ఈ అధ్యరాజు అన్నపదానికి బదులుగా నాన్యదేవస్య అని పాఠాంతరం వ్రాశి ఆపాఠమే ఉదాహరిస్తారు. వారిపాఠాంతరం ప్రకారం ఆ నాన్యదేవుడు క్రమంగా నన్నెచోడదేవుడుగా మారితే ఆంధ్రుణ్ణైననాకూ ఆనందమే సుమండీ !

ఇంతవఱకూ చెప్పినదాన్నిబట్టి ప్రాకృతమే నాటి ప్రజలభాషా అనీ, అందులోనే ఆనాటివారు ప్రజలకు విజ్ఞానభానూదయంకోసం సహృదయులై గ్రంథాలు వ్రాశేవారనీ, సంస్కృతాభిమానులు నేటికి మల్లేనే ఆనాటి ప్రజలవ్యవహారభాషను అపభ్రంశమని (నేడు గ్రామ్యం- అన్నమాటలాగ) తిరస్కరించేవారనీ సూచితమైంది. ఇంకను సంస్కృతాభిమానులు నాటి ప్రాకృతాన్ని ఎల్లా నీరసభావంతో తృణీకరించేవారో, జనసామాన్యం ఉత్తమవిజ్ఞానం తమకు అందుబాటులో లేదనీ, వున్నా వ్యాకరణం అనే ఇనపగొలుసుల్తో బంధించిపెట్టుతున్నారన్నీ ఎల్లా వగచేదో ప్రదర్శిస్తాను.

ప్రాకృతవాఙ్మయంలో లీలావతీకథకు అగ్రస్థానం ఇస్తారు. ఆంధ్రులమైన మనం తప్పకుండా ఇయ్యాలి. ఏమంటే- అది ఆంధ్రదేశమునకు సంబంధించిన వక చారిత్రిక కథఅనీ, అందులో ఆంధ్రదేశంలోని అనేకప్రాంతాలు వర్ణింపబడ్డాయనీ శ్రీమానవల్లి రామకృష్ణకవిగారు చాలారోజులక్రింద భారతిలో 2, 3 వ్యాసాలు ప్రకటించారు. గ్రంథం కూడా త్వరలో ప్రకటిస్తామన్నారు. ఆంధ్రులు ఆయనచేత త్వరలో ఆగ్రంథం ప్రకటిత మయ్యేట్టు యత్నించాలి. ఈ లీలావతీకథలో.

శ్లో. అయి రమణీయా రమణీయ,
సరఓ వి మణోహరో తుమం చ సాహీణో,
అణుకూలపరియణాయే,
మన్నే తం నత్థి జం ణత్థి.
తా కింపి పదోసవిణోదమేత్తసుహఅం మణహరుల్లావం,
సాహేయి అపువ్వకహం సురసం మహిళాయణమణోజ్జం.[1]

---

1 ఛాయ- అయి రమణీయా రజనీ శరదపి మనోహరః త్వ మపి స్వాధీనః,
అనుకూల పరిజనాయాః మన్యే యన్నాస్తి తన్నాస్తి.

నాయిక అడుగుతుందిగదా - రాత్రి రమణీయంగా వుంది. దానికి తగినట్టే శరత్కాలముకూడా మనోహరంగా వున్నది. ప్రేమాస్పదుడవైననీవున్నూ (నాకు) స్వాధీనుడవై వున్నావు. పరిజనులు కూడా అనుకూలురుగా వున్ననాకు- లేని దంటూలేదని అనుకుంటాను. కనుకా, ఏదేనా, మనస్సుకు ఇంపుపుట్టించే సంభాషణ గలదిగానూ, ఈ ప్రదోష కాలపువినోదానికి తగినట్టిదిగాను ఉన్నకొత్తకథ-చక్కని రసం వుట్టిపడేదాన్నీ మహిళాజనానికి ఇంపుసంపాదించేదాన్నీ సాధించండి (అంటే చెప్పండి)- అని.

ఇల్లాగు ఎంతో అమాయికత్వాన్ని వెల్లడిస్తూ అడిగినప్రియురాలిని చూచి ఆ కథానాయకుడు అంటాడూ- కువలయదళాక్షీ ! కవులు మూడురకాలైనకథలే లోకంలో ఉన్నవన్నారు. ఎల్లాగంటే- దివ్యకథ అనీ, దివ్యమానుషీకథ అనీ, మానుషీకథ అనీ. అందులో మొదటితరగతికథకు తొల్లొల్లటి కవులు ఏదో కొంచెం లక్షణం అంటూ ఏర్పర్చారు. తక్కిన సంస్కృతప్రాకృతాలు కలిసిన (దివ్య మానుషీకథ) సంకీర్ణకథలు చక్కనివర్ణరచనల్తో మహాకవిపుంగవులు చెపుతారు- ఈమూడురకాల కథలున్నూ చక్కని కథలే. వాటిలో మాలాంటి అప్రాజ్ఞులు చెప్పే కథలు (లక్షణశాస్త్రాలు అనుసరించి చెప్పేవి కావు కాబట్టి)లోకంలో పరిహాసాన్ని పొందవుమరీ ? కనుకా-

శ్లో. తా కిం మం ఉపహాసేసి సుయణు అస్సుదేణ సద్దసత్థేణ,
ఉల్లపిదుం న తీరది కిం పుణ వియడో కహాబంధో?[1]

"సుతనూ ! నన్నెందుకు పరిహసిస్తావూ ? శబ్దశాస్త్రాన్ని వినేనా ఎరగని వాడికి బాగా మాట్లాడ్డానికేనా వీలుకాదంటారు కదా ! అల్లాంటిస్థితిలో వికటమైన కథాబంధం- మరి చెప్పేదేమిటీ ?" అంటాడు. ఈ మాటల్లో లక్షణశాస్త్రాల ఇనప గొలుసులు చూచి-ఎంతటి సహజచాతుర్యంవున్నా- ఎల్లా నోరు తెరవడానికి భయ

తత్కామపి ప్రదోషవినోదమాత్ర సుఖదాం మనోహరోల్లాసాం,
సాధయతాఽపూర్వకథాం సురసాం మహిలాజన మనోజ్ఞామ్- అని.

1 ఛాయ- తత్కింమా ముపహససి సుతను ! అశ్రుతేన శబ్దశాస్త్రేణ,
ఉల్లపితుం న తరతి (శక్యతే) కింపునః వికటః కథాబంధః

పడేవారో, ఆ కాలంవారు !- అనేవిషయమున్నూ, వారిమనస్సులు విజ్ఞానతృష్ణతో ఎలా తహతహపడుతుండేవో అనే విషయమున్నూ విశదపడతాయి గదా !

తర్వాత ఆ నాయికఅన్నమాట వినండి మరి!- ఏమంటున్నదో! హృదయం చుమ్మచుడుతూ వుంది.

శ్లో. భణియం చ పియతమాయే- పియయమ ! కిం తేణ సద్దసత్థేణ ?
జేణ సుహాసియమగ్గో భగ్గో అమ్మారిసజణస్స,
ఉవలబ్భయి జేణపుడం అత్థో అకయిత్థి ఏణ హయయేణ,
సో చేయ పరో సద్దో ఇట్ఠో కిం లఖ్ఖణేణమ్హా ?
ఏమేయ సుద్ధజుయఇం మణోహరం పాయియాయి భాసాయే,
పవిరళదేసిసులఖ్ఖం కహసు కహం దివ్వమాణుసియం-[1]

అని "ఇట్లా అన్న ప్రియుడిమాటలకు అతడి ప్రియురాలు అన్నదీ- ప్రియతమా! ఏశబ్దశాస్త్రం చక్కని ముద్దులుగురిసే సుభాషితందారిని పాడుచేసి వేసిందో ఆ శబ్దశాస్త్రంవల్ల లాభం ఏముంది? దేనిచేత అర్థం చాలావిశదంగానూ, దాపరికం లేని హృదయంతోనూ వెల్లడిఅవుతుందో, అదే మాపాలిటికి శబ్దం- అని నామతం. అంతేకాని అర్థంకానిలక్షణంతో ఏమి లాభం ? కనుక అలాగే- (అంటే రాని వ్యాకరణాది లక్షణశాస్త్రాలవైపు పోయి, చెడగొట్టుకోకుండా వుండే సంభాషణ భాషతోనే) పరిశుద్ధంగా విప్పారినహృదయంగల ఇంపైనకథను విస్తారంగా దేశీ మార్గంతో ఒప్పివుండేట్టు, దివ్యమానుషులకు చెందివుండేట్టు చెప్పండి- అని ఆనాయిక అడిగింది.

ఆలోచించి చూడండి ! ఈమాటలు ఆనాటి జనసామాన్యపుహృదయాలు విజ్ఞానతృష్ణతో ఎలా కుతకుత ఉడుకుతూ వుండేవో సూచించడం లేదూ ?

---

1 ఛాయ- భణితం చ ప్రియతమయా ప్రయతమ ! కిం తేన శబ్దశాస్త్రేణ ?
యేన సుభాషిత మార్గః భగ్నోఽస్మాదృసజనస్య
ఉపలభ్యతే యేన స్ఫుటం అర్థోఽకదర్థి తేన,
హృదయేషు స ఏవ పర శ్శబ్ద ఇష్టః కిం లక్షణేనాఽస్మాకం ?
ఏవమేవ శుద్ధహృదయాం మనోహరాం ప్రాకృతయా భాషయా,
ప్రవిరళదేశిసులక్ష్యాం కథయ కథాం దివ్యమానుషీయాం.

లక్షణశాస్త్రాలు అనే ఉక్కుచట్టాలు వారిని నొక్కివేయడం లేదూ ? నిరాశగల హృదయాలతో నేటి వాడుకభాషావాదులలాగు తెగించి సాహసానికి ప్రవేశిస్తున్నట్టు చాటడం లేదూ ? ఏమని సెలవిస్తారు నేటి సహృదయులు? చెప్పండి?

లీలావతీకథలోని ఈ సందర్భమున్నూ ప్రాకృతమే ఆనాటిప్రజలవ్యవహార భాష అనిన్నీ, నాటి సంస్కృతజ్ఞులయిన గ్రాంథికవాదులు జటిలమైన లక్షణ శాస్త్రంతో వారిని దిగదొక్కడానికి యత్నించేవారు అనిన్నీ, కాని ప్రజలుమాత్రం వీలున్నంతవఱకూ వారిలక్షణశాస్త్రాలను గౌరవిస్తూ- సహించడం దుర్భరం కాగానే తెగించి అందులోనే తమ వాఙ్మయాన్ని ప్రత్యేకింపజూనుకొనేవారనిన్నీ కంఠోక్తిగా చెప్పకుండానే చెప్పుతూంది గదా ! మఱి సందేహం ఎందుకూ ?

మఱిన్నీ తమ కుందేటికి మూడుకొమ్ములున్నవనడం నాడున్నూ వున్నదే. జనసామాన్యానికి వ్యావహారికభాషగా వుండే ప్రాకృతాన్ని ఆనాటి గ్రాంథికులయిన సంస్కృతజ్ఞులు ఈసడించికొనేవారు. ఇప్పటివాడుకభాషను ఆదరించేవారికి పెట్టినట్లే నాటివారున్నూ వికృతపుపేర్లు పెట్టడం అనేది సర్వసాధారణంగా వుండేది. ప్రభువుల్లోనూ ప్రజల్లోనూ కొందరు ఎట్లా ఈసడించేవారో ఇక్కడ కొంచెం చూపుతాను.

అనాటిగ్రాంథికులు ప్రాకృతాన్ని ద్వేషించినవిధం

ఆంధ్రజాతికి మూలపురుషుడైన శాతవాహనుడు లేక శాలివాహనుడూ ఆబాలగోపాలం తెలిసినవాడే కాని మఱోటి కాదు. ఈయన చరిత్రలో ప్రసిద్ధిగా వాడబడే దీపకర్ణికొడుకని అంటారు. దక్షిణాపథంలోని ప్రతిష్ఠానపురం ఇతని రాజధాని అంటారు. దీన్నే నేటి పైఠన్ అని కొందరూ, కాదు పటన్ (గుజరాతులో) అని కొందరూ అంటారు. కాని ఇది కుంతలదేశంలోది అని మఱికొందరంటారు. సారస్వతవిభాగంలో ఈ మహారాజుపేరు శాశ్వతంగా నిలిపినగ్రంథం గాథాసప్తశతి. కొన్ని గాథాసప్తశతిపుస్తకాలలో-

శ్లో. రాయేణ విరయియాయే కుంతలజణవయఇణేణ హాలేణ,
సత్తసయీాయ సమత్తం సత్తమమశ్వాసయం ఏయం.

అని వున్నదనీ కాబట్టి కుంతలదేశంవాడనీ, వాత్స్యాయనుడు పేర్కొన్న

కుంతల శాతకర్ణి యితడే అనీ అంటారు. కావచ్చు. నాకిక్కడ చరిత్రచర్చతో పనిలేదు. కుమారగిరిమొదలు ద్వారకదాకా కుంతలదేశమే అని శక్తిసంగమ తంత్రం చెబుతున్నది. ఈ మహారాజు సంస్థానంలోనే గుణాఢ్యుడనీ శర్మవర్మ అనీ ఇద్దరు మహాపండితు లుండేవారట. అందులో గుణాఢ్యుడనే పండితుడు బృహత్కథ అనే పైశాచభాషాగ్రంథం రచించాడు. కథాసరిత్సాగరం ఈ బృహత్కథలోని ఒకకథకు అతిసంగ్రహమైన సంస్కృతానువాదం. ఈకథాసరిత్సాగరాన్ని వేదంపండితులు సరసంగా ఆంధ్రీకరించి వెలయించారు.

అసలు బృహత్కథ పైశాచీభాషలో ఏడులక్షల శ్లోకాలు గలగ్రంథం అనీ దాన్ని గుణాఢ్యపండితుడు శర్మవర్మతో తెచ్చుకొన్న జట్టీమూలకంగా సంస్కృత ప్రాకృతాలూ దేశభాషా అనే మూడుభాషల్లోనూ తన అవమానానికి సూచనగా ఉండేందుకుగాను గ్రంథరచనచేయకుండా మానుకొంటాననీ ప్రతిజ్ఞబట్టి, ఆ ప్రకారమే, ఆ మూడుభాషలూ వదలి పిశాచభాషలో వ్రాయవలసి వచ్చింది అనీ, కథాసరిత్సాగరం అనేపేరుతో దానిలోని ఒకభాగాన్నిమాత్రమే (అంతేమిగిలింది కూడా) సంస్కృతీకరించిన సోమదేవసూరి చెప్పినాడు.

గుణాఢ్యుడి శర్మవర్మజట్టీనిగురించి తర్వాత తెలుపుతాను. ముందు సోమదేవసూరిమాటలతోటే శాతవాహనమహారాజు ప్రాకృతాంతర్భాగమైన ఆ పైశాచిక బృహత్కథకు దయచేసిన గౌరవాన్ని వివరిస్తాను. మహానుభావుడు గుణాఢ్యపండితుడు ఇలాగు పైశాచికభాషతో ఏడులక్షల దివ్యంగావుండే కథాగ్రంథాన్నివ్రాసీ దాన్ని లోకంలో వెల్లడిచేయడానికని తనశిష్యులప్రోత్సాహంతో మహారసికుడని పేరు పొందిన శాతవాహనుడి దగ్గరకు పంపుతాడు. తర్వాతకథ స్వయంగానే చదవండి.

ఏవం గుణాఢ్యవచసా సాఽథసప్తకథామయీ,
స్వభాషయా కథా దివ్యా కథితా కాణభూతినా,
తథైవ చ గుణాఢ్యేన పైశాచ్యా భాషయా తయా,
నిబద్ధా సప్తభిర్వర్షై ర్గ్రంథలక్షాణి సప్త సా,
మైతాం విద్యాధరా హార్షు రితి తా మాత్మశోణితైః,
అటవ్యాం మష్యభావా చ్చ లిలేఖ స మహాకవిః.

* * *

ప్రతిష్ఠా ప్రాపణీ య్యేషా పృథివ్యాం మే బృహత్కథా,
అయమర్థోఽపి మే దేవ్యా శాపాంతోక్తావుదీరితః.
తత్కథం ప్రాపయామ్యేనాం కస్మై తావత్సమర్పయే,
ఇతి చాచింతయత్తత్ర స గుణాఢ్యో మహాకవిః.
అథైకో గుణదేవాఖ్యో నందిదేవాభిధః పరః,
త మూచతు రుపాధ్యాయం శిష్యా వనుగతా వుభౌ.
తత్కావ్య స్యార్పణస్థాన మేకశ్శ్రీ సాతవాహనః,
రసికో హి వహే త్కావ్యం పుష్పామోద మివానిలః.
ఏవమస్త్వితి తౌ శిష్యౌ అంతికం తస్య భూపతేః,
ప్రాహిణో త్పుస్తకం దత్వా గుణాఢ్యో గుణశాలినౌ.
స్వయం చ గత్వా తత్రైవ ప్రతిష్ఠానపురా ద్బహిః,
కృతసంకేత ఉద్యానే తస్థౌ దేవీ వినిర్మితే.

* * *

పిశాచభాషాం తాం శ్రుత్వా తౌ చ దృష్ట్వా తదాకృతీ,
విద్యామదేన సాసూయం స రాజైవ మభాషత.
ప్రమాణం సప్తలక్షాణి పైశాచం నీరసం వచః,
శోణితే నాక్షరన్యాసో ధి క్పిశాచకథా మిమాం.
తతః పుస్తక మాదాయ గత్వా తాభ్యాం యథాగతం,
శిష్యాభ్యాం త ద్గుణాఢ్యాయ యథావృత్త మకథ్యత.

* * *

తత్రాగ్నౌ పత్ర మేకైకం శిష్యాభ్యాం సాశ్రువీక్షితః,
వాచయిత్వా స చిక్షేప శ్రావయ న్మృగపక్షిణః.
నరవాహనదత్తస్య చరితం శిష్యయో స్తయోః,
గ్రంథలక్షం కథా మేకాం వర్జయిత్వా తదీప్సితాం.

(కథాసరిత్, లంబ 1, తరంగ 8, శ్లో. 1-20.)

2)

ఈ శ్లోకాల అర్థం యిదీ:- ఈ రీతిగా (గుణాఢ్యుడు ప్రార్థించుటచేత) అతడి మాటచొప్పున కాణభూతి తన (పిశాచ)భాషతో ఏడుకథలతో వున్న ఆ దివ్యకథ చెప్పాడు. గుణాఢ్యుడున్ను ఆయన చెప్పినట్లే ఆ పైశాచీభాషతోనే ఆ దివ్యకథను విని ఏడేండ్లు (కష్టించి) ఏడులక్షల గ్రంథంగా దాన్ని కూర్చాడు. ఆ దివ్యకథలు విద్యాధరుల పహరింపకుందురన్న ఆశతోనూ, అడవిలో సిరా లేకపోవడంచేతానూ, తన శరీరపురక్తంతోనే ఆ మహాకవి దాన్ని వ్రాశాడు... ... . నేను రచించిన యీ బృహత్కథ భూమిలో ప్రతిష్ఠ హొందించాలె గదా. ఈ విషయమే దేవి కూడా శాపాంతాన్ని అనుగ్రహించేమాటలో చెప్పింది. ఎల్లా ప్రసిద్ధిహొందిస్తాను దీన్ని ? ప్రసిద్ధిహొందించేందుకు ఎవరికి అప్పించేది ఈ కథనూ ? అని మహాకవి ఆ గుణాఢ్యుడు ఇల్లా చింతించాడు. గుణదేవుడు ఒకడూ నందిదేవుడనే పేరువాడు రెండోవాడూ (అతని) శిష్యులు ఇద్దరూ అన్నారు ఆ వుపాధ్యాయుడితో:- ఆ కావ్యానికి సమర్పణస్థానం ఒక్కడే సాతవాహనమహారాజు. పూలపరిమళాన్ని గాలివలె రసికుడే గదా కావ్యాన్ని వహిస్తాడూ !- అని. సరే. ఇల్లాగే కానీండని ఆ శిష్యులను గుణశాలులైనవారినీ ఆ పుస్తకం ఇచ్చి ఆ రాజువద్దకు పంపించాడు గుణాఢ్యుడు. తానున్ను ప్రతిష్ఠానపట్నం వెలుపల దేవీనిర్మితమైన వుద్యానంలో సంకేతం ఏర్పరచుకొని వున్నాడు.... .... (రాజు ఆశిష్యుల) ఆ పిశాచ భాషను వినిన్ని, వారి ఆకారాలు చూచిన్ని విద్యామదంతో అసూయాగర్వంగా ఇల్లా అన్నాడు:- ఏడులక్షలు గ్రంథప్రమాణమా ? నీరసమైన పైశాచవాక్కా ? నెత్తురుతో అక్షరాలు వ్రాయడమా ? ఛీఛీ ! పిశాచపుకథా ! !- అని. తర్వాత ఆ శిష్యులు పుస్తకం తీసికొని వచ్చినదారినే మళ్ళిపోయి గుణాఢ్యుడికి జరిగినదంతా చెప్పారు.......... .... అక్కడ ఆ శిష్యులు కన్నీళ్ళతో చూస్తూవుండగా- ఆ గ్రంథంలో ఒక్కొక్క (తాటి) ఆకూ చదివి, (ఆ అడవిలోవుండే) మృగాలకూ పక్షులకూ వినిపించి, అగ్నిలో (హోమంచేసి) వేశాడు. నరవాహనదత్తుడి చరిత్ర అనేది ఒక్కటిమాత్రం, వారు ప్రాధేయపడి కోరుకొన్నదాన్ని-లక్షశ్లోకాల గ్రంథ పరిమితికలదాన్ని- వదలి తక్కినదంతా అగ్నిలో వేశాడు. (ఏడు ఇల్లాక్రింద గీతదగ్గర ఒత్తిపలకవలె.)

పైని ఇచ్చిన కథాసరిత్సాగరపు సందర్భంచేత నాడు ప్రాకృతానికి శాతవాహనమహారాజంతటివాడు అసూయచేత ఎల్లాంటి గౌరవం ఇచ్చాడో, తన్మూలంగా ఎంతక్షోభకు పాలైందో ఆ గుణాఢ్యపండితుడి హృదయమున్నూ దానితోబాటు

వాటి ప్రజల భాగధేయమున్నూ, వేరే వివరించనక్కఱలేకుండానే చదువరులు వూహించే వుంటారు. అయితే శాతవాహనుడు మూర్ఖుడు కాడు. అది ఆనాటిప్రజలూ వారిసంతతివారమైనమనం చేసికొన్న పాపఫలం! లేకుంటే కథామాత్రం శేషించిన ప్రాకృతకవుల రచనల నెన్నింటినో కాలగర్భంలో పడిపోనీకుండ మచ్చుకైనా రుచి చూచేందుకుగా గాథాసప్తశతిరూపంతో భద్రపఱచిన ఆ మహా రాజు- అసూయాపిశాచం ఆవేశింపకపోతే అల్లా చేశేవాడేనా ? ఓహో ! నశించ కుండా వుండివుంటేనా ! ఏడులక్షల ప్రాకృతవాఙ్మయం !! ఎన్ని చమత్కారపు కథలుండేవో ! ఎంత సారస్వతసంపద వెల్లివిరిశి వుండేదో ! ఏడులక్షల గ్రంథం అంటే ఏడుభారతాలంత !!

శాతవాహనమహారాజుగారి మోదకైస్తాడయ కథ

అసలు శాతవాహనమహారాజుభాష తొలుదొల్త ప్రాకృతభాషే. అంటే ఆయన ప్రాకృతం వ్యవహారభాషగా గలవాడే మననాటి భోజమహారాజుగారివలెనే! మోదకైస్తాడయ కథ పుట్టినతర్వాతే ఆయన మహాసంస్కృతుడైపోతాడు. బహుశః అంతకు లోపలనే అయివుంటుంది గాథాసప్తశతిని సంధానంచేయడమున్నూ, లీలా వతీ కథానాయకుడుగా వుండడమున్నూ. సోమదేవసూరి ఈమోదకైస్తాడయ కథను ఇల్లా ఆరంభించాడు.

శ్లో. అథైకా తస్య మహిషీ రాజ్ఞః స్తనభరాలసా,
శిరీషసుకుమారాంగీ క్రీడంతీ క్లమ మభ్యగాత్.
సా జలై రభిషించంతం రాజాన మసహా సతీ,
అబ్రవీ న్మోదకై ర్దేవ పరితాడయ మా మితి.
త చ్ఛ్రుత్వా మోదకా న్రాజా ద్రుత మానాయయద్బహూన్,
తతో విహస్య సా రాజ్ఞీ పునరేవ మభాషత.
రాజ న్నవసరః కో౽త్ర మోదకానాం జలాంతరే,
ఉదకై స్సించ మా త్వం మా మిత్యుక్తం హి మయా తవ.
సంధిమాత్రం న జనాసి మాశబ్దోదకశబ్దయోః,
న చ ప్రకరణం వేత్సి మూర్ఖ స్త్వం కథ మీదృశః.

ఇత్యుక్త స్స తయా రాజ్ఞ్యా శబ్దశాస్త్రవిదా నృపః,
పరివారే హస త్యంతర్లజ్జాక్రాంతో ఝగి త్యభూత్. (కథాసరిత్)

ఈ శ్లోకాల అర్థం ఇదీ :- ఆ రాజు (శాతవాహనుడు) గారి భార్యల్లో వక్కత్తె స్తనభరాలసగాను శిరీషసుకుమారాంగిగాను ఉన్నదై (రాజుతో జల) క్రీడ లాడుతూ, తనపైని అతిగా జల్లులాడుతూ వుండే రాజును సహింపజాలక అన్నది- దేవా! మోదకైస్తాడయ- అని. (మా + ఉదకైః + తాడయ = నీళ్ళతో నన్ను కొట్టకు- అని.) ఆమాట విని రాజు త్వరగా మోదకాలు (మోదకాలు = లడ్డూలు) చాలాతెప్పించాడు. ఆ రాణి నవ్వి మళ్ళా చెప్పిందీ- రాజా! నీళ్ళల్లో లడ్డూలకు ఏం అవసరం? నీళ్ళతో కొట్టవద్దని అన్నాను. సంస్కృతంలో సంధి మాత్రమేనా ఎరగవు. పోనీ ప్రకరణమేనా ఎరగవు. ఇల్లాంటి మూర్ఖుడవు ఎల్లా అయినావు? శబ్దశాస్త్రవిదురాలయిన ఆరాణి ఇల్లా అనగా, దాపునవున్న పరివార జనం నవ్వగా, మితిమీరి లజ్జ రేగగా, ఒళ్ళంతా మెరుపులు చుట్టుకొన్నట్లైనాడు ఆ రాజు.

దీన్నిబట్టి శాతవాహనమహారాజు అంతవఱకూ ప్రాకృతమే మాట్లాడేవాడనీ, అప్పటికింకా మడిగట్టుకొని సంస్కృతం పవిత్రంగా చేపట్టలేదనినీ్న, విద్వాంసురాలైన ఆ భార్యామూలకంగానే సంస్కృతవిద్యాభ్యాసానికిన్నీ తన్మూలంగా గుణాఢ్యశర్మవర్మలకు జట్టీ ఏర్పడడానికిన్నీ, ఆతర్వాత అబ్బిన సంస్కృతత్వం చేతనే గుణాఢ్యగ్రంథాన్ని అన్నివిరుపులతో అన్నిధిక్కారములకు పాల్పరచడానికిన్నీ అనువు ఏర్పడ్డదని స్పష్టంగా తెలుస్తూ వున్నది. ఇది సాతవాహన మహారాజుగారి మోదకైస్తాడయ కథ. ఈ కథతో సంబంధంకలదే కాబట్టి గుణాఢ్య పండితుడికి ఏర్పడ్డ శర్మవర్మజట్టీని కొంచెం చూపి తర్వాత మఱల ఎప్పటికథలోకి వస్తాను.

శర్మవర్మతో గుణాఢ్యుడికి ఏర్పడ్డజట్టీ బృహత్కథ పైశాచీలో వ్రాయడానికి కారణంగా ఏర్పడ్డది

రాణిచేత అవమానింపబడ్డాననుకొన్న ఆ రాజు వెంటనే సభలోకి వచ్చి తనకు సంస్కృతభాషాపాండిత్యం అబ్బేందుకు సాధనం ఏమిటని అడుగుతాడు.

అప్పుడు గుణాఢ్యపండితుడు రాజుగారికి జవాబుఇస్తాడు. శర్మవర్మ కాదంటాడు. దానితో గుణాఢ్యుడికి కోపంవచ్చి ప్రతిజ్ఞపడతాడు. శర్మవర్మే గెలుస్తాడు. గుణాఢ్యుడు వోడిపోయి, తనపంతంప్రకారం సంస్కృతప్రాకృతాలూ దేశభాషా ఆజన్మం వదిలేసి లేచిపోయి, పైశాచీభాష నేర్చుకొని బృహత్కథ రాస్తాడు. ఇది సందర్భం. ఇక చదవండి-

శ్లో. తతోఽహ మవద న్రాజన్ వర్షైర్ద్వాదశభి స్సదా,
జ్ఞాయతే సర్వవిద్యానాం ముఖం వ్యాకరణం నరైః.
అహం తు శిక్షయామి త్వాం వర్షషట్కేన తద్విభో,
శ్రుత్వైత త్సహసా సేర్ష్యం శర్మవర్మాకిలావదత్.
సుఖోచితో జనః క్లేశం కథం కుర్యాదియచ్చిరం,
తదహం మాసషట్కేన దేవ త్వాం శిక్షయామి తత్.
శ్రుత్వైవైత దసంభావ్యం త మవోచం అహం రుషా,
షడ్భిర్మాసై స్త్వయా దేవ శ్శిక్షిత శ్చేత్తతో మయా.
సంస్కృతం ప్రాకృతం తద్వద్దేశభాషా చ సర్వధా,
భాషాత్రయమిదం త్యక్తం యన్మనుష్యేషు సంభవేత్.

(కథాసరిత్సాగరం)

ఈశ్లోకాల అర్థం- (గుణాఢ్యుడు చెబుతున్నాడు) తర్వాత నే నన్నాను- రాజా! సర్వవిద్యలకూ ద్వారంగా వుండే వ్యాకరణం మనుష్యులు పన్నెండేండ్లు నేర్చుకొంటారు. నేను తమకు ఆరేండ్లలో నేర్పుతాను. ప్రభో-అని. ఈమాట విని శర్మవర్మ అతితొందరగా అసూయతో జవాబిచ్చాడు- సుఖానికి అర్హుడైనవాడు ఇంతకాలం ఇంతకష్టాన్ని ఎలా సహిస్తాడూ? కాబట్టి ప్రభూ! నేను ఆరునెలల్లోనె నేర్పుతాను-అని. శర్మవర్మమాట (నెగ్గేదే కానిదన్నమతితో) విని కోపంతో శర్మవర్మతో అన్నాను- నీవు ఆరునెలల్లోనే రాజునకు నేర్పగలిగితే, నేను సంస్కృత ప్రాకృత భాషలున్నూ దేశభాషా ఆ మూడుభాషలూ (వ్యవహరింపకుండా)వదులు కొంటాను, మనుష్యలోకంలో వ్యవహారంలో సంభవించేవి ఏవివున్నవో-అని. (తర్వాతే పైశాచికబృహత్కథానిర్మాణం.)

22

ప్రాకృతంలో కవితచెప్పేకారణాన ఆచార్య హేమచంద్రునిపైని ఏర్పడ్డ పితూరీలు, అతనిజవాబు

ప్రాకృతాన్ని ఎల్లా ద్వేషించారో అనేది నిరూపించేకొరకు సాతవాహనుడి కథ తెచ్చాను. దానిచేత చాలా చుట్టుతిరగవలసి వచ్చింది. ఈ సందర్భంలోనే హేమచంద్రాచార్యుడిపైని ఆకాలంవారు చేసిన పితూరీనిగురించిన కథ వకటి వున్నది. దాన్నికూడా చెబితేకాని సాంస్కృతికులు చూపిన ప్రాకృతద్వేషగాథ పూర్తికాదు. హేమచంద్రాచార్యుడు కలికాలసర్వజ్ఞుడనీ, బహుళగ్రంథకర్త అనీ విఖ్యాతిపొందాడు. ఈయనగ్రంథాలు ప్రాకృతులూ సంస్కృతులూ కూడా చదివే వారు, ప్రామాణికుణ్ణిగా కూడా అంగీకరింపక తప్పింది కాదు. హేమచంద్రుడు కుమారపాలప్రబంధం- అని వ్రాశాడు. అది కుమారపాలుడనే రాజుగారి చరిత్ర- వేమభూపాలీయంలాగా. ఆయన ఆ గ్రంథం వ్రాసి కుమారపాలుడికి వినిపించే కాలంలో చాటుగా ఏ జంఘాలుడో ఆరాజుగారికి ప్రాకృతం అపభ్రంశభాష అనీ, దాన్ని నిద్దురలేచి వినరాదనీ, నేటిగ్రాంథికంలాగా మంగళంగావుండే సంస్కృతాన్నే ఆదరించవలసిందనీ వినిపించాడు. అయితే కుమారపాలుడు, మనభోజుడు లాగా మఱి మొఖంచూడననీ ఒట్టుపెట్టుకోలేదు. కాని, కొంచెం అనుమానించి, ఆ సంగతిని హేమచంద్రుణ్ణే అడిగినాడు. ఆయన జవాబుచెప్పాడు. ఆ సంగతి ఈ క్రింది పంక్తుల్లో వస్తుంది. చిత్తగించండి మరీ —

అన్యదా కోఽపి మత్సరీ శ్రీహేమసూరితేజోఽసహిష్ణు రేకాంతే రాజాన మిద మవాదీత్- "దేవ! ప్రాయః ప్రాకృతమేతే పఠంతి- సిద్ధాంతోప్యేతేషాం ప్రాకృతమయః, తత్రప్రభాతేఽశ్రోతవ్యమిదమ్- 'శ్లో. సంస్కృతం స్వర్గిణాం భాషా పైశాచం ప్రాకృతం విదుః',- నైవ మహతాం ప్రత్యూషే శ్రోతవ్యా గైర్వాణీ. శ్రేయస్కరీ చ. ఏవం స్థితే కిమర్థం ప్రథమం ప్రభాతే తచ్ఛ్రవణం విధీయతే దేవేన?" — ఇతి- ఏత దాకర్ణ్య రాజా విజ్ఞాత భాషాభేదతత్త్వోపి స్వయం ప్రాకృతే కించి త్కృతాదరః తత్స్వరూపం గురూణాం అకథయత్. శ్రీగురవః ప్రాహుః- అనుపాసితసద్గురుకులస్య అజ్ఞాతవాఙ్మయతత్వస్య కస్యాపీదం వచో భవేత్. రాజన్, అనేకధా భాషాభేదవైచిత్ర్యేపి పరం యుగాదౌ ప్రథమ

పూరుషేణ జ్ఞాతత్రైలోక్యస్వరూపేణ ప్రథమం చతుర్దశస్వరాష్ట్రింశద్వ్యంజనరూపా ద్విపంచాశదక్షరప్రమాణా మాతృకైవ ఉపదిష్టా. సా చ ప్రాకృతరూపా సర్వప్రాకృత లోకానా ముపకారిణీ సంజాతా. తతో బాహ్యే ఽష్టత్రింశద్వర్ణా స్తైస్సంస్కారే కృతే సంస్కృతం జాతమ్. తతశ్చ అనేకే భాషాభేదా అభూవన్..... తత శ్చ తేన సకలశాస్త్రమూలం మాతృకారూపం ప్రాకృత మేవ ప్రథమమ్, యుగాదౌ సర్వజ్ఞైరితి లోకోపకారాయ ప్రథమం ప్రాకృత ముపదిష్టమ్. సర్వాక్షరసంనిపాతలబ్ధీనాం శ్రీద్వాదశాంగీనిర్మాణసూత్ర ధారాణాం గణధరాణాం సిద్ధాంతప్రాకృత కరణే కారణ మిదమ్. "బాలస్త్రీవృద్ధమూర్ఖాణాం నృణాం చారిత్ర కాంక్షిణాం, అనుగ్రహార్థం తత్త్వజ్ఞై స్సిద్ధాంతః ప్రాకృత స్స్మృతః." రాజన్! భాషా భవతు యాపి సాఽపి, పరంతు పరమార్థ ఏవ విలోక్యతే, యత్ప్రఠంతి లోకాః-

[1]శ్లో. అత్థనివేసో తచ్చియ సద్దా త చ్చేవ్వ పరిణమంతా వి,
ఉత్తివిసేసో కవ్వం భాసా జా హోయి సా హోవు. (1)

పరం కస్యాఽపిజ్ఞానలవదుర్విదగ్ధస్యేయం, ప్రాకృతనిందా. యదుక్తమ్-

"[2]శ్లో. సోహోయి అసుఖావేయి య ఉపభుంజంతో లవో వి లచ్ఛీమే,
ఏసా సరస్సయీా పుణ అసమగ్గా కం ణ వినడేయి." (2)

ఇతి శ్రుత్వా రాజాదయః సర్వేఽపి ప్రాకృతప్రశంసాం, కుర్వంతో విశిష్య తదర్థశ్రవణపరా బభూవుః. (కుమారపాలప్రబంధము.)

---

1 అర్థనివేశ స్త ఏవ, శబ్దా స్త ఏవ పరిణమంతోఽపి,
ఉక్తివిశేషః కావ్యం భాషా యా భవతి సా భవతు.

2 శోషయ త్యసుఖాపయతి చ ఉపభుంజంతో లవోఽపి లక్ష్మ్యాః,
ఏషా సరస్వతీ పునః అసమగ్రా కం నాటయతి.

కుమారపాలప్రబంధంలోని యీ పైబంతుల తాత్పర్యం ఇల్లావున్నది:—
"ఒకమాటు వక అసూయాపరుడు హేమచంద్రుని తేజమును సహింపలేక,ఏకాంతంలో రాజుతో అన్నాడు— దేవా ! తరుచు వీరు (జైనులూ బౌద్ధులూనూ) ప్రాకృతం చదువుతూ వుంటారు. వీరిమతసిద్ధాంతం కూడా (ఇందువల్లే కాబోలు) ప్రాకృత మయం ! (ఇందులో అంతాప్రాకృతం అని వక అర్థం, అంతా పామరజనోచితం అని రెండో అర్థం) కాబట్టి పొద్దుటే వినరానిది. సంస్కృతం దేవతలభాష! పిశాచాలభాష ప్రాకృతం!!- అని పెద్దలంటారు. ఆ (సంస్కృత) భాషే గొప్పవారికి పొద్దుటే వినదగివుంటుంది. శ్రేయస్కరి కూడాను. ఈ స్థితిలో దేవరవారు పొద్దుటే ఆ భాష ఎందుకు వింటారూ ?- అనీ. ఈ మాట విని రాజు తాను ఏ భాష ఎల్లాంటిదో తెలిసినవాడే అయినా, స్వయంగా ప్రాకృతం అంటే కొంచెం ఆదరం కలవాడు కాబట్టి దాన్ని గురువులనడిగాడు.

"గురువులన్నారు కదా!- సద్గురుకులాన్ని వుపాసింపనివాడున్నూ వాఙ్మయ తత్వం తెలియనివాడున్నూ అయిన వకడిమాట అయివుంటుంది ఇది. రాజా లోకంలో అనేకవిధాలభాషాభేద వైచిత్ర్యం ఆంటూ వున్నప్పటికిన్నీ యుగారంభ కాలంలో మొట్టమొదటి పురుషుడు ముల్లోకాలస్వరూపం ఎఱిగివుండటంచేత, ప్రప్రథమం 14 అచ్చులున్నూ 38 హల్లులున్నూ గల- మొత్తం 52 అక్షరాలున్న-మాతృకే వుపదేశించాడు. అది కూడా ప్రాకృతరూపం కలదే. సర్వప్రాకృతులకూ వుపకారకం ఏర్పడ్డదే. ఆతర్వాత పైనుండివచ్చిన ముప్పదిఅక్షరాలు వున్నవే, వాటితో సంస్కారం చెయ్యగాచెయ్యగా సంస్కృతం ఏర్పడ్డది. ఆ తరవాత చాలా భాషాభేదాలు ఏర్పడ్డాయి................ కాబట్టి ఈ కారణంచేతా- సర్వ శాస్త్రాలకూ మూలాధారమైన మాతృకారూపం మొదట ప్రాకృతమే. యుగాదికాలంలో ఈ కారణంచేతే సర్వజ్ఞులచేత లోకోపకారానికై మొదట ప్రాకృతమే వుపదిష్టమైంది. సర్వాక్షరసంనిపాతలబ్ధిగల ద్వాదశాంగీనిర్మాణ సూత్రధారులగు గణధరులకు మొదట తమమతసిద్ధాంతాలు ప్రాకృతంగా రాయడానికి ఇదీ కారణం. ఏమంటే పిల్లలు ఆడాళ్ళూ వృద్ధులూ మూర్ఖులూ చారిత్రార్థులగు మనుష్యులూ వీరిని అనుగ్రహించేందుకు మతసిద్ధాంతం ప్రాకృతంగా వుండాలన్నారు-అని."

"రాజా ! భాష యేదోవకటి వుండనీయండి. కాని పరమార్థమే ఆలోచించాలి.

ఏమంటే లోకులు చెబుతూవుంటారు- అర్థనివేశమూ అదే. శబ్దాలూ అవిగానే వున్నవి మారినానూ. కాబట్టి ఒకవిధమైన మాటపొందికే కావ్యం అవుతుంది. భాష ఏదైతే అదే కానీండి. (వచ్చినలోపం ఏం) అయినా వక్కాక్కాడు, జ్ఞానలవదుర్విదగ్ధుడున్నా ఖండఖండపాండిత్యంగలిగి తుండకండూతికై నోరువిప్పేవాడున్నా అయినవాడు ఇల్లా నిందిస్తూకూడా వుంటాడు. ఏమనిఅంటే- (దవడలు) చచ్చుకోపొయ్యేట్టు చేస్తుంది. వినడానికి అసుఖాన్ని (విసుగును) పుట్టిస్తుంది. అందం చూతామా ఓ పిసరంతేనా (వుంటుందో ఉండదో)? అల్లాంటిదీ ఈ భాషాసరస్వతీ! అసంపూర్ణరాలు! (దీన్ని చూస్తే) ఎవడికి ఎత్తికోరాదూ? (అంటే కోపంరాదూ అని అర్థం.)

"ఈ మాటలు విని రాజు మొదలయినవా రంతా కూడా ప్రాకృతభాషను ప్రశంసిస్తూ ఎప్పటికన్నా హెచ్చుగా దానిలోని అర్థాన్ని వినడానికి ఆసక్తి కలవాళ్ళు అయ్యారు"- అని.

ప్రభువులా, పండితులా హడావిడికి జంకిపోయి కొందరు ప్రాకృతపరిశ్రమను వదలుకొనేవాడుక

ఈ సందర్భంలోనే మరోసంగతి చెప్పాలిసి వుంది. నేటివలెనే నాడున్నూ ప్రభువులూ పండితులూ చేసే ఈ హడావడికి బెదిరిపోయి, కొంతమంది ఆత్మదౌర్బల్యం గలవారూ, తమకు ప్రియమే అయినానూ, స్వయంగా రసికులుగా వున్నానూ, జంకిపోయి, ప్రాకృతంలో గ్రంథాలువ్రాసే గ్రంథకర్తలు ప్రాకృతాన్ని వదలివేసికొన్నవారున్నూ వుండేవారని మనకు ఈకింది ప్రాకృతకథావళిలోని ఒక కథ వెల్లడిస్తూవుంది. ఈ గ్రంథం అచ్చైంది కూడా.

[1]ఉజ్జేణీయే నయరీయే మహావాయీ మహాకయీ య సిద్ధసేణో ణామ సాహూ. సో య కయాయి జంతో వాహిం దిట్ఠో విక్కమాయిచ్చరాయేణం చింతియం చ- ణ జాణామి ఇమేసిం కేరిసో ఆసీవాఉ త్తి. కిదో సే దిట్ఠిప్పణామో. లక్ఖియం చ తబ్భావ ముబ్భవియహత్థేణ సిద్ధసేణేణ. దిణ్ణో మహాసద్దేణ— ధమ్మలాహో హోదు త్తి. రాయేణ భయి

ల్లక్షణావజ్జియేణ దవ్వాయియా సే దవ్వకోడీ. భణియం చ కదావి రాయ పరిగ్గహేణ విక్కమాయిచ్చస్స వాయపత్తియాయే.

ధమ్మలాహోత్తి వుత్తమ్మి దూరా దుస్సియపాణిణో, సాహుణో సిద్ధసేణస్స దవ్వకోడీ నివాహివో నివేయియా చ సా రాయదిణ్ణా దవ్వకోడీ సిద్ధసేణేణం గురుస్స. తేణావి సంఘస్స సంఘేణావి కిదో తీయే సాహారణసముగ్గమో. అహ లజ్జంతో య "పాయియం జిణసాసణంత్తి" లోఉత్తీయే సిద్ధసేణో విణ్ణవయి సంఘం. 'జయి భణహ తో కరేమి సక్కయం పి సిద్ధంతం.' సంఘో భణయి చింతియేణావి ఇమేణ పాయచ్ఛిత్తీ కిం పుణ జంపియేణః తా చరసు తుమం పాయచ్ఛిత్తం. లజ్జియో సిద్ధసేణో ఇదో తదోవి. తాయియో పాయిదం, సక్కిదేయ మేళావిదో.

(ప్రా. కథావళి.)

"ఉజ్జయినీనగరంలో మహావాదీ మహాకవీకూడా, సిద్ధసేనుడని వక సాధువు. ఒకమాటు వాహ్యాళికై సంచరిస్తూ విక్రమాదిత్యరాజు అతణ్ణి చూచాడు. అనుకున్నాడు కూడా- తెలిసికోలేం, ఈయన ఆశీర్వచనం ఎల్లాంటిదై వుంటుందో !

---

1 సంస్కృతచ్ఛాయ-ఉజ్జయిన్యాం నగర్యాం మహావాదీ మహాకవిశ్చ సిద్ధసేనో నామ సాధుః. స కదాపి చరతా బాహ్యే దృష్టో విక్రమాదిత్యరాజ్ఞా. చింతితం చ-న జానే ఏతస్య కీదృశ ఆశీర్వాద ఇతి. కృతోఽస్య దృష్టప్రణామః లక్షితం చ తద్భావ ముద్భావితహస్తేన సిద్ధసేనేన. దత్తో మహాశబ్దేన-ధర్మలాభో భవత్వితి. రాజ్ఞా చతుర లక్షణా వర్జితేన దాపితాస్మై ద్రవ్యకోటిః, భణితం చ కదాపి రాజపరిగ్రహేణ విక్ర మాదిత్యస్య వాక్యపద్ధత్యా.

2 ధర్మలాభోస్త్వితి వృత్త్యా దూరా దుత్థితపాణినః, సాధో స్సిద్ధసేనస్య ద్రవ్యకోటి ర్నిర్వా హితా, నివేదితా చ రాజదత్తా ద్రవ్యకోటిః సిద్ధసేనేన గురవే. తేనాఽపి సంఘస్య. సంఘే నాపి కృతస్తయా స్సాధారణసముద్గమః. అథ లజ్జంశ్చ ప్రాకృతం జినశాసన మితి లోకోక్త్యా సిద్ధసేనో విజ్ఞాపయతి సంఘం - యది కథయత తత్కరోమి సంస్కృతేఽపి సిద్ధాంతం. సంఘో భణతి-చింతితేనాప్యనేన ప్రాయశ్చిత్తీ. కింపున ర్జల్పితేన. త చ్చరతు (భవాన్) ప్రాయశ్చిత్తం. లజ్జిత స్సిద్ధసేన ఇతస్తతోఽపి- త్యాజితం ప్రాకృతం, సంస్కృతే చ మిలాపితః. (ప్రాకృతకథావళీ.)

తర్వాత చూచి ప్రణామం చేశాడు. ఉద్భావితహస్తుడై సిద్ధసేనుడు అతని యింగి తాన్ని గుర్తించాడు. ధర్మలాభం కలుగుతుంది అని పెద్దకంఠంతో- ఆశీర్వాదం కూడా ఇచ్చాడు. రాజతని చతురలక్షణానికి ఆవర్జితుడై ఇప్పించాడతనికి ఒక కోటిద్రవ్యం. తర్వాత వకమాటు విక్రమాదిత్యుని రాజోద్యోగి వాక్యపద్ధతితో అన్నాడు గదా- ధర్మలాభం కలుగుతుందని దూరాన్నుంచే చేతులెత్తికోని పరుగెత్తి వచ్చిన సిద్ధసేనుడనే సాధువుకు కోటిద్రవ్యం ఇప్పించాడు- అని.

"రాజు ఇచ్చిన ఆకోటిద్రవ్యమూ సిద్ధసేనుడు గురువుకు సమర్పించాడు. ఆతడున్ను దాన్ని సంఘానికిచ్చాడు. సంఘం కూడా దాన్ని పుచ్చుకోని, వారిద్దరికీ సాధారణసముద్గమము ఇచ్చింది. సిద్ధసేనుడు రోజూ రాజుదర్బారుకు పోయేవాడు. ఒకమాటు జైనమతసిద్ధాంతం వట్టిప్రాకృతం-అనే లోకోక్తి వినివిని అవమానంగా భావించి లజ్జపడి సిద్ధసేనుడు సంఘంతో అన్నాడూ- మీరు ఆజ్ఞ యిస్తే సంస్కృతంలో కూడా జైనసిద్ధాంతం చేస్తాను- అని. సంఘం జవాబు ఇచ్చిందీ "దీన్ని ఆలోచిస్తేనే మహాపాపం గల్గి ప్రాయశ్చిత్తం చేయించుకోవలసినవాడుగా ఏర్పడు తాడు కదా! ఈ స్థితిలో నోటబెట్టి చెప్పినవాడివిషయం చెప్పవలసింది ఏముందీ ! కాబట్టి నీవు ప్రాయశ్చిత్తం చేయించుకో"- అని. సిద్ధసేనుడు (తర్వాత) రెండు వేపులా లజ్జాస్పదుడయ్యాడు. ప్రాకృతం వదలివేశాడు. సంస్కృతంలో చేర్ప బడ్డాడు"- అని పైదానికి అర్థంగా ఎరిగేది.

డీన్నిబట్టి ప్రాకృతం అంటే నేటిభోజులవలెనే ఆనాటిప్రభువులున్నూ ఎల్లా ద్వేషించేవారో, అపభ్రంశాదులయిన జడ్డిపేర్లు- (నేటిగ్రామ్యం, చచ్చుటిభాషా, భావకవిత్వం, భావకపిత్తం- ఇత్యాదుల లాంటిపేర్లు) ఎల్లా పెట్టి సాటించేవారో, ఈ మహానుభావులకు జడిసి కొందరుకొందరు ఎల్లాగా ఉభయభ్రష్టులు అయ్యే వారో వ్యాఖ్యానం ఏమీ అక్కర్లేకుండానే స్పష్టపడుతూ వుందనుకుంటాను. ఇక నాటి ప్రాకృతకవులూ గ్రంథకర్తలూ తమభాషనూ కవిత్వాన్నీ ఏమని వాడుకొనే వారో, వారికి తమఉద్యమంపైని ఎల్లాంటి అభిమానం వుండేదో చూపుతాను.

గ్రామ్యాదులగుపేర్లు వ్యవహారభాషావాదులు వాడనట్లే నాటివారు తమప్రాకృతభాషను అపభ్రంశ మనుకోలేదు. పైగా మధురమనీ అమృతమనీ చెప్పుకొని గర్వించారు కూడానూ.

ఈనాడు వ్యావహారికభాషావాదులకూ వారిగ్రంథాలకూ పేర్లు పెట్టినట్టే ఇతరులు ఆనాడు ప్రాకృతభాషావాదులకూ వారిగ్రంథాలకూ అపభ్రంశపైశాచికాది నామధేయాలు అనుగ్రహించినవేగాని వేరుకాదు. పైగా వారు అందరూ- అంటే ప్రాకృతగ్రంథాలు వ్రాసినగ్రంథకర్తలందరూనూ- తమరు వాడే వాఙ్మయానికి ప్రాకృతమనీ, అది అమృతమే అనీకూడా స్వాత్మాభిమానసూచకంగా చెప్పుకున్నారు. ఒకటిరెండుదాహరణాలు :- హాలుడనే మారుపేరుగల శాతవాహనుడు (ఈయనే బృహత్కథాప్రస్తావనలో వచ్చినవాడు కూడాను.) సంస్కృతాభిమానం ముదరకముందో, ముదిరి దుష్ఫలితం అనుభవానికి వచ్చినతర్వాతో, పశ్చాత్తప్తుడై కాబోలు గాథాసప్తశతిని కూర్చాడు. ఈ సప్తశతి అనేది ఆనాటి ప్రాకృతగ్రంథకర్తలకవితలు ఏర్చి కూర్చిన ఒకరీతి సంధానగ్రంథం. ఆగ్రంథంలో తనగ్రంథపు ప్రయోజనాన్ని ఆయనే వర్ణిస్తాడు. వినండి :-

[1]శ్లో. అమియం పాయియకవ్వం పఢిఉం సోఉం చ జే ణ అణంతి,
కామస్స తత్తతంతిం కుణంతి తే కహ ణ లజ్జంతి.

ప్రాకృతకావ్యం అమృతమే. దాన్ని చదవడానికిన్నీ వినడానికిన్నీ ఎవ్వరు ఎఱుగరో, వారు కాముని శృంగారచేష్టయొక్క తంత్రవార్తను ఎల్లా చేయగల్గుతారు ? (ఒకవేళ ఘుణాక్షరన్యాయంగా చేసినా) ఎల్లాగా వారు లజ్జింపక వుండగలుగుతారు ? తప్పక లజ్జింపవలసిందే అని తాత్పర్యం. ఇందులో హాలుడు ప్రాకృతాన్ని అపభ్రంశమనడం లేదు చూడండి ! ఈవిధంగానే సేతుబంధమనే ప్రాకృతకావ్యం వ్రాసి సాగరస్సూక్తిరత్నానాం అని ఆచార్యదండి అంతటివాడిచేత గౌరవం పొందిన ప్రవరసేనుడు లోకం అంతా ప్రాకృతాన్ని ద్వేషిస్తూందనిన్నీ, అందులో అంటే వారివాదంలో, న్యాయం లే దనిన్నీ సూచిస్తూ అన్నాడు-

శ్లో. ఉత్తివిసేసో కవ్వో భాసా జా హోయి సా హోదు.

1 ఛాయ- అమృతం ప్రాకృతకావ్యం పఠితుం శ్రోతుం చ యే న జానంతి,
కామస్య తత్వచింతాం కుర్వంతి తే కథం న లజ్జంతి.

కావ్యమంటే చమత్కారం ఉట్టిపడేట్టు కూర్చే ఒకరీతి మాటపొంకం- అనేగాని భాష యేదైతే ఏమీ ?- అంటున్నాడు. [తెలుగులోకి ప్రవరసేనుడి సేతుబంధం ఇంకా రాలేదు. గాథాసప్తశతి వచ్చింది. శ్రీఅనంతకృష్ణశర్మగారున్నూ (మైసూరు) శ్రీ శివశంకరశాస్త్రిగారున్నూ (గుంటూరు) ఆంధ్రీకరించారు. శ్రీనాథుడి గ్రంథం అంతరించింది.] జయవల్లభుడనేపండితుడు వజ్జాలగ్గ మనే కావ్యాలంకారగ్రంథాన్ని రచించాడు ప్రాకృతంలోనే. ఆయన ప్రాకృతపు తియ్యదనాన్ని మృదుత్వాన్ని చాలా ప్రశంసించాడు.

[1]శ్లో. పాయియకవ్వస్స నమో పాయియకవ్వం చ నిమ్మియం జేణ,
తాహం చియ పణమామో పఢిఊణ య జే విజాణంతి.
పాయియకవ్వుల్లావే పడివయణం సక్కయేణ జో దేయి.
సో కుసుమసత్థరం పత్థరేణ అబుహో విణాసేయి.
ఉజ్జఉ సక్కయకవ్వం సక్కయకవ్వం చ నిమ్మియం జేణ,
వంసహరం వ పలిత్తం తటయడతడ్డత్తణం కుణయి.
పాయియకవ్వం పఢివుం గుంఫేవుం తహ య కుజ్జప్పసూణం,
కువియం చ ప్పసాయేఉం అజ్జ వి బహవో న యాణంతి.

"ప్రాకృతకావ్యానికి అనేకవందనాలు. ప్రాకృతకావ్యాన్ని నిర్మించినవారికీ, చదివి తెలిసికొన్నవారికిన్నీ వందనాలు. ప్రాకృతకావ్యోల్లాసమునందు ప్రతివచనం సంస్కృతంతో చెప్పే అబుధులు కుసుమప్రస్తరాన్ని ప్రస్థరంతో నశింపజేశేటి వారు. సంస్కృతకావ్యం వదలండి. సంస్కృత కావ్యాన్ని నిర్మించినవారినీ వద

1 ఛాయ-ప్రాకృతకావ్యస్య నమః ప్రాకృతకావ్యం చ నిర్మితం యేన,
తాం శ్చైవ ప్రణమామః పఠిత్వా చ యే విజానంతి.
ప్రాకృతకావ్యోల్లాపే ప్రతివచనం సంస్కృతేన యో దదాతి,
స కుసుమప్రస్తరం ప్రస్తరే ణాబుధో వినాశయతి.
ఉజ్ఝతు సంస్కృతకావ్యం సంస్కృతకావ్యం చ నిర్మితం యేన,
వంశగృహ మివ ప్రదీప్తం తడతడతట్టత్వం కరోతి,
ప్రాకృతకావ్యం పఠితుం గుంఫితుం తథా చ కుటజప్రసూనం,
కుపితాం చ ప్రసాదయితుం అద్యాపి బహవో న జానంతి.

లింది. కావ్యనిర్మాణం వెదురుపొదకు అగ్గి అంటించడంవంటిది. ప్రాకృతకావ్యాన్ని చదవడానికీ, కుటజ ప్రసూనమాలిక గ్రుచ్చడానికీ, కుపితురాలైననాయికను ప్రసన్నురాలని చేయడానికీనీ ఇంకా ఈనాటికి కూడా చాలామంది బొత్తుగా ఎరుగనే యెరుగరు"- అని తాత్పర్యం.

కనకా ప్రాకృతగ్రంథకర్తలు ఎవ్వరూ తమవాఙ్మయం అపభ్రంశమని చెప్పుకోలేదనీ, న్యాయ్యమార్గానుసారులగు రాజశేఖరాదులుకూడా ఆ వాఙ్మయాన్ని చాలా గౌరవంగా చూచేవారనీ ఏర్పడింది. మరి అపభ్రంశం అనే పేరు పెట్టడానికి కారణం అతిలోకస్మర్తృత్వం అసూయాపరవశత్వం తప్ప వేఱేకాదు.

పతంజలి అపభ్రంశాలుగా చెప్పిన గావీ గోణ్యాదులూ మహాకవులు ప్రయోగించినవే !

మహర్షి పతంజలి వ్యాకరణమహాభాష్యంలో- భూయాంసోఽపశబ్దాః అల్పీయాంస శ్శబ్దాః. ఏకైకస్య హి శబ్దస్య బహవోఽపభ్రంశాః. తద్యథా గౌ రిత్యస్య శబ్దస్య గావీ గోణీ గోతా గోపోతలికే త్యేవమాదయోఽపభ్రంశాః- అని. అపభ్రంశాలు ప్రాకృతశబ్దాలున్నూ, అందులో మహాకవులు పరంపరగా వాడుకజేస్తూ వస్తూన్నవిన్నీ అయివున్నాయి. మహాకవి దండిపండితుడు అపభ్రంశాలుగా పేర్కొన్నవి ఆభీరులు మొదలయినవారు మాట్లాడేభాష అని తెలుస్తూనే వుంది. గావీ గోణీ మొదలయినశబ్దాలు పతంజలి అపభ్రంశాలని అన్నా-ప్రాకృతగ్రంథకర్తలు నిరాఘాటంగా వందలు వేలుగా వాడుకచేశారు. అనుశాసనికులు వాటి అన్నిటికీ శుద్ధత నంగీకరించారు కూడా. మచ్చుకు ఒకటిరెండు ఉదాహరణాలు చూడండి. ఇవిగో !

(1) [1]*గావీ* :- గావీయే పుణ దిణ్ణం తిణం ఖీరత్తణ ముపేయి.

ఆవుకు గనుక గడ్డివేస్తే అది (అంటే అగడ్డే. సత్పాత్రదానం అవడంచేత) క్షీరపూర్ణమైన- (పాలతోనిండిన) స్తనంగా మార్పు పొందుతుంది- అని అర్థం. (ఆవశ్యకచూర్ణి)-

---

1 ఛాయ- గవే పునర్దత్తం తృణం క్షీరస్తనం ఉపైతి.

[1]ఖీరణిణియో గావీయో. ఆవులు పాలకు పుట్టిండ్లూ- అని దీని అర్థం. (ఆచారాంగసూత్రం అనే గ్రంథంలో) గోర్‌గావి (చండదేవుని ప్రాకృతలక్షణం).

(2) గోణీ - గోణం పి ఆలావియ (ఛాయ- గో రప్యాలాప్య) గోవును కూడా పలకరించి- అని అర్థం;) ఏత్థం గోణీయే దిక్ఠంతః(ఇత్థం గావః దృష్టాంతః) గోణీ సరిచ్ఛో ప్ప గురూ [ఛాయ. గోసదృక్షో గురుః]అంటే గురువులు గోవులాంటి (అమాయిక హృదయం గల వారని అర్థం. గోణీ చందణం కంథా (ఛాయ. గౌః చందనం కంథా-ఆవు, చందనం, కప్పుకొనేబొంతా-ఇవి లోకోపకారం నిమిత్తమే పుట్టాయి అని అర్థం.) దశవైతాళికసూత్రాదిగ్రంథాలల్లోనుండి.

(3) గోతా:- వచ్ఛగ గోతా వుత్తా విస్సమైహిం- (ఛాయ. వత్సక గోతా వృత్తా విశ్రామ్యేహ- బాబూ! ఆవును తోలితెచ్చి విశ్రాంతిపొందింపబడ్డదా ? అని అర్థం-) దత్తాఖ్యాయిక.

తంత్రవార్తికమనే మీమాంసాగ్రంథం రచించిన కుమారిలభట్టుకూడా ఈ పతంజలిచెప్పిన గావీగోతాది శబ్దాలు అనాచారత్వగ్రామ్యత్వాదిదోషాలు తెచ్చి పెట్టేటటువంటి అపభ్రంశాలు కావని అన్నాడు. చూడండి.

ప్రాయేణ హి శిష్టానాం ధర్మాచారప్రణిహితచేతసాం, కశ్చిదేవ ప్రమాదా దల్పోఽనాచారో భవతి. గావ్యాదిశబ్దప్రయోగేషు పునః న కేషా మపి అనాచారబుద్ధిః. న చ కలంజాదిభక్షణవచ్చికిత్సా గర్హా వా దృశ్యతే. న చాహితాగ్నిసహస్రేపి ఏక స్త్వదభిమత సాధుశబ్దై రేవ వ్యవహార మాణో దృశ్యతే.

శ్లో. కల్పసూత్రస్మృతిగ్రంథ మీమాంసాగృహ్యా కారిణః,
శిష్టా దుష్టాః ప్రయుంజానా అపశబ్దా ననేకశః.

(తంత్రవార్తికం 1 అధ్యా 3 పాదం. పేజి 198 కాశీముద్రణము.)

"తరుచుగా ధర్మాచారప్రణిహితచేతులూ శిష్టులూ అనుకొనేవారిలో, ఎవడో ఒకడు మాత్రమే ప్రమాదంవల్ల (అంటే సకృత్తుగా) కొలదిగా అనాచారుడుగా

---

1 ఛాయ- క్షీరనిచయాః గావః.

వుండడంఅంటూ సంభవిస్తుంది. గావీ (గోణీలాంటి) శబ్దాలని ప్రయోగించినప్పుడు ఎవ్వరికి కూడా వారు అనాచారంగా వర్తిస్తూవున్నారన్న బుద్ధి కలగడం లేదు. కలంజం (ఉల్లిలాంటి నిషేధవస్తువులు) భక్షించడంలోవలె దోషాపనయనమునకై చికిత్సచేసికోవడంగానీ, లేక లోకులు వారిని దుయ్యబట్టుకోవడంగాని కనపడడం లేదు. పైగా ఆహితాగ్నులలో వేయింటికి ఒక్కడిలోగూడా మీరు (వైయాకరణులు) చెప్పినసాధుశబ్దాలతోనే వ్యవహరించేవాడంటూ కనపడడంలేదు. కల్పసూత్రాలుౖవ్రాసినవారూ స్మృతిగ్రంథాలు వ్రాసినవారూ మీమాంసాగ్రంథకర్తలూ గృహ్యసూత్రకర్తలూ- ఈ మొదలయిన శిష్టులందరున్నూ అనేకంగా (ఒకటిగాదు రెండుకాదు- అనేకం!) దుష్టములయిన అపశబ్దాలు ప్రయోగించేవున్నారు" అని పై కుమారిలగ్రంథానికి తాత్పర్యం. కుమారిలభట్టుగారు ఇల్లా చెప్పడమే కాకుండా, గావీ గోణీలాంటి శబ్దాలు ప్రయోగించినందుచేత ధర్మహాని లేదనిన్నీ, అది ప్రత్యవాయజనకం కాదనిన్నీ చెప్పి- కల్పసూత్రాలు మొదలయినవాట్లలోనుండి అపశబ్దాలను ఒకపట్టికగా ఉదాహరించాడు. ఆ విషయం ముందువస్తుంది.

ఇల్లాగా పతంజలివారు అపభ్రంశాలన్నవి చాలావఱకూ ఆనాడు ప్రాకృతజనులూ నాటిశిష్టులూకూడా వ్యవహరించే వ్యవహారభాషలోనివనీ, వాటిని గ్రంథాల్లో ప్రయోగించడం వుందనీ, అంతమాత్రంచేత మ్లేచ్ఛోహవా ఏష యదపశబ్దః- అన్న ప్రత్యవాయం రాదనీ, ఆర్యావర్తనివాసి ప్రయుక్తములయిన గావ్యాదులందు మ్లేచ్ఛితధాత్వర్థానుగమమంటూ లేదనీ, గావ్యాదులవంటిశబ్దాలు వైదికమతాలవారూ అవైదికమతాలవారూ సమంగానే వ్యవహరించేవారనీ, ప్రాకృతప్రకాశకర్త అయిన వరరుచీ, ప్రాకృతలక్షణ కాతంత్రాదిగ్రంథాలుౖవ్రాసిన ఇతరవైదికులూ వాటికి అనుశాసనం చేసి గ్రంథప్రయోగార్హత కలిగించారనీ తెలుస్తుంది. ప్రాకృతవ్యాకరణాలలో ఈ గావీగోణ్యాదులేకాక, భోజరాజు చెప్పినట్లుగా.

శ్లో. భీష్మప్రోక్తాని వాక్యాని విద్వద్వక్త్రేషు శేరతే,
గోసేతిరించరించోశీతల్లతూహే వివల్లిదాః.

అను ఇత్యాదిశబ్దాలున్ను దాఢాదయోబహుళం - అని ఇత్యాదిగా అక్కడికి లొంగని దేశశబ్దాలకు గణపాఠాలుగా కూర్చినకూర్పులున్నూ అనేకంగా మనకు గోచరిస్తూవుంటవి. గాథాసప్తశతివ్యాఖ్యలో ఆ వ్యాఖ్యాత దాదాపు 50శబ్దాలకుపైగా దేశిశబ్దాలని నిరూపించాడు. హేమచంద్రుడు తనదేశీనామమాలలో 4000 దేశిపదా

లకు అర్థాలూ ప్రమాణాలూ ఉదాహరించాడు. గాథాసప్తశతిలో శాతవాహనుడు 300 ప్రాకృతకవులగ్రంథాలల్లోనుండి కవితలను నామనిర్దేశసహితంగా ఏర్చి కూర్చాడు. అభిమానచిహ్నుడు అవంతిసుందరి భట్టగోపాలుడు దేవరాజు ద్రోణాచార్యుడు పాదలిప్తాచార్యులు క్రమదీశ్వరుడు రాహులకుడు సాంబుడు శీలాంకుడు మున్నగువారు దేశీకోశాలను వ్రాసినట్లు ఆయాగ్రంథకర్తలు వుదాహరించినవుదాహరణాలవల్ల తెలుస్తుంది. ధనపాలుని ప్రాకృతలక్ష్యనామమాల ఇంకా లభిస్తూనే వుంది. భామహుడు ప్రాకృతప్రకాశవ్యాఖ్యలో-దాఢాదయో బహుళం—అనే సూత్రం వ్యాఖ్యానిస్తూ అన్నాడు గదా-

(1) తథాపి-న మ్లేచ్ఛభాషాం శిక్షేతే త్యేవమాదిస్మృత్యనుసరణేన హిమవద్వింధ్యాంతరాళ కృష్ణమృగసంచరణాద్యుపలక్షిత ధర్మాధికృతార్యావర్తనివాసివ్యతిరిక్తబర్బరాదిభాషాగతస్య మ్లేచ్ఛితత్వ సమానాధికరణాపశబ్దత్వజ్ఞానా త్తేన భాషణం ప్రతిషిద్ధ్యతే. యుక్తం చ తస్యాశేషతదీయాచరణవత్ పరిహరణీయత్వం, న త్వార్యావర్తనివాసిప్రయుక్తేషు గావ్యాదిషు మ్లేచ్ఛిత ధాత్వర్థానుగమః కశ్చిత్. (తంత్రవార్తికం- పేజి 198.)

శ్లో. ఏషా మపరిమేయత్వా ద్దాఢాదీనాం పదం ప్రతి,
న శక్యా గణనా తేషాం కో వీచీ ర్గణయే త్సుధీః.
యా స్సర్వలోకసామాన్యా స్సంస్కృతానన్వితా గిరః,
అట్టమట్టాప్రభృతయః తా శ్శైచ్చహైవ ప్రదర్శయేత్.
సంస్కృతప్రకృతిత్వేన యే న సిద్ధ్యంతి కేవలం,
తేషాం లక్ష్యేషు శబ్దానాం దాఢాదిత్వం ప్రకల్ప్యతాం.

"ఈ ప్రాకృతశబ్దాలకు అంతు అంటూ లేదుకాబట్టి, దాఢాదులలో ఇవే చేరుతవి- అని ఒక్కొక్కపదంచొప్పున లెక్కపెట్టడం శక్యం కాదు. ఏమంటే-తరంగాలన్నింటినీ లెక్కపెట్టగలబుద్ధిమంతుడున్నాడా ? కనుక ఏ యే శబ్దాలు లోకులందరికిన్ని ప్రయోగంలో సర్వసామాన్యాలుగా ఉన్నవో, ఏవి సంస్కృతంతో పొందికలేకుండా అట్టమట్టా- లాంటిమాటలుగా వున్నవో, వాటినన్నిటినీ

ఈ గణపాఠంలో చేర్చుకోవాలె. మఱిన్నీ ఏమాటలు సంస్కృతమూలాలున్నట్లుగా సిద్ధించవో, వాటికిన్నీ, లక్ష్యాలలో కనిపించే ఇల్లాంటి ఇతరశబ్దాలకున్నూ దాధాదిత్వమే గతిగా కల్పించవలసివుంటుంది"- అని పైమాటలకు తాత్పర్యం.

కాబట్టి దేశాలలో ప్రాకృతులూ సంస్కృతులూ వ్యవహరించేభాష జీవద్దశాస్థిత మవడంచేత, ఆనాటి దేశీశబ్దాలు వందలూ వేలూగాక, కోట్లసంఖ్యగా వుండేవనీ, అనుశాసనికులు వాటికి శాస్త్రీయ సంస్కారం చేయడానికైనా [అంటే వ్యాకరణం ఏర్పఱచి గ్రంథప్రయోగార్హదశ వచ్చిందని నిరూపించడానికైనా] సాధ్యపడనంతటి వైపుల్యం వాటికి ఏర్పడ్డదనీ తెలుస్తుంది. ఇంతటి విపులావస్థతో ప్రజలు వ్యవహారంలోనూ గ్రంథాలలోను వాడుతున్న నాటిప్రాకృతభాషనే సంస్కృతాభిమానులు అపభ్రంశమనీ గ్రామ్యమనీ నానావిధాలపేర్లతో వాడి గ్రంథస్థం చేసినప్పుడూ, నేటి మన వ్యావహారికభాషకు వాఙ్మయజంఘాలురు మొదలయినవార్లు గ్రామ్యాదులగు పేర్లు పెట్టినారంటేనూ నానావిధాల తిరస్కరించి దూషిస్తూవున్నారంటేనూ, అది వక ఆశ్చర్యమా ? ఏమీ ఆశ్చర్యంలోది కాదు. అనూచానమయిన ఆచారముచేత ప్రాప్తమే!

అపభ్రంశం-గ్రామ్యం—అంటే ఏమిటి ?

అపభ్రంశం అనేమాటకున్నూ గ్రామ్యం అనేమాటకున్నూ ఆయాశబ్దాల వ్యుత్పత్తినిబట్టి క్రమంగా- భ్రంశమైనది (అంటే సంస్కారం లేనిది) అనే అర్థమున్నూ, గ్రామవాసులగువారు వాడేది అనే అర్థమున్నూ వున్నది. అయినా ఈ రెండు శబ్దాలున్నూ అశ్లీలార్థంలోనే తరుచు ఉపయోగిస్తూ వుంటారు. శబ్దకల్పద్రుమంలాంటి పెద్దపెద్దనిఘంటువులలోనూ ఈ అర్థాలే వ్రాయబడినవి. కాని అప- అనే వుపసర్గగలప్రతీశబ్దం ముప్పాతికపాళ్ళు అశ్లీలాద్యర్థాలనే వెల్లడిస్తూ వుంటుంది చూడండి:- అపవాదం, అపహాస్యం, అపార్థం, అపరాధం, అపచారం, అపకారం, ఇత్యాదులు.

అపభ్రంశః : (అప+భ్రంస్+ఘఞ్) గ్రామ్యభాషా, అపభాషా, తత్పర్యాయః- అపశబ్దః. అపభ్రంశోఽపశబ్దస్స్యా దితి కోశః, యథా-అత్యారూఢి ర్భవతి మహతా మ ప్యపభ్రంశనిష్ఠా (శాకు).

అపశబ్దః : (అసంస్కృతశబ్దః, కర్మధారయః) అసంస్కృతశబ్దః, అశాస్త్రీయశబ్దః, లౌకికశబ్దః- గ్రామ్యభాషా. యథా-

శ్లో॥ త ఏవ శక్తివైకల్యా త్ప్రమాదాలసతాదిభిః,
అన్యథోచ్చారితా శ్శబ్దా అపశబ్దాః ప్రకీర్తితాః.
ఆభీరాదిగిరః కావ్యే ష్వపభ్రంశతయోదితాః,
శాస్త్రే తు సంస్కృతా దన్య దపభ్రంశ ఇతీరితః. (దండి).

గ్రామ్యమ్ : భండాదివచనం. "హాలికశాకటికప్రధానత్వాత్ గ్రామే భవం గ్రామ్యం- ఇతి భరతః, తత్పర్యాయః అశ్లీలం- ఇత్యమరః, కావ్యస్య దోషవిశేషః, స చ శబ్దగతః అర్థ గతశ్చ. తత్ర శబ్దగతో యథా- (సాహి. దర్ప.)

శ్లో॥ దుశ్శ్రవత్త్రివిధాశ్లీలానుచితార్థప్రయుక్తతాః,
గ్రామ్యాప్రతీత సందిగ్ధ నేయార్థ నిహతార్థతాః.
అస్యోదాహరణం యథా—తత్రైవ—కటిస్తే హరతే మనః,
అత్ర కటిశబ్దో గ్రామ్యః. అర్థగతో యథా-
అపుష్టదుష్క్రరుగ్రామ్యవ్యాహతాశ్లీలకష్టతాః,
ఉదాహరణం యథా- తత్రైవ.
స్వపిహి త్వం సమీపం మే స్వపిమ్యేవాధునా ప్రియ-
అత్రార్థో గ్రామ్యః (శబ్దకల్పద్రుమః).

ఈ శబ్దకల్పద్రుమంలోని అర్థాలను విచారించి చూస్తే- అపభ్రంశంఅన్నా అపశబ్దం అన్నా వ్యాకరణసంస్కారవిహీనమైన వాడుకభాష అనిన్నీ దాన్నే లౌకిక భాష అనీ గ్రామ్యభాష అనీ అంటూవున్నారనిన్నీ నిజం విచారిస్తే వ్యాకరణ సంస్కారం లేకపోయినంతమాత్రంచేత లౌకికభాషకు, లేదా అపభ్రంశాపశబ్దాదు లగు పేర్లతో వ్యవహరించే వాడుకభాషకు గ్రామ్యమనడం అనుచితమనిన్నీ తోస్తు న్నది.

ఏమంటే- ఆ శబ్దకల్పద్రుమమే గ్రామ్యాన్ని నిర్వచిస్తూ - గ్రామ్యదోషం,

శబ్దగతార్థగతభేదాలతో ద్వివిధమనీ, కటిగల్లాదులలాంటివి శబ్దగతగ్రామ్యానికిన్నీ, "నాకు దగ్గరసా పడుకోవే"- అన్నప్పుడు "పడుకొంటున్నాను"- అన్నలాంటి వాక్యాల్లో స్ఫురించే అశ్లీలత్వాదులు గలవాక్యాలు అర్థగ్రామ్యానికిన్నీ ఉదాహరణాలని చెప్పడంచేత, నాటి ప్రాకృతంలో గానీ నేటి వ్యావహారికభాషలోగాని ఉన్నదను కొనే అసంస్కార్యత నిజానికి గ్రామ్యమన్నశీర్షికక్రిందికి రాదనిన్నీ అది అవిచారణచేతా అసూయచేతా ఏర్పడినదే అనిన్నీ చాలాస్పష్టంగానే అవగతమౌతున్నది. ఆచార్యదండి గ్రామ్యదోషాన్ని ఏమని నిర్వచిస్తూ ఉన్నాడో చిత్తగించండి-

శ్లో॥ కన్యే కామయమానం మాం న త్వం కామయసే కథం,
ఇతి గ్రామ్యోఽయమర్థాత్మా వైరస్యాయైవ కల్పతే.
కామం కందర్పచండాలో మయి వామాక్షి నిర్దయః,
త్వయి నిర్మత్సరో దిష్ట్యా ఇత్యగ్రామ్యోర్థో రసావహః,
శబ్దేఽపి గ్రామ్యతాస్త్యేవ సా సభ్యేతర కీర్తనాత్.
యథా యకారాదిపదం రత్యుత్సవనిరూపణే,
పదబంధానువృత్త్యా వా వాక్యార్థత్వేన వా పునః,
దుష్ప్రతీతికరం గ్రామ్యం యథా యా భవతః ప్రియా,
ఖరం ప్రహృత్య విక్రాంతః పురుషో వీర్యవా నితి,
ఏవ మాదీని శంసంతి మార్గయో రుభయో రపి.

(దండి- కావ్యాదర్శము.)

పతంజలిభాష్యమూ - అపభ్రంశదోషవిచారణా

పతంజలి వ్యాకరణమహాభాష్యంలో మొట్టమొదటిదే పస్పశాహ్నికం అనే భాగం. వ్యాకరణ ప్రయోజనాలు సాముదాయికంగా విచారణద్వారా స్పృశించి నందుచేత దానికి అల్లాంటి పేరు వచ్చింది అందులో వ్యాకరణప్రయోజనాలను ఆయన వర్ణిస్తూ ప్రసక్తానుప్రసక్తంగా అపభ్రంశస్వరూపాన్ని కూడా పేర్కొనవలసి వచ్చింది. దీన్ని ఆధారంచేసుకొని తఱచు గ్రాంథికశిరోమణులు తాండవిస్తుంటారు. కనుక పస్పశాహ్నికంలోనుండి సంక్షేపించి కొన్నిభాగాలు ఉదాహరిస్తున్నాను.

1. అథ శబ్దానుశాసనం. అథేత్యయం శబ్దోఽధికారార్థః ప్రయుజ్యతే. శబ్దానుశాసనం నామ శాస్త్ర మధికృతం వేదితవ్యం. కేషాం శబ్దానాం? లౌకికానాం వైదికానాం చ. తత్ర లౌకికా స్తావత్ గౌరశ్వః పురుషో హస్తీ శకుని ర్మృగో బ్రాహ్మణ ఇతి. వైదికాః ఖల్వపి-శన్నో దేవీ రభిష్టయే, ఇషేత్వోర్జేత్వా, అగ్నిమీళే పురోహితం. .... కాని పున శ్శబ్దానుశాసనస్య ప్రయోజనాని? రక్షోహాగమలఘ్వసందేహాః ప్రయోజనం. (1) రక్షా-రక్షార్థం వేదానా మధ్యేయం వ్యాకరణం. లోపాగమవర్ణవికారజ్ఞో హి సమ్యక్ వేదాన్ పరిపాలయిష్యతీతి. (2) ఊహః-ఊహః ఖల్వపి న సర్వైర్లింగై ర్నచ సర్వాభి ర్విభక్తిభిః వేదే మంత్రా నిగదితాః. తే చాఽవశ్యం యజ్ఞగతేన పురుషేణ యథాయథం విపరిణమయితవ్యాః, తా న్నాఽవైయాకరణ శ్శక్నోతి విపరిణమయితుం. తస్మా దధ్యేయం వ్యాకరణం. (3) ఆగమః - ఆగమః ఖల్వపి బ్రాహ్మణేన నిష్కారణో ధర్మ్యః షడంగో వేదోఽధ్యేయో జ్ఞేయ శ్చేతి. ప్రధానం చ షడంగేషు వ్యాకరణం. ప్రధానే కృతో యత్నః ఫలవాన్ భవతి. (4) లఘు-లఘ్వర్థంచ అధ్యేయం వ్యాకరణం: బ్రాహ్మణేనావశ్యం శబ్దా జ్ఞేయా ఇతి. న చాంతరేణ వ్యాకరణం లఘునోపాయేన శబ్దా శ్శక్యా విజ్ఞాతుం. (5) అసందేహః- అసందేహార్థంచాధ్యేయం వ్యాకరణం. యాజ్ఞికాః పఠంతి స్థూలపృషతీ మగ్నివారుణీ మనడ్వాహీ మాలభేతేతి. తస్యాం సందేహః, స్థూలాచాసౌ పృషతీతి స్థూలపృషతీ? స్థూలాని వా పృషంతీతి స్థూలపృషతీతి. తాం నాఽవైయాకరణ స్స్వరతోఽధ్యవస్యతి. యది పూర్వపదప్రకృతిస్వరత్వం తతో బహువ్రీహిః. అథాంతోదాత్తత్వం, తత స్తత్పురుష ఇతి. (పతంజలి వ్యాకరణ భాష్యం-పస్పశాహ్నికం)

దీని తాత్పర్యం ఇదీ :- అథ శబ్దానుశాసనం చేస్తాం. అథ అనేశబ్దం

అధికారార్థం ప్రయోగింపబడుచున్నది. శబ్దానుశాసనం అని శాస్త్ర మధికృత మవు చున్నదని తెలిసికోవాలె. ఏ శబ్దాలకూ? (అనుశాసనం ?) లౌకికాలకున్నూ వైదికాలకున్నూ. అందులో లౌకికాలనగా. గోవూ గుఱ్ఱమూ మనుష్యుడూ ఏనుగూ శకునీ మృగమూ బ్రాహ్మణుడూ (అనేలాంటివి). వైదికాలు కూడా - శన్నోదేవీ. ఇషేత్వోర్జే- అగ్నిమీళే- లాంటివి. .... మఱి ఏమిటివి శబ్దానుశాసనానికి ప్రయోజనాలూ ? రక్షోహాగమలఘ్వసందేహాలు ప్రయోజనం. (1) రక్ష:- వేదాల రక్షణ కోసం వ్యాకరణం చదవతగ్గది. (శబ్దాలలో వుండే) లోపాలను ఆగమాలను వికృతులనూ ఎఱిగినవాడే కాదా చక్కగా వేదాలను పరిపాలింపకలుగుతాడు! (2) ఊహ :- ఊహ కూడా కారణమే. వేదంలో మంత్రాలు అన్నివిభక్తులతోటీ అన్ని లింగాలతోటీని గదితములు కాలేదు. అవి యజ్ఞగతుడైన పురుషుడు. ఆయా సందర్భానుసారంగా విపరిణామం (మార్పు)చేసికోవాలె. వాటిని అవైయాకరణుడు విపరిణామం చేయలేడు. కాబట్టి వ్యాకరణం చదవవలసి వుంటుంది. (3) ఆగమము:- ఆగమం కూడా ప్రయోజనమే. బ్రాహ్మణుడు నిష్కారణంగానే ధర్మమూ షడంగ (సహితమైన) వేదమూ చదవవలె. తెలిసికోవాలె కూడా. (అని ఆగమం వున్నది.) షడంగాలలో వ్యాకరణం ప్రధానమైంది కూడాను. ప్రధానంలో చేసిన యత్నమే ఫలిస్తుంది. (4) లఘువు:-సులభంకోసం కూడా వ్యాకరణం చదవాలి. బ్రాహ్మణుడు తప్పక శబ్దాలు తెలిసికోవాలెగనక. వ్యాకరణం మినహాగా సులభోపాయంగా శబ్దాలు తెలిసికోవడానికి వీలుకాదు గదా! (5) అసందేహం:- సందేహము లేకుండా వుండేటందుకు కూడా వ్యాకరణం చదవాలి. యాజ్ఞికులు పఠించుతూ వుంటారు గదా ! స్థూలపృషతీ అగ్నివారుణీ అయిన అనడ్వాహినీ ఆలంభం చెయ్యాలె- అని. ఆ వాక్యంలో సందేహం కలగవచ్చు. స్థూలమైన పృషతికాబట్టి స్థూలపృషతి అనా ? లేక స్థూలములయిన పృషత్తులు (చుక్కలు) గలది స్థూలపృషతి అనా ? అని. దాన్ని అవైయాకరణుడు స్వరంచాత నిశ్చయింపలేడు. పూర్వపదప్రకృతిస్వరం వుంటే - అప్పుడు బహువ్రీహి అవుతుంది. లేక అంతోదాత్తస్వరం వుంటే అప్పుడు అది తత్పురుషగా అవుతుంది. కాబట్టి ఆ సందేహార్థమై వ్యాకరణం చదవవలసి వుంటుంది.

పతంజలులవారు వ్యాకరణానికి ఇల్లాగా అయిదుప్రయోజనాలను చెప్పినారు- ఆయన అంతటితో తృప్తిపొందలేదు. ఇంకా వ్యాకరణానికి వేదాంగత్వం దృఢపడేందుకోసరమయిన్ని వ్యాకరణప్రయోజనాలు విస్తరించి స్థాపించేకొఱకున్నూ

ఈ క్రింద నుదాహరించే మఱి పదమూడు ప్రయోజనాలను కూడా చెప్పినాడు. అవి ఏమిటంటే-

II. ఇమాని చ భూయ శ్శబ్దానుశాసనస్య ప్రయోజనాని :- (1) తే సురాః. (2) దుష్టశబ్దః. (3) యదధీతం. (4) యస్తు ప్రయుంక్తే. (5) అవిద్వాంసః. (6) విభక్తిం కుర్వంతి. (7) యో వా ఇమాం (8) చత్వారి. (9) ఉతత్వః. (10) సక్తుమివ. (11) సారస్వతీం. (12) దశమ్యాం పుత్రస్య. (13) సుదేవో అసివరుణ.

ఈ చెప్పినవాట్లల్లో (1) తే సురాః అనేదానివల్ల రాక్షసులు పూర్వం హేఽరయః హేఽరయః- అనడానికి బదులు హేఽలయః హేఽలయః అని పరాభవింపబడ్డారు కాబట్టిన్నీ అపశబ్దభాషితంకంటే మించిన మ్లేచ్ఛత్వం మఱోటి లేదు కాబట్టిన్నీ- మ్లేచ్ఛులం అవకుండా వుండేటందుకు వ్యాకరణం చదవాలని చెబుతాడు. (2) వ్యాకరణంచేత సాధువు అని అంగీకరింపబడని శబ్దాలను స్వరతః గానీ, వర్ణతఃగానీ దుష్టంగా ప్రయోగిస్తే ఆశబ్దాలు మిథ్యాప్రయుక్తములు అవడం మూలాన ప్రయోగించేవాడు అభిలషించిన అర్థాన్ని వ్యక్తం చేయకపోవడమే కాకుండా- ఇంద్రశత్రుర్వర్ధస్వ- అన్నచోట అపస్వరప్రయోగం మూలాన వాగ్వజ్రమై యజమానుణ్ణి హింసించినట్లే హింసిస్తుందని - దుష్టశ్శబ్దః - అనేదానిచేత సూచిస్తాడు. (3) యదధీతం - అన్నదానిమూలంగా, చదివింది అర్థతః తెలియబడకుండా వుంటే అది కేవలం కంఠశోషగా పరిణమించి, ఎండుకట్టెను అగ్నికానివస్తువులలో వుంచినప్పటిమల్లే జ్వలింపకుండా వుంటుంది. అధ్యయనం అనర్థకంగా వుండకుండగలందులకై వ్యాకరణం ఆవశ్యకమని చెప్తాడు. (4) నమస్కారానికి ప్రతినమస్కారం చేసేప్పుడు శాస్త్రీయంగా ప్రయోగించవలసిన ప్లుతస్వరం తెలియనివారికి స్త్రీలకుమల్లే నమస్కారం చెయ్యవలసిందని ధర్మశాస్త్రం చెబుతూ వుంది కాబట్టి పురుషత్వం నిలుపుకోడానికిన్నీ ఆడంగిరేకులు అనిపించుకోకుండా వుండడానికిన్నీ వ్యాకరణం ఆవశ్యకం అంటాడు. (5) ప్రయాజలు సవిభక్తికంగా చేయాలె అంటారు. కాబట్టి వ్యాకరణంవినాగా విభక్తిజ్ఞానం కలగదు గనకా, వ్యాకరణం ముఖ్యమని అంటాడు. (6) ఋగాదివాఙ్మయాన్ని పదశః స్వరశః అక్షరశః వివేచించి ప్రయోగిస్తే ఆర్త్విజీనుడవుతాడు. (ఖ్యాతిగల ఋత్విక్కుఽ అవు

తాడు) కాబట్టి ఆర్త్విజీనులం అయ్యేందుకై వ్యాకరణం కావలె అంటాడు. (7) నామాదినాల్గురకాల శబ్దభేదాలను భూతభవిష్యద్వర్తమానకాలాలను నిత్యకార్య రూపాన వుండేశబ్దాలను - ఇత్యాదుల నెఱింగినవాడు శబ్దబ్రహ్మమనే మహాదేవుడు కాబట్టి మహాదేవసామ్యం పొందేటందుకై వ్యాకరణం అవశ్యకమట. (8) సువాస యస్సుభార్య తన్నుతాను ప్రీతిచే భర్తకు వివరించుకొన్నట్లుగా వాక్కు వివరించు కొనేటందుకై వ్యాకరణం ఆవశ్యకం అంటాడు. (9) జల్లెడతో ధాన్యం శుభ్రంచేసి నట్లుగా ధీరులు (వైయాకరణులు) అసాధుశబ్దాలనుండి సాధుశబ్దాలను విడదీస్తూ తన్మూలాన సమానఖ్యాతిసి సాయుజ్యము పొందుతారు. ఇల్లాంటివారివాక్కుల్లో నెలకొనివున్నది గనుక సాధ్వసాధుశబ్ద వివేచనకై వ్యాకరణం చదవాలి. (10) యాజ్ఞికులంటారు;- ఆహితాగ్ని అపశబ్దాన్ని ప్రయోగిస్తే ప్రాయశ్చిత్తీయేష్టిని చెయ్యాలె - అని. కనక ప్రాయశ్చిత్తీయులం కాకుండా ఉండగలందులకు వ్యాకరణం చదవాలి అని సూచిస్తాడు. (11) యాజ్ఞికు లంటారూ- పిల్లడు పుట్టిన పదుకొండోరోజు ఆదిని ఘోషవర్ణవత్తుగా మధ్యన అంతస్థసహితంగా అనర్థ్రప్రతిష్ఠి తంగా త్రిపురుషానూకముగా పేరు పెట్టాలి - అనీ, అది కృదంతంగానే ఉండా లనీ, తద్ధితాంతంగా వుండరాదనీ. వ్యాకరణం వినా ఈకృత్తద్ధితాదులు తెలియవు కదా ! (12) సత్యదేవులమయ్యేటందుకు వ్యాకరణం చదవాలె ననె అంటారు.

ఇందులో 1-2-3-5-6-7-8-9-12-13 ప్రయోజనాలు చాలవరకు(మొదటి 5 ప్రయోజనాలతో సహా) కేవలం వైదికవాఙ్మయంతో సంబంధించినవి. 10-11 ప్రయోజనాలు లౌకిక వైదికాలకు రెంటికీ జోడించడానికి వీలుకలిగించేవి. కాని 11 వది స్పష్టంగానే అపశబ్దోచ్చారణ ప్రాయశ్చిత్తం కేవలం యజ్ఞకాలానికి మాత్రమే సంబంధించినదని రుజువు అవుతూనే వున్నది . 10 వది సుశబ్దాపశబ్ద జ్ఞానాన్ని అర్థవాదమూలంగా స్తుతినిందాపరంగా సూచించేది కాబట్టి ఒక్క లౌకిక భాషకు చెందినదే కాదని తెలుస్తూనే వుంది. పాణినిమహర్షి వ్యాకరణం లౌకిక సంస్కృతానికి గదా ! మఱి భాష్యంలో ఇన్ని వైదికప్రయోజనాలు ఏకరువు పెట్టడం ఎందుకూ అంటే పాణినీయ వ్యాకరణానికి వేదాంగత్వం రూపించేందు కున్నూ, తత్రాపి తక్కినవేదాంగాలయిన శిక్షానిరుక్తచ్ఛందో జ్యోతిషకల్పాల కంటె వ్యాకరణానికే ప్రాధాన్యం కూర్చేందుకున్నూ అని స్పష్టం అవుతుంది.

పతంజలిచెప్పిన వ్యాకరణప్రయోజనాలు మొత్తం పద్దెనిమిదింటిలోనూ

ఒక్కటితప్ప (అంటే 4 గోది, యస్తు ప్రయుంక్తే- అనేది తప్ప) తక్కినవన్నీ మనకిచ్చట అప్రస్తుతాలయినా సంగ్రహంగా చూపాలిసి వచ్చింది. కనుక వదిలి పోయినదాన్ని ఇప్పుడు చూడాలె. అదే మన యీ అపభ్రంశవాదానికి మూలంగా ఉన్నది. పతంజలి అన్నాడు-

III.శ్లో॥ యస్తు ప్రయుంక్తే కుశలో విశేషే
శబ్దా న్యథావ ద్వ్యవహారకాలే,
సోఽనంత మాప్నోతి జయం పరత్ర
వాగ్యోగవి ద్దుష్యతి చాఽపశబ్దైః.

కః ? వాగ్యోగవిదేవ. కుత ఏతత్ ? యోహి శబ్దాన్ జానాతి అపశబ్దా నప్యసౌ జానాతి. యథైవ హి శబ్దజ్ఞానే ధర్మః ఏవ మపశబ్దజ్ఞానేఽధర్మః. అథవా భూయా నధర్మః ప్రాప్నోతి. భూయాంసోఽపశబ్దాః అల్పీయాంస శ్శబ్దాః. ఏకైకస్య హి శబ్దస్య బహవోఽపభ్రంశాః. తద్యథా- గౌరిత్యస్య శబ్దస్య గావీ గోణీ గోతా గోపోతలి కేత్యేవమాదయో బహవోఽపభ్రంశాః. అథ యోఽవాగ్యోగవిత్ ? అజ్ఞానం తస్య శరణం. విషమ ఉపన్యాసః. నాత్యంతాయాజ్ఞానం తస్య శరణం భవతు మర్హతి- యోహ్యజాన న్వై బ్రాహ్మణం హన్యా త్సురాం వా పిబే త్సోఽపి మన్యే పతిత స్స్యాత్. ఏవం తర్హి - సోఽనంత మాప్నోతి జయం పరత్ర (అ) వాగ్యోగవి ద్దుష్యతి చాఽప శబ్దైః. కః ? అవాగ్యోగవిదేవ. అథ యో వాగ్యోగవిత్ ? విజ్ఞానం తస్య శరణం. క్వ పునరిదం పఠితం ? భ్రాజానామ శ్లోకాః. కిం చ భో శ్శ్లోకా అపి ప్రమాణం భవతు మర్హంతి ? కించాతః ? యది ప్రమాణం, అయమపి ప్రమాణం భవతు మర్హతి.

శ్లో॥ య దుదుంబరవర్ణానాం ఘటీనాం మండలం మహత్,
పీతం న గమయే త్స్వర్గం కిం తత్క్రతుగతం నయేత్ ?- ఇతి.
(పతంజలి వ్యాకరణభాష్యం-పస్పశం)[1]

దీనిఅర్థం ఇది - నేర్పరిఅయినవా డెవడు లోకంలో వ్యవహరించే సమయంలో ఆ యా శబ్దాలను వైశిష్ట్యం గుర్తెరిగి యథావత్తుగా ప్రయోగిస్తాడో, వాడు [ఈలోకంలోనే కాకుండా] పరత్ర - అంటే పరలోకంలోనూ అనంతంగా జయాన్ని పొందుతాడు. వాగ్యోగవేత్త అపశబ్దప్రయోగంచాత దోషాన్ని పొందుతాడు. (కనక పరసాధనంగా వ్యవహారకాలంలో యథావత్తుగా ఆ యా విశేషాల నెరిగి శబ్దాలు ప్రయోగించేందుకై వ్యాకరణం చదవాలి - అని తాత్పర్యం) ఎవడు (జయం) పొందుతాడు ? వాగ్యోగవేత్తే ! ఎందువల్ల ఇదీ ? ఎవడైతే సుశబ్దాలు తెలిసికొంటాడో వాడే అపశబ్దాలను కూడా తెలుసుకుంటాడు. సుశబ్దజ్ఞానమందు ధర్మలాభం కల్గినట్లే అపశబ్దజ్ఞానంలో అధర్మప్రాప్తికూడా వుంది. (తప్పదు.) అథవా చాలా అధర్మమే వస్తుందనవాలె. (ఏమంటే) అపశబ్దాలు చాలానూ సుశబ్దాలు కొద్దిన్నీ. ఒక్కొక్క శబ్దానికి గూడా అనేకంగా అపశబ్దాలు. ఎల్లాగంటే- గౌః అనేశబ్దానికీ, గావీ, గోణీ, గోతా, గోపోతలికా - అని ఇలాగంటివి అనేకం అపభ్రంశాలు. మఱి అల్లాగైతే వాగ్యోగవేత్త కానివా డేమిటి ? అజ్ఞానమే వాడికి దిక్కు. వికటంగా వుంది వాగ్ధోరణి ! పూర్తిగా అజ్ఞానమే వాడికి శరణం కావడానికి వీలులేదు. (ఏమంటే) అజ్ఞానిఅయే బ్రాహ్మణున్ని చంపుతాడు. లేదా సురాపానం చేస్తాడు(అని అనుకోండి.)వాడు కూడా పతితుడవుతాడు అనుకుంటాను. ఇల్లాగయితే- వాడే పరత్ర అనంతంగా జయం పొందుతాడు. ఎవడు ? వాగ్యోగవిదుడు కానివాడే. మఱి వాగ్యోగవిదుడో ? విజ్ఞానం వాడికి దిక్కు అవుతుంది. ఇది ఎక్కడ చెప్పబడివుంది ? భ్రాజలనే శ్లోకాలు. మఱీ - అయ్యా ! శ్లోకాలు కూడా ప్రమాణమేనా ? కాక మఱేం ? (శ్లోకం కూడా) ప్రమాణం అయ్యేట్టుంటే

---

1 ముచ్చటైన సంస్కృతం మాట్లాడేంతిలబ్జులతో ఉండేది నేర్చుకోదలిస్తే అల్లాంటి వారికి పతంజలి భాష్యం తరగని కాణాచి. ఇందులో ఉదాహరించిన భాష్యం పంక్తులు ప్రశ్నోత్తరరూపంగా ఉంటాయి. కాబట్టి చదువరులు ఆ భావం మఱచిపోకుండా విషయం గమనించాలని ప్రార్థన చేస్తాను. భాష్యపంక్తులను కావలసిన చోట్లనే వుదాహరిస్తున్నాను. కనుక క్రమభంగానికి మన్నించండి.

మఱి ఇది కూడా ప్రమాణం కావలసివుంటుంది. ఏదీ - అంటే - "(యదుదుంబర) మేడిపండు రంగుగల చాలాకుండలు (మద్యం) త్రాగినా, స్వర్గాన్ని పొందించ లేదు గదా. మఱి యజ్ఞగతమైన యీ స్వల్పం పొందిస్తుందా ?" అని-ఇందులో పతంజలివారిభావం అపభ్రంశం అన్నదాన్లో - స్పష్టమైంది. పతంజలిమహర్షి మహాభాష్యంలోని మఱికొన్ని భాగాలను కూడా చదువరులు చిత్తగించాలి.

IV. శబ్దానుశాసన మిదానీం కర్తవ్యం, కిం శబ్దోపదేశః కర్తవ్యః, ఆహోస్విదపశబ్దోపదేశః, ఆ హోస్వి దుభయోపదేశః ? అన్యతరోపదేశేన కృతం స్యాత్. తద్యథా భక్ష్యనియమే నాభక్ష్యప్రతిషేధో గమ్యతే .... అభక్ష్యప్రతిషేధేన వా భక్ష్యనియమః .... ఏవమిహా పి యదితావచ్ఛబ్దోపదేశః క్రియతే గౌరిత్యేతస్మిన్నుపదిష్టే గమ్యతే ఏతద్గావ్యాదయోఽపశబ్దా ఇతి. అథాప్యపశబ్దోపదేశః- గావ్యాదిషూపదిష్టేషు ఏతద్గౌరిత్యేష శబ్ద ఇతి. కిం పునరత్ర జ్యాయః లఘుత్వాచ్ఛబ్దోపదేశః. లఘీయాన్ శబ్దోపదేశః, గరీయా దపశబ్దోపదేశః. ఏకైకస్య బహవోఽపభ్రంశాః, తద్యథా గావీ గోణీ గోతా గోపోతలికే త్యేవమాదయః .... అథైతస్మిన్ శబ్దోపదేశే కిం శబ్దానాం ప్రతిపదపాఠః కర్తవ్యః? .... అస్త్యప్రయుక్తః, సంతి వై శబ్దా అప్రయుక్తాః, తద్యథా—ఊష తేర చక్ర పేచ ఇతి. కిమతః ? యత్సంత్యప్రయుక్తాః ప్రయోగాద్ధి భవాన్ శబ్దానాం సాధుత్వ మధ్యవస్యతి. య ఇదానీ మప్రయుక్తానామో సాధవస్స్యుః, ఇదం విప్రతిషిద్ధం— యదుచ్యతే సంతి వై శబ్దా అప్రయుక్తా ఇతి యది సంతి నాప్రయుక్తాః అథాప్రయుక్తా న సంతి సంతి చాప్రయుక్తా శ్చేతి విప్రతిషిద్ధం. ప్రయుంజాన ఏవ ఖలు భవా నాహ సంతి శబ్దా అప్రయుక్తా ఇతి. .... న బ్రూమోఽ స్మాభిరప్రయుక్తా ఇతి. కథం తర్హి ? లోకే అప్రయుక్తా ఇతి. నను భవానప్యభ్యంతరో లోకే ? అభ్యంతరోఽహం లోకే న త్వహం లోకః........ అప్రయోగః ఖల్వపి ఏషాం

న్యాయః. కుతః ? ప్రయోగాన్యత్వాత్ - తేరేత్యస్యార్థే క్వ యూయం తీర్ణవంతః, చక్రేత్యస్యార్థే క్వ యూయం కృతవంతః, పేచేత్యస్యార్థే క్వ యూయం పక్వవంతః .... సర్వే ఖల్వపి ఏతే శబ్దా దేశాంతరేషు ప్రయుజ్యంతే న చైవోపలబ్ధాః. ఉపలబ్ధౌ యత్నః క్రియతాం. మహాన్ శబ్దస్య ప్రయోగవిషయః సప్తద్వీపా వసుమతీ (త్యాది)....... ఏతస్మింశ్చాతిమహతి శబ్దస్య ప్రయోగ విషయే తే తే శబ్దాస్తత్ర తత్ర నియతవిషయా దృశ్యంతే- శవతి ర్గతికర్మా కాంభోజేష్వేవ భాషితో భవతి. వికార ఏన మార్యా భాషంతే శవ ఇతి. హమ్మతి స్సురాష్ట్రేషు రంహతిః ప్రాచ్యమగ ధేషు గమిమేవ త్వార్యాః ప్రయుంజతే. దాతి ర్లవనార్థే ప్రాచ్యేషు దాత్ర ముదీచ్యేషు. యే చాప్యేతే భవతోఽప్రయుక్తా అభిమతాః శబ్దా స్తేషా మపి ప్రయోగో దృశ్యతే. క్వ ? వేదే. తద్యథా సప్తాస్యేరేవతీరేవదూష. (ఇత్యాది.—పస్పశం)

దీనితాత్పర్యం ఇదీ :- ఇక శబ్దానుశాసనం చెయ్యాలె. (కాబట్టి) సుశబ్దోప దేశం చెయ్యాలెనా ! లేక అపశబ్దోపదేశం చెయ్యాలెనా ? లేక ఉభయోపదేశం చెయ్యాలెనా ? ఏదో ఒక ఉపదేశంతో గతం అవుతుంది. ఎల్లాగా అంటే - భక్ష్య పదార్థములను నియమించడం చేత అభక్ష్య ప్రతిషేధం తోస్తుంది. .... అభక్ష్య ప్రతిషేధంచేత గానీ భక్ష్య నియమం ఏర్పడుతుంది..... ఇల్లాగే ఇక్కడ కూడా శబ్దోపదేశం చేస్తే-గౌః అనేదాన్ని ఉపదేశిస్తే తక్కిన యీ గావ్యాదులు అపశబ్దాలు అనీ, లేక అపశబ్దోపదేశం చేస్తే - గావ్యాదులు ఉపదేశిస్తే ఈ గౌః ఇత్యాదులు సుశబ్దాలు అనీ (ఏర్పడుతుంది). ఏది ఇందులో మేలు ? లఘువుకాబట్టి శబ్దోప దేశమే. శబ్దోపదేశము లఘువు. అపశబ్దోపదేశం గురువు. (భారమన్నమాట) ఒక్కొక్కశబ్దానికీ అనేకఅపభ్రంశాలు. గావీ గోణీ లాంటివి. .... తర్వాత మఱి శబ్దోపదేశమే చేస్తే శబ్దాలకు ఒక్కొక్కటి పేర్కొని చెయ్యాలెనా ? (కూడదు. ఇది దారి కాదంటారు) .... అప్రయుక్తమైన శబ్దరాశి (అనంతంగా) వుంది. ఊష తేర చక్ర పేచ - అని ఇల్లాగా. (ఉంటే ఏమి ?) ఏమిటి దీని వల్ల ? అప్రయుక్తాలు ఉంటే - ప్రయోగాన్నిబట్టి కదా నీవు శబ్దాలకు సాధుత్వం

వస్తుందంటున్నావూ ? నేడు అప్రయుక్తాలుగా ఉన్నవి సాధువులు కాకుండాపోతవి. ఇది విరుద్ధం ! ఏమనంటే - శబ్దాలు ఉన్నవి అప్రయుక్తాలు అనడం. ఉన్నవా ? అప్రయుక్తాలు కావు. అప్రయుక్తాలా ? లేవు. కనక ఉన్నవనీ అప్రయుక్తాలనీ అనడం విరుద్ధం. (ఒకవేళ) ప్రయోగిస్తునే నీవంటున్నావు - ఉన్నవి శబ్దాలు అప్రయుక్తాలు అని. .... మాచేత అప్రయుక్తాలని మేము అనడం లేదు. లోకంలో అప్రయుక్తాలని (అంటున్నాం). మఱి నీవున్నలోకంలో వాడివే కాదా ? నేను లోకంలో వాడినే ! కాని లోకమంతా నేనే కాదు .... అప్రయోగం కూడా ఏటికి న్యాయమే ! ఎందువలనా ? బదులుమాటలు ఉన్నవి కాబట్టి (ప్రయోగాన్యాలు) తేరే - అనే అర్థంలో క్వ యూయం తీర్ణవంతః - అనీ, చక్రే - అనే అర్థంలో క్వ యూయం కృతవంతః- అనీ, పేచ - అనే అర్థంలో క్వ యూయం పక్వవంతః - అని. .... ఈ శబ్దాలన్నీ దేశాంతరాలలో ప్రయోగింపబడుతున్నాయి. లభించడంమాత్రం లేదు. లభించేటందుకు యత్నం చెయ్యండి. శబ్దాలకు ప్రయోగాధారంగావుండే దేశం చాలా వుంది. ఏడుదీవుల భూమండలం (ఇత్యాది) .... ఇంతటి విపులంగావున్న ప్రయోగవిషయంలో ఆయాశబ్దాలు ఆయా అర్థాలలో ఆయా దేశాలలో నియతాలై వున్నవి. శవధాతువు గమనార్థంలో కాంభోజదేశాల్లోనే వుంది. దీన్ని ఆర్యులు వికారార్థంలో వాడుతున్నారు శవం - అని. హమ్మధాతువు ఆ అర్థంలోనే సురాష్ట్రదేశాల్లోనూ రంహధాతువు ప్రాచ్యదేశాల్లో మగధదేశాలల్లోనూ వుంది. ఆర్యులు గమ్‌ధాతువునే వాడుతున్నారు. దాధాతువు లవనార్థంలో (కోయడం - అనేఅర్థంలో) ప్రాచ్యుల్లోను, దాత్రమని ఉదీచ్యుల్లోనూ వుంది. మఱిన్నీ అప్రయుక్తాలుగా మీచెప్పిన ఊష తేరాదులకున్నూ ప్రయోగం కనిపిస్తున్నది. ఎక్కడ ? వేదంలో. ఎల్లాగా అంటే - సప్తాస్యే రేవతి (ఇత్యాదివాక్యాలలో) - (పస్పశం.)

V. కిం పున శ్శబ్దస్య జ్ఞానే ధర్మః ఆహోస్విత్ ప్రయోగే ? కశ్చాత్ర విశేషః ? జ్ఞానే ధర్మ ఇతి చే త్తథాఽధర్మః, జ్ఞానే ధర్మ ఇతి చే త్తథాధర్మోఽపి ప్రాప్నోతి. యో హి శబ్దాన్ జానాతి అపశబ్దానప్యసౌ జానాతి (ఇత్యాది) .... ఆచారే నియమ ఇతి. ఆచారే పునా ఋషి ర్నియమం వేదయతే — తే సురాః .... ఇతి. అస్తు తర్హి ప్రయోగే. ప్రయోగే సర్వలోకస్య. యది ప్రయోగే ధర్మ

స్సర్వో లోకోభ్యుదయేన యుజ్యేత. కశ్చేదానీం భవతో మత్సరః? న ఖలు కశ్చి న్మత్సరః. ప్రయత్నానర్థక్యం తు భవతి.... నను చ యే కృతప్రయత్నా స్తే సాధీయ శ్శబ్దాన్ ప్రయోక్ష్యంతే.... వ్యతిరేకోఽపిహి దృశ్యంతే—కృతప్రయత్నాశ్చ అప్రవీణాః అకృత ప్రయత్నాశ్చ ప్రవీణాః. తత్ర ఫలవ్యతిరేకోపి స్యాత్. ఏవం తర్హి నాఽపి జ్ఞాన ఏవ నాఽపి ప్రయోగ ఏవ ధర్మః. కిం తర్హి-శాస్త్రపూర్వకే శబ్దప్రయోగేఽభ్యుదయ స్తత్తుల్యం వేదశబ్దేన. (పస్పశం)

ఈ పంక్తులభావం - ఇదీ ! - మఱి ఏమిటి శబ్దజ్ఞానంలో ధర్మముందా ? లేక శబ్దప్రయోగంలోనా ? ఏమిటి ఇందులో (ఈప్రశ్నలో) తేడా ? జ్ఞానంలో ధర్మం వుందంటే అధర్మం కూడా వున్నది. శబ్దజ్ఞానంవల్ల ధర్మం ఎల్లా కలుగుతున్నదో అధర్మం కూడా అల్లాగే కలుగుతుంది. ఎవడు సుశబ్దాలు తెలిసికొంటాడో వాడే అపశబ్దాలు కూడా తెలిసికొంటాడు (ఇత్యాది) .... ఆచారంలో నియమం - అనేది. ఆచారంలో మఱి మహర్షి నియమం బోధిస్తున్నాడు - తే సురాః అనేదాని వలన .... అల్లాగుంటే ప్రయోగంలోనే అంటాము. ప్రయోగంలోనే అంటే - అందరికీ వస్తుంది. అంటే - ప్రయోగంలోనే ధర్మం - అనేట్టయితే సర్వలోకం అభ్యుదయంతో కూర్చబడుతుంది. ఇప్పుడు మఱి నీ మత్సరం ఏమిటి ? మత్సరం ఏమీ లేదు. ప్రయత్నానికి (వ్యాకరణావశ్యకత్వం రూపించే ప్రయత్నానికి) వ్యర్థత్వం కలుగుతుంది....పోనీ ప్రయత్నం చేసినవారే మంచి శబ్దాలను ప్రయోగిస్తారు .... వ్యతిరేకఫలం కూడా కనిపిస్తూ వుంది. ప్రయత్నం చేసినవారు (సుశబ్దప్రయోగవిషయంలో) అప్రవీణులుగా కావడమూ, ప్రయత్నము చేయనివారు ప్రవీణులు కావడమూ కనుక అందులో వ్యతిరేకఫలం కూడా రావచ్చు. అలాగయితే- కేవలం జ్ఞానంలోనూ ధర్మం లేదు. కేవలం ప్రయోగంలోనూ ధర్మం లేదు. మఱి ? శాస్త్రపూర్వకమైనశబ్దప్రయోగంలోనే అభ్యుదయం వుంది. కాబట్టి వేదంతో వ్యాకరణం తుల్యం - అనిభావం. (పస్పశం)

VI. యదప్యుచ్యతే ఆచారే నియమ ఇతి. యాజ్ఞే కర్మణి స నియమః ఏవం హి శ్రూయతే-యర్వాణస్తర్వాణో నామ ఋషయః....తే తత్ర

భవంతో యద్వాన స్తద్వాన ఇతిప్రయోక్తవ్యే యర్వాణ స్తర్వాణ ఇతి ప్రయుంజతే. యాజ్ఞేకర్మణి పున ర్నాఽపభాషంతే. తైః పున రసురైః యాజ్ఞేకర్మ ణ్యపభాషితం తతస్తే పరాభూతాః .... అనుకరణం హి శిష్టస్య సాధు భవతి. అశిష్టాప్రతిషిద్ధస్య వా నైవ తద్దోషాయ వా నాభ్యుదయాయ. యథా లౌకికవైదికేషు. య ఏవ మసౌ దదాతి .... అనుకుర్వన్ దద్యాచ్చ యజేత చ సోప్యభ్యు దయేన యుజ్యతే. అశిష్టాప్రతిషిద్ధం యథా, య ఏవమసౌ హిక్కతి....తస్యానుకుర్వన్ హిక్కేచ్ఛ....నైవ తద్దోషాయ స్యా న్నాభ్యుదయాయ. యస్తు ఖల్వేవమసౌ బ్రాహ్మణం హంతి. తస్యానుకుర్వన్ బ్రాహ్మణం హన్యాత్ .... సోపి మన్యే పతిత స్స్యాత్. విషమ ఉపన్యాసః యశ్చైవం హంతి యశ్చానుహంతి ఉభౌ తౌ హతః ... యస్తు ఖల్వేవమసౌ బ్రాహ్మణం హంతి.... తస్య అనుకుర్వన్ .... కదళీస్తంభం ఛింద్యాత్ .... న స మన్యే పతిత స్స్యాత్. ఏవ మిహాపి య ఏవ మసావపశబ్దం ప్రయుంక్తే ఇతి తస్యానుకుర్వ న్నపశబ్దం ప్రయుంజీత సోప్యపశబ్దభాక్ స్యాత్ ? అయం త్వన్యోపశబ్దపదార్థకశ్శబ్దో యదర్థ ఉపదేశః కర్తవ్యః నచ అపశబ్దపదార్థక శ్శబ్దోఽపశబ్దో భవతి. అవశ్యం చ ఏతదేవం విజ్ఞేయం–యోహి మన్యతే అపశబ్దపదార్థక శ్శబ్దోఽ పశబ్దో భవతి ఇతి. అపశబ్ద ఇత్యేవ తస్యాపశబ్దస్స్యాత్. నచైషోఽపశబ్దః. (పస్పశం)

దీని అర్థం ఇదీ :- ఆచారంలో నియమం అన్నమాటవుందే అది యజ్ఞకర్మ లోనే ఆ నియమం. ఇల్లాగని వింటాము. యర్వాణుడనీ తర్వాణుడనీ ఋషులు ... ఆ పూజ్యులు యద్వానః- తద్వానః అని ప్రయోగించవలసి వుంటే యర్వాణః- తర్వాణః అని ప్రయోగిస్తారు. కాని యజ్ఞకర్మలోమాత్రం అపభాషించరు. మరి ఆ రాక్షసులంటేనో యజ్ఞకర్మలో అపభాషించారు. అంచేతే వారు పరాభవింప బడ్డారు. .... శిష్టానుకరణం సాధువే అవుతుంది శిష్టానుకరణం కాకుండా

ప్రతిషిద్ధం కాకుండా వుండేది దోషాన్నిగానీ అభ్యుదయాన్నిగానీ చెయ్యలేదు లౌకిక వైదికాలల్లోలాగే. ఇల్లా ఇతనిస్తాడూ....... అని అనుకరిస్తూ ఇచ్చినా యజించినా వాడుకూడా అభ్యుదయం పొందుతా డనుకొంటాను. అశిష్టాప్రతిషిద్ధం ఎలాగంటే- ఇల్లా ఇతడు వెక్కుతాడు .... అని అతన్ని అనుకరిస్తూ వెక్కినా .... అది దోషంకోసం కాదు, అభ్యుదయంకోసమూ కాదు. ఎవడైతే ఇల్లా బ్రాహ్మణ్ణి చంపాడు .... అని అతన్ని అనుకరిస్తూ బ్రాహ్మణ్ణి చంపుతాడో, వాడు కూడా పతితుడే అవుతాడనుకొంటాను. ఉపన్యాసం (వాగ్ధోరణి) వికటంగా వుంది. ఎవడు చంపుతాడో, ఎవడు వాణ్ణి అనుకరించి చంపుతాడో వారిద్దరూ హతులే అవుతారు .... ఎవడైతే పేడు ఇల్లా బ్రాహ్మణ్ణి చంపుతాడు .... అని అతన్ని అనుకరిస్తూ .... అరటిబోదె నరుకుతాడో .... వాడు పండితుడుకాడని తలుస్తాను. ఇల్లాగే ఇక్కడకూడా ఎవడేనా- ఇల్లా అపశబ్దం ప్రయోగిస్తాడంటూ వాణ్ణి అనుకరిస్తూ అపశబ్దాన్ని ప్రయోగిస్తే వాడుకూడా అపశబ్దభాజనుడు అవుతాడా ? ఎందునిమిత్తం ఈ ఉపదేశం చెయ్యాలిసి వచ్చిందో, ఆ అపశబ్దపదార్థకమైనశబ్దం వేఱే కాదా ! అపశబ్దపదార్థకశబ్దం అపశబ్దం అంటూ కాజాలదు. తప్పకుండా ఇల్లా జ్ఞాపకం వుంచుకోవాలె - (ఏమంటే) అపశబ్దపదార్థకమైనశబ్దం అపశబ్దం అవుతుందీ అనుకొనేవాడుంటే- అపశబ్దం అనే ఆమాటే వాడికి అపశబ్దం కావాలె గాని అపశబ్దము అది ఎంతమాత్రం కాదు- అని. (పస్పశం)

ఇప్పటికే చాలాగ్రంథం వుదాహరించాను. ఇప్పుడు ఒకమారు సింహావలోకనం మనం చెయ్యాలె. మహాభాష్యంలోనుండి ఆరుఖండాలుగా గ్రంథం వుద్ధరించాను కదా ! అందులో మొదటిదీ రెండోదీ మూడోదీ కూడా పతంజలులవారు వ్యాకరణప్రయోజనాలని వివరించినవాటిని తెలుపుతూ వున్నవి. వాటిని పరిశీలిస్తే 99 పాళ్ళు సంస్కృతవ్యాకరణం అనేది [తాను లౌకికవైదికాలకు ఉభయానికీ చెందేదిగా నిర్దేశించినా,] వేదాంగంగానూ, వేదరక్షణార్థముగానూ, వైదికప్రచార వ్యవస్థ చేశేదిగానూ వున్నట్టు నిరూపించడమే పతంజలివారికి ముఖ్యోద్దేశమైనట్టు స్పష్టపడుతున్నది. ఆయన నాడు లోకవ్యవహారంలో ఒక్కొక్క-శబ్దానికి అనేక అపభ్రంశా లున్నవని చెప్పడంవల్లా రుజువు చేయడం వల్లానూ ఆయనదృష్టిలో- అపభ్రంశత్వం అనేది- నేడు గ్రామ్యం అనిచెప్పే అపభ్రంశత్వం [అశ్లీలార్థకం] లాంటిది కాదనీ, అపశబ్దరూపంగామాత్రం వుండేదనీ వ్యక్తపడుతున్నది. ఫలానాది సుశబ్దమా ? లేక అపశబ్దమా ?- అంటే, లోకంలోని శిష్టజనులు మున్నగువారి

గ్రంథప్రయోగాలనూ, వ్యావహారిక ప్రయోగాలనూ బట్టే అది నిర్ణయించవలసి వుంటుందనే విషయం నాలుగో ఉదాహరణం తెలపడమే కాకుండా, సర్వదేశాల వారీ, సర్వవిధాలవారీభాష శిష్టంగా వుంటే దానికి అనుశాసనం చెయ్యడమనేది వైయాకరణుల ధర్మమనికూడా రుజువుపరుస్తూ - గ్రాంథికులయినవారు ఏక దేశంతో అపశబ్దంగా కొట్టివేయరాదనీ, లోకంవాడుకలో ఆధారం వుందేమో వెదకి వెదకి కూర్చవలసి వుంటుందనీ స్పష్టంగా చెబుతూనే వున్నది. అయిదోది ఏక శ్శబ్దః సమ్యక్ప్రయుక్త స్స్వర్గేలోకే కామదుగ్భవతి- అనుదాన్ని చర్చిస్తూ సుశబ్ద జ్ఞానంలో ధర్మమా ? ప్రయోగంలో ధర్మమా ? అనే అంశాన్ని చక్కగా విచారణ చేసిచేసి శాస్త్రపూర్వకమైన శబ్దప్రయోగంలోనే ధర్మమని నిశ్చయిస్తూ, తన వ్యాకరణం అందుకొఱకే ఆరంభమైనట్లు చెప్పకుండానే చెప్పుచున్నది. ఆరోది శాస్త్రపూర్వమైనశబ్దప్రయోగం- అనే ఆవిషయాన్నిగురించిన ఆచారనియమాన్ని చర్చిస్తూ యర్వాణ తర్వాణులకథ నుదాహరించి యజ్ఞకాలంలో మాత్రమే అపశబ్ద ప్రయోగజనితమైన ప్రత్యవాయమనీ, తక్కినకాలాల్లో వారు కూడా వ్యావహారికంగా అపశబ్దాలు వాడేవారనీ చెబుతున్నది. ఇంకా - నాటకాలూ, లోకవృత్తాన్ని చెప్పేకథలూ కావ్యాలూ నవలలూ. మొదలయిన అనుకరణప్రధానమైన వాఙ్మయంలో అపశబ్ద మనేది దోషంకాకుండా వుండడమే కాక గుణమనికూడా వ్యక్తం చేస్తూనే వున్నది. కాబట్టి శిష్టవ్యవహారంలో వుండే శబ్దజాతం ప్రమాణమైనదే అనీ, వారి వ్యవహారం లోకవ్యవహార కౌశల్యంపైని ఆధారపడుతూ వుంటున్నదనీ, దానికి గ్రంథప్రయోగార్హత వుందనీ, ప్రత్యవాయం అనేది సర్వకాలసర్వావస్థలయందూ ప్రజల వెన్నంటేదికాక, క్వాచిత్కంగా యజ్ఞగతమైందనీ, కాబట్టే ఆనాటి వ్యావహారికభాష అయిన ప్రాకృతం గ్రామ్యం కాదనీ, దానితోనే మహామహులు అనేకులు గ్రంథాలు వ్రాసీ వ్యాకరణాలు ఏర్పరచీ అభ్యుదయం చేకూర్చారనీ, అట్టిలక్షణాలు కలదేకాబట్టి నేటిమన వ్యావహారికభాష కూడా నిస్సందిగ్ధంగా గ్రంథప్రయోగార్హదశను కలిగిఉన్నదనీ, శాస్త్రానుగమరీతి ఇల్లా వున్నా, కాదనేవారికి, పతంజలి అన్నట్లు (అపశబ్ద ఇత్యేవ తస్యాపశబ్ద స్స్యాత్) వారి గ్రామ్యభాష అన్నమాటే గ్రామ్యం అవుతున్నదనీ నిరూపితమవుతూ ఉన్నది. ఈ చర్చవల్ల వ్యావహారిక భాషను గ్రామ్యంగా నిర్దేశించి పతంజలే గ్రామ్యం అన్నాడూ ! - అనే తాండవ రాయలవాదం తల్లక్రిందువాదం- అని తేలుతూ వుంది.

పతంజలి శబ్దానుశాసనమూ-భట్టకుమారిలుని మతమూ.

ఈ చర్చకు ఇంతతో స్వస్తి చెప్పడానికి ముందు మరో సందర్భం స్పష్ట పరచవలసి వున్నది. పతంజలి పాణినీయవ్యాకరణానికి ఇంతసంరంభంతో వేదాంగ వ్యాకరణత్వం నిరూపించడానికి పూనుకొన్నా, మీమాంసకులు ఈ వాదాన్ని ఏమీ అంగీకరించలేదు. మీమాంసకులగు పండితులలో కుమారిలభట్టు అగ్రేసరుడు. ఆయన తంత్రవార్తికం అనే గ్రంథంలో ఈ పతంజలి వ్యాకరణప్రయోజనాలుగా చెప్పిన పద్దెనిమిదికారణాలూ ఖండించివేశాడు మొగమాటం లేకుండానే. ఆయన గ్రంథంలోనుంచి, స్థాలీపులాక న్యాయంగా ఒకటిరెండుదాహరణాలిస్తాను.

I. శ్లో. ఏవం చాఽవేదమూలత్వా న్న ధర్మనియమార్థతా,
యుక్తా శబ్దస్మృతే ర్వక్తుం న చాస్యా శ్శాస్త్రతా స్వయమ్.
నహి వ్యాకరణాదీనాం వేదత్వేన స్వతంత్రతా,
పురుషాధీనవృత్తే శ్చ సాపేక్షస్యాప్రమాణతా....

ప్రాయేణ మనుగౌతమవసిష్ఠాదిప్రణీతాః సమానేష్వర్థేషు ధర్మ సంహతా వర్తంతే, తేనాఽవిగానా త్తాభ్యఏవ శ్రుతయః స్వనుమానాః నచ వ్యాకరణస్య తాభి స్సమానార్థత్వం.

శ్లో. పరస్పరేణ చాచార్యా విగీతవచనాస్థితాః,
సూత్రవార్తికభాష్యేషు కిం తత్రాధ్యవసీయతాం ।
న తావ త్సూత్రకారేణ కించి దుక్తం ప్రయోజనం,
కథంచై తావతి గ్రంథే స్యా త్ప్రయోజనవిస్మృతిః.

యేష్వపి తద్గ్రంథేషు విస్పష్టా న్యాదితఏవారభ్య ప్రయోజనాని జ్ఞాయంతే. న చైషాం శ్రవణ గ్రహణధారణేషు మహాన్ ఖేదః, తేష్వపి జిజ్ఞాసూత్సాహార్థం పూర్వం ప్రయోజనా న్యేవ నిబధ్యంతే - ధర్మం వ్యాఖ్యాస్యామో యజ్ఞం వ్యాఖ్యాస్యామ ఇత్యేవమాదిభిః, ఇహ పున రత్యంతకష్టం వ్యాకరణం ప్రణయతా సూత్రకారేణ ధర్మార్థకామ

మోక్షాణాం న కస్యచిత్ప్రయోజనత్వమాశ్రితం. న చ సర్వప్రధానే వస్తు న్యనాదరో యుక్తః, సుజ్ఞాతత్వం పునరీదృశం, యేనాద్యాపి వివదంతే—

శ్లో. ధర్మశ్చ ఫలసంబద్ధం కర్మ యాగాది వర్ణ్యతే,
న చ వ్యాకరణే కించి త్కర్మ యాగాది వర్ణ్యతే.
ధర్మత్వం యచ్చ విజ్ఞానశాస్త్ర పూర్వప్రయోగయోః,
యథేష్టం వర్ణితం తచ్చ న శాస్త్ర సదృశం మతమ్.

శాస్త్రార్థో హి నిరూపితరూపో భవతి. ఇహ చ జ్ఞానధర్మత్వ ముపన్యస్య అధర్మప్రసంగభీతేన శాస్త్రపూర్వప్రయోగేఽభ్యుదయ ఇతి వార్తిక కారేణోక్తం. భాష్యకార ఆహ- అథవా పునరస్తు జ్ఞానేధర్మ ఇతి. నచైవ మనియమేన ధర్మత్వావధారణ ముక్తం. [తంత్రవార్తికం, 1 అధ్యాయం 3 పాదం 196వ పేజి]

దీని తాత్పర్యం ఇదీ :- ఇది (వ్యాకరణం) వేదమూలం కాదు కాబట్టి ధర్మ నియమార్థత్వమంటూవుందని చెప్పడానికిగానీ స్వతః శాస్త్రత్వం వుందనడానికి గానీ వీలులేదు. వ్యాకరణాదులకు వేదత్వాన్నిబట్టి స్వతంత్రత లేనేలేదు. పురుషాధీనవృత్తి కాబట్టి సాపేక్షమైనదానికి ప్రమాణత్వం లేదు. .... తఱుచు మనువు గౌతముడూ వసిష్ఠూ మొదలయినవారు రచించినస్మృతులు (ఎచ్చటనైనా అభిప్రాయభేదాలు వున్నా) సమానాలయిన అర్థాలలో ధర్మసంహతాలు ఉంటున్నవి. అందుమూలాన విగానమంటూ లేకుండా, వాటినుండి శ్రుతులు స్వనుమానాలు కావడానికి వీలుంది. వ్యాకరణానికి వాటితో సమానార్థత్వం లేనేలేదు. మఱిన్నీ ఇందులో [వ్యాకరణంలో] ఆచార్యులు వకరితోవకరు విరుద్ధ వచనాలవారుగా వుంటే- మఱి చెయ్యవలసిందేమి ? పైగా సూత్రకారులు (పాణిని) తనవ్యాకరణానికి ఫలమేమో చెప్పాడుకాదు. అంతగ్రంథంలో ఫలవిస్మృతి ఎల్లాగు కలుగుతుందీ ? ఆ గ్రంథాలు ఎట్టివిగా వున్నానూ తొలుతనే వాటిప్రయోజనాలు స్పష్టంగానే గోచరిస్తూ వుంటవి. శ్రవణంలోనూ గ్రహణంలోనూ ధారణలోనూ అంత హెచ్చు భేదంలేనివాటిల్లోగూడ జిజ్ఞాసువులకు వుత్సాహం కలిగేటందుకై మొదటే- ధర్మం వ్యాఖ్యానిస్తాము యజ్ఞం వ్యాఖ్యానిస్తాము అని ఇల్లాగా-ఫలాలు నిర్దేశింపబడతవి. ప్రకృతం ఇక్కడ అత్యంతకష్టమైన వ్యాకరణాన్ని రచిస్తూవున్న సూత్రకర్త

ధర్మార్థకామమోక్షాలలో ఏ ప్రయోజనాన్నీ ఆధారంగా చేపట్టలేదు. సర్వప్రధానం-అని చెప్పుకొనేదాని విషయంలో అనాదరం మంచిదికాదు గదా ! నేటికీ వివదించుకొనే వీరిసుజ్ఞాతత్వం ఇల్లా వుంది. తక్కినట్టి- ధర్మశాస్త్రాదులలో ఫలసంబద్ధమైన ధర్మమో యాగాదికర్మో వర్ణింపబడుతుంది. వ్యాకరణంలో అల్లాంటిది వర్ణింపబడ లేదు. ఇక వర్ణిత మైందనుకొనే విజ్ఞానశాస్త్ర పూర్వప్రయోగములకు సంబంధించిన ధర్మం కూడా యథేష్టంగా వర్ణిత మైనదే కాని అదేనా శాస్త్రయోగ్యంగా చెప్పబడలేదు. శాస్త్రార్థమనేది నిరూపితరూపంగా వుండాలె కదా ! ఈ వ్యాకరణంలో జ్ఞాన ధర్మత్వాన్ని వుపన్యసించి అధర్మప్రసంగం వస్తూందేమో యని భయపడినవాడై వార్త్తికకారుడు "శాస్త్రపూర్వ ప్రయోగంలో అభ్యుదయం" అని అంటే (విరుద్ధంగా) భాష్యకారు డంటాడు - అథవా జ్ఞానంలో అధర్మమే ఉండనీ- అంటాడు. ఈ రీతిగా ఓ నియమం లేకుండా ధర్మత్వనిశ్చయం చేశాడు- [తంత్రవార్త్తికం 1 అధ్యా 3 పాదం 196వ పేజి.]

II. శ్లో. యథైవ లోకసిద్ధత్వా త్కృష్యాదే ర్లక్షణం వృథా,
తథైవ వేదసిద్ధానాం శబ్దానాం లక్షణం వృథా.
రక్షాద్యపి యదత్రోక్త మన్వాఖ్యాకప్రయోజనమ్,
న తదప్యన్యతస్సిద్ధే రల్పసిద్ధే స్తతోపి వా.
నిరాకాంక్షీ భవేల్లక్ష్యం యేన తన్నామలక్షణం,
శతాంశమాత్రసిద్ధౌ తు తేన మందం ప్రయోజనమ్.
సమామ్నాయప్రసిద్ధేఽపి సామవేదేఽస్తి లక్షణమ్,
తదుక్తం కృత్స్నసిద్ధిత్వా త్కర్త్ర్యార్థే న చార్థవత్.
అక్షయేద్యస్సమామ్నాయా త్పదవాక్యక్రమాన్ బహూన్,
స లక్షయేత్తరా మల్పం ప్రకృతిప్రత్యయక్రమమ్.

కించ-

యది వ్యాకరణా ద్రక్షాం మన్వీర న్వేదవాదినః,
వైయాకరణగేహేషు భింద్యు స్తే వేచ సంశయాన్.
లోకే యస్య యదర్థత్వ మాప్తా వా యత్ర యే మతాః,

తేన తేభ్యశ్చ తద్వస్తు యథావ దవగమ్యతే.
ఆయుర్వేదం చికిత్సా తు ప్రాయేణ వినియుజ్యతే,
వ్యాధితత్వౌషధ జ్ఞానం వైద్యేభ్య శ్చోపలభ్యతే,
సహాధ్యాయిభిరేవాతో వేదః కార్త్స్న్యేన రక్ష్యతే,
స్వరాక్షరవినష్టోఽపి ద్వేషా దన్యైర్న మృష్యతే,
తస్మా త్త్రిప్రై రుపాధ్యాయైర్ద్విష్టై ర్వ్యాకరణాదిభిః,
న వినాశయితుం వేదో లభ్యతే తేన రక్ష్యతే.

తస్మా ద్వేదరక్షార్థం తావ న్నా ధ్యేయం వ్యాకరణం.
లోకే తు సర్వభాషాభి రర్థా వ్యాకరణాదృతే,
సిద్ధ్యంతి వ్యవహారేణ కావ్యాదిష్వ ప్యసంశయం.
కావ్యశోభాస్వపిత్వేతన్నై వాతీవోపయుజ్యతే,
వైయాకరణదోషాద్ధి కష్టాన్ శబ్దాన్ ప్రయుంజతే.
న చ లక్షణ మస్తీతి ప్రయోక్తవ్య మలౌకికమ్,
లోకసిద్ధిప్రయోగే తు లక్షణం స్యాదనర్థకమ్.
ఊహార్థ మపి శబ్దానాం న వ్యాకరణ మర్థవత్,
ఊహస్యాప్యన్యతస్సిద్ధే రూహ్యానూహ్యవిభాగవత్.
వేద ఏవ హి సర్వేషా మాదర్శస్సర్వదా స్థితః,
శబ్దానాం తత ఉద్ధృత్య ప్రయోగస్సంభవిష్యతి.
అథవా యోపి గావ్యాది ర్లోకేనార్థే ప్రయుజ్యతే,
సోప్యర్థద్వారతః ప్రాప్తప్రయోగః కేన వార్యతే ?
న చ వేదాంగభావోఽపి కశ్చి ద్వ్యాకరణం ప్రతి,
తాదర్థ్యావయవాభావా ద్వృద్ధాదివచనే ష్వివ.
శ్రుతిలింగాదిభిస్తావత్తాదర్థ్యం నాఽస్య గమ్యతే,
అకృత్రిమస్య వా కశ్చి త్కృత్రిమోఽవయవః కథం ?
తత్వావబోధశ్శబ్దానాం నాస్తి వ్యాకరణాదృతే.

ఇతియత్ తద్రూపరసగంధస్పర్శేష్వపి వక్తవ్యమాసీత్.
కోహి ప్రత్యక్షగమ్యేర్థే శాస్త్రీ తత్త్వావధారణమ్,
శాస్త్రలోకస్వభావజ్ఞ ఈదృశం వక్తు మర్హతి.

అతఏవ శ్లోక స్యోత్తరార్ధం ఏవం వక్తవ్యమ్- తత్వావబోధః శ్శబ్దానాం నాస్తి శ్రోత్రేంద్రియాదృతే-ఇతి. నహ్యత్రకశ్చి ద్విప్రతిపద్యతే, బధిరేష్వేవ మదృష్టత్వాత్. (ఇత్యాది)

ఈ వాక్యాల తాత్పర్యం ఇదీ :- "లోకసిద్ధంగా వుండడంచేత కృష్యాదులకు (వ్యవసాయం మొదలయినవాటికి) లక్షణం ఏర్పరచడం ఎంత వ్యర్థమో వేదసిద్ధాలయిన శబ్దాలకు లక్షణం ఏర్పరచడం కూడా అంతే వ్యర్థమైనకార్యం. వ్యాకరణం చెప్పడానికి వేదరక్షణం మొదలయినవి కారణాలని చెప్పినమాట కూడా, మఱోదానివల్ల సిద్ధిస్తూండడం వల్లా, (వ్యాకరణంవల్లకూడా సిద్ధించినా) అత్యల్ప సిద్ధికలగడంవల్లా కూడా ఈ వ్యాకరణప్రయోజనం వృథా అవుతున్నది. లక్ష్యం మఱోదానిఅపేక్ష లేకుండా దేనివల్లపూర్తిగా సిద్ధిస్తుందో, అదే లక్షణం అనిపించుకొంటుంది. అంతేకాని నూరోవంతు మాత్రమే సిద్ధించేలక్షణంవల్ల అట్టే ప్రయోజనం లేదు. సమామ్నాయప్రసిద్ధంగా తీసికొన్నా సామవేదంలో వైదిక శబ్దాలకు లక్షణం వుండనే వుంది. కావలసినలక్షణం అంతా దానివల్ల సిద్ధిస్తూండడంచేత అదే అర్థవత్తు అవుతుంది. సమామ్నాయాన్నిబట్టి అనేకంగా వద వాక్యాలరీతులు లక్షింపబడుతూనే వుంటే, ఇక ఈ వ్యాకరణంవల్ల వచ్చే కొద్ది పాటిప్రకృతి ప్రత్యయవిధానం ఏం లాభం? మఱిన్నీ వైయాకరణులనుకొన్నట్లుగా వ్యాకరణంమూలాన్నే వేదరక్షణం జరుగుతూందీ - అనే వేదవేత్తలు తలచివుంటే, ఈపాటికి తమకుతమకు గలిగినవేదంలోని సందేహాలు అన్నింటినీ వైయాకరణుల యింట్లకు పోయి తీర్చుకొని వుండేవారే. లోకంలో ఏవస్తువుకోసరం ఎవరు ఎవరికి ఆప్తులుగా వుంటారో, వారు ఆ వస్తువులను వారిమూలంగా పొందుతూ వుంటారు. (ఉదాహరణం చెప్తాను). ఆయుర్వేదం తరుచు వ్యాధులకు చికిత్సచేయడంలో ఉపయోగ పెట్టబడుతుంది. దాన్ని ఉపయోగపెట్టే వైద్యులనుండే ప్రజలు వ్యాధి తత్వాన్నీ దానికి తగినమందున్నూ పొందుతూ వుంటారు. కూడా చదివేవారివల్లనే వేదం సర్వం రక్షింపబడుతుంది. స్వరనాశనంగానీ అక్షరలోపాన్నిగాని ద్వేషం

వల్ల అన్యులు సహింపరు కాబట్టి సంప్రీతులయిన ఉపాధ్యాయులద్వారానే వేదం నశింపనీయకుండా కాపాడబడుతుందే కాని వారికి ద్వేష్యకోటిలోనివైయాకరణుల చేత ఎంతమాత్రం వేదం రక్షింపబడదు. ఒకవేళ ఆ ద్వేషులు వేదాన్ని వినాశనం పొందించడానికేనా గానీ సాధ్యంకానిది ఆ వేదం. కనకా వేదరక్షణం కోసరమని వ్యాకరణం చదవ నక్కర లేదు."

"లోకంలో అన్నిభాషల్లోనూ వ్యాకరణం లేకుండానే లోకవ్యవహారంచేతనే శబ్దార్థాలు పొందబడుతున్నవి. కావ్యాలు మొదలయిన లౌకికభాషలో కూడా నిస్సంశయంగానే ఇల్లాగే అర్థం ఏర్పడుతున్నది. పైగా కావ్యశోభల విషయం లోనేనా ఉపయోగిస్తుందేమో అంటే - అది (వ్యాకరణం) అంతగా ఉపయోగించడం లేదు సరిగదా వైయాకరణులదోషంచేత అతికష్టము లయిన శబ్దాలను కూడా లోకులు ప్రయోగించవలసి వస్తున్నది. లక్షణం (వ్యాకరణం) వుంది గదా అని లోకంలో వాడుకలో లేనిశబ్దాలు ప్రయోగించరాదు. లోకసిద్ధాలయిన శబ్దాలే వ్యాకరణంలోనూ వున్నవంటారా ? - అల్లాగైతే ఈ లక్షణశాస్త్రం వ్యర్థమే అవుతుంది. ఇల్లాగే ఊహార్థంకూడా వ్యాకరణం పనికిరాక నిరర్థకం అవుతున్నది. ఈ ఊహ మరోదానివల్లనే సిద్ధిస్తూ వుంది. వేదమే అందరికీ అన్ని కాలాల్లోనూ ఆదర్శంగా వుండడంచేత (వ్యాకరణపుజోక్యం లేకుండానే) ఆ వేదంనుండే ఉద్ధరించిప్రయోగించుకోవడం కలుగుతుంది. అథవా (పోనీ - పక్షాంతరంగాచూచినా) లోకులు ఆయా అర్థాలల్లో గావ్యాదిశబ్దాలను ప్రయోగిస్తూనే ఉన్నారు. అర్థాన్నిబట్టే దానికి ప్రయోగప్రాప్తికలుగుతూంటే అడ్డుకోగలిగినవైయాకరణు డెవడు ? ఇల్లాగే తాదర్థ్యావయవత్వం అంటూ లేకపోవడం చేత, దీనికి (వ్యాకరణానికి) బుద్ధాదులవాక్యాలకువలెనే వేదాంగత్వంకూడా ఉండనే ఉండదు. శ్రుతిలింగాదులతో దీనికి తాదర్థ్యం పొందించడానికి వీలులేదు. ఏమంటే అకృత్రిమమైనదానికి (వేదానికి) కృత్రిమమైన (వ్యాకరణం - అనే)ది అంగంగా ఎల్లా ఉండగలదు ? "వ్యాకరణం లేనిదే శబ్దాలకు తత్వావబోధం సిద్ధింపదనేది చూతాము. అది వస్తువుల రూపరసగంధస్పర్శలవిషయంలో గూడా అనవలసిన మాటే కాదా ? కనుక ప్రత్యక్షంగా కంటికి కనిపిస్తూ అర్థం తెలిసే వానివిషయంలో శాస్త్రంవల్లే తత్వార్థం ఎవరు నిర్ణయించి తెలిసికోగల్గుతారు ? శాస్త్రాలా లోకులస్వభావం ఎఱిగినవాడెవ్వడూ ఇల్లా అనడానికి సిద్ధపడడు"గదా! అని.

ఈవిధంగా కుమారిలభట్టు పతంజలిగ్రంథయుక్తులు ముక్కముక్కలు చేసి నురిమి గాలికి చల్లినాడు. ఆయుక్తులన్నీ 50 లేక 60 పేజీలగ్రంథంగా వుంది. స్థలసంకోచంచేత కొంచెం మచ్చుమాత్రమే చూపించాను. కాని ఒక్క విషయం మాత్రం పూర్తిగా అనువదించక తప్పనిసరి. అది ఏదంటే-పతంజలులవారు నిరూపించిన అపశబ్దచర్చ. అందులో ఆయన విచారణ చాలా దీర్ఘంగా చేసిచేసి చివఅకు ప్రతిజ్ఞాపూర్వకంగా కల్పసూత్రస్మృతిగ్రంథ మీమాంసాగ్రంథకారులగ్రంథాలలోనుండి అపశబ్దాలను ఏర్చి ప్రదర్శిస్తాడు. అహితాగ్నులనుకొనేవారి అపశబ్దవాదం వట్టి డాంబిక మని రుజువుచేస్తాడు. నేడు రామమూర్తి పంతులుగారు గ్రాంథికాగ్రేసరులగ్రాంథికవాదం వట్టి డాంబిక మని రుజువుచేశారు. కనుక ఇందులో కూడా ప్రాకృతభాషావాదానికి నేటి వ్యావహారికభాషావాదంతో పోలిక ఏర్పడుతున్నది. ఆ కారణంచేతే దాన్ని పూర్తిగా అనువదింపక తప్పినది కాదని మనవి చేస్తున్నాను. అది అపశబ్దవ్యవస్థ కూడా అవుతుంది కాబట్టి చదువరులు కొంచెం శ్రమకు సహింపక తప్పదు. కనుక దయతో చిత్తగించండి :-

ఆహితాగ్నిగ్రంథకర్తల అపశబ్దా లని కుమారిలభట్టు వ్రాసినభాగములు.

కుమారిలభట్టు- ధర్మాచారప్రణిహితచిత్తులగు శిష్టులలో తరుచు ఎవడో ఒకడే- నూటికికోటికి ప్రమాదవశాన అల్పమైన అనాచారుడుగా వుంటాడనీ, గావ్యాది శబ్దాలను ప్రయోగిస్తే ఎవడికీ కూడా అనాచారబుద్ధి కలగడం లేదనీ ఆపైని ధర్మశాస్త్రంద్వారా ప్రత్యవాయజనకాలన్నబుద్ధితో నిషేధింపబడిన కలంజభక్షణాదులు చేసినప్పుడు తత్ప్రాయశ్చిత్తార్థంగా చేసే గర్హమైనచికిత్స (ఈ గావ్యాది శబ్దాలను ప్రయోగిస్తే) చేస్తున్నట్లు గోచరించడం లేదనీ వేలకొలదీ ఆహితాగ్నులను పరీక్షించి చూచినా- అందులో ఒకడేనా భాష్యకారులభావానికి సరిపోయేట్టుగా సాధుశబ్దాలతో వ్యవహరింపగలవాడంటూ తనకు కనపడదం లేదనీ చెబుతూ ప్రస్తావవశాన ఆహితాగ్నులయిన గ్రంథకర్తలు వాడిన అపశబ్దాలను ఇల్లా ఉదాహరిస్తున్నాడు. చూడండి.

III. శ్లో. కల్పసూత్ర స్మృతిగ్రంథ మీమాంసా గృహ్యకారిణః,
శిష్టా దుష్టాః ప్రయుంజానా అపశబ్దా ననేకశః.

(1) 'సమాన మతర చ్ఛ్యేనేన'- ఇత్యాది తకారాంత నపుంసక ప్రయోగేషు మశకేన తత్ర తత్ర చ ప్రయుక్తం – సమాన మితరం జ్యోతిష్టోమే నేతి. సమాన మితరం గవా ఐహికేనేతి సూత్రకారేణాపి అభిహితం. (2) 'అహీనే బర్హిష్పవమానై స్సదసి స్తుకీర స్నితి' - కర్తృభిప్రాయక్రియాఫలవర్జితేఽపి త్ర్యుత్విర్భ్యకే స్తవనే యజంతి యాజకా ఇతివ త్సరస్మైపదే ప్రయోక్తవ్యే వ్యాకరణ మనపేక్ష్యైవ ఆత్మనేపదం ప్రయుక్తం. (3) తథాఽఽశ్వలాయనేన – ప్రత్యసిత్వా ప్రాయశ్చిత్తం జుహుయు రితి సమాసేఽపి ల్య బ్న ప్రయుక్తః. (4) తథా శిక్షాయాం నారదేన–ప్రత్యూషే బ్రహ్మ చింతయే దితి గావ్యాది తుల్య ఏవ ప్రయుక్తః. (5) తథా మనునాఽపి–జ్ఞాతార స్సంతి మేత్యుత్క్వాత్యత్ర సంతి మ ఇత్యుత్క్వాతి వక్తవ్యే వ్యాకరణ మనపేక్ష్యైవ సంహితా కృతా. (6) తథా మీమాంసాయా మపి గవ్యస్య చ తదాదిష్వితి గోర్వికారావయవవిషయ సాధుశబ్ద ప్రయోగయోగ్య శ్శబ్దోఽన్యత్రైవ గవా మయసే ప్రయుక్తః. (7) తథా ద్యావో స్తథేతి చేదితి ద్యావాపృథివ్యో రితి వక్తవ్యే లక్షణహీన మేవ బహు ప్రయుక్తం. (8) తథా గృహ్యకారేణ మూర్ధన్యభిఘ్రాణమితి వక్తవ్యే మూర్ధన్యభిజిఘ్రాణమితి జిఘ్రా దేశః ప్రయుక్తః. (9) కార్త్స్న్యేఽపి వ్యాకరణస్యాఽపి నిరుక్తే హీన లక్షణాః ప్రయోగా బహవః, యద్వత్-బ్రాహ్మణో బ్రవణా దితి. (10) సంవత్సరం శయానా–ఇత్యేతన్మంత్రగతం మండూక విషయ బ్రాహ్మణశబ్దనిర్వచనే క్రియమాణే వచన శీలత్వనిమి త్తతాం దర్శయతా బ్రువో వచి రితి వచ్యాదేశ మకృత్వైవ బ్రవణా దిత్యుక్తం (11) అతో నాస్త్యపశబ్దానాం ఇతిహాసపురా ణయోః. తథోభాభ్యోద్విరూపాణాం హస్తిశిక్షాధికారిణాం. యుగ పదుభాభ్యాం దంతాభ్యాం యః ప్రహారః స ఉభాభ్యః-ఇతి సర్వైః

పాలకాప్యరాజపుత్రాదిభి ర్వ్యాకరణ మనపేక్ష్యైవ ప్రయుక్తం. (12) వేదేష్వపి ప్రయోగాస్తే భూయాంసోఽద్యైత్ర సంమతాః, సామాన్యం ఛాందసం వాఽపి యేషాం నాస్త్యేవ లక్షణం. నహి తే సుప్తిఙుపగ్రహాదివ్యత్యయేన, నాఽపి కతిపయాధికారదృష్టేన, బహుళం ఛందసీత్యనేన సిద్ధ్యంతి. తద్యథా— (13) మధ్యం ఆపస్య తిష్ఠతి. (14) నీచీనవారం వరుణః కబంధం ఇతి. నహ్యా పామిత్యస్య నిత్యస్త్రీలింగ బహువచన విషయవ్యంజనాంతప్రాతి పదిక విషయ పరషష్ఠ్యాన్వాఖ్యానాదాపస్యే త్రేతద్రూపం లక్ష ణానుగతం దృశ్యతే, నాఽపి ద్వారశబ్దస్యస్థానే లాటభాషాతో న్యత్ర వారశబ్ద స్సంభవతి. తేన ఆనారభ్యైవాయం విషయ వ్యాప్త్యసంభవాత్.

శ్లో. శబ్దానుగమరూపోఽర్థో యత్ర వ్యాకరణం కృతం,
యేఽపి వ్యాకరణస్యైవ పరే పారే ప్రతిష్ఠితాః.
సుతరాం తేఽపి గావ్యాదితుల్యా నేవ ప్రయుంజతే,
సూత్రవార్తికభాష్యేషు దృశ్యతే చాఽపశబ్దనమ్.
అశ్వారూఢాః కథం చాశ్వాన్ విస్మరేయుః సచేతనాః.

(15-16) సూత్రేతావత్-జనికర్తుః ప్రకృతి రిత్యత్ర హి ద్వావప శబ్దౌ. జనిశబ్దేన హి ఇక్శ్తిపౌధాతునిర్దేశః ఇత్యనేన లక్షణేన అన్వితో ధాతురేవ నిర్దిశ్యతే. న చ జనికర్తుః ప్రకృతిరిత్యత్ర హి కర్తుః ప్రకృతే రపాదానసంజ్ఞా ఇష్యతే. జాయమానస్య పున రర్థస్య జనిశబ్దో వాచకతయా నైవ లక్షణేన అనుగమః. తేనాఽ యం దరిద్ర ఇవ అశ్వశబ్దో జనిమాత్రవాచిత్వాత్త దర్థం ప్రత్యసా ధురేవ విజ్ఞాయతే. (17) తథా తృజకాభ్యాం కర్తరి చేతి ప్రతి షిద్ధ షష్ఠీసమాస ప్రయోగా ద్వ్యాకరణఫలపరిత్యాగః. ఏవం తత్ప్రయోజక ఇతి ప్రతిషిద్ధ ఏవ సమాసః (18) తథా వార్తికే

ఽపి దంభేర్వాల్గ్రిహణస్య జాతివాచకత్వా త్సిద్ధమితి. (19) తథా అన్యథావ్యం తు కాలశబ్దవ్యవాయా దితి అత్ర క్లేశేన సమాసం కల్పయిత్వా తత స్సమాస సంజ్ఞాయా గుణవచన సంజ్ఞాయాం బాధితాయాం గుణవచన బ్రాహ్మణాదిభ్య ఇతి లక్షణేనా సంస్పృష్ట ఏవ ష్యఞ్ ప్రయుక్తః. (20) భాష్యేఽపి – అవిరవికన్యాయే నేతి ద్వంద్వగర్భే తత్పురుషే పూర్వసమాస పూర్వపదస్థాయా స్సుపః - సుపో ధాతు ప్రాతిపదికయోరితి ప్రత్యక్షోపదిష్టోపి లుఙ్ న కృతః. (21) తథా- అన్యథాకృత్వా చోదిత మన్యథా కృత్వా పరిహార ఇతి (22) అన్యథైవం కథం- ఇత్యన్వాఖ్యాత సాధుత్వేఽపి ణముల్ న ప్రయుక్తః. నచైషాం నిపాతనై స్సాధుత్వసిద్ధిః. కుతః

శ్లో. యేషా మనుగమో నాఽస్తి తే సిద్ధ్యేయు ర్నిపాతనైః,
అన్యథానుగతానాం తు ప్రయోగం బాధతే స్మృతిః.
స్మృత్యాచారవిరోధే హి స్మృతి రేవ బలీయసీ,
ప్రత్యక్షప్రతిషేధాచ్చ జనికర్త్రాద్యసాధుతా.

ప్రత్యక్ష స్మృతివిరోధే తు లక్షణరహితస్యాఽపి ప్రయోగాదేవ శిష్టాచారభూతా దవయవానుగమస్మృతి మనుమాయ నిపాతనా త్సాధుత్వసిద్ధిః. న చ లక్షణశబ్దానాం స్వాత్మని క్రియావిరోధా దాత్మార్థత్వాభావాద్వా లక్షణానుగతి రనాదరణీయా-

శ్లో. ప్రదేశాంతరసిద్ధేన లక్షణేనానుగమ్యతే,
దేశాంతరస్థిత శ్శబ్దో లక్ష్యభూతోన్యశబ్దవత్.

[తంత్రవార్తిక, 1 అధ్యా 3 పాదం, పేజి 199-202].

ఈ వాక్యాలతాత్పర్యం ఇల్లాగు వున్నది - కల్పసూత్రకర్తలూ స్మృతి కర్తలూ మీమాంసాశాస్త్రకర్తలూ గృహ్యసూత్రరచయితలూ ఈ మొదలయిన శిష్టులు తమతమగ్రంథాలల్లో అనేకంగా అపశబ్దాలు ప్రయోగిస్తూ దుష్టతను

పొందినవారే ! [ఎల్లాగంటే-] (1) మశకుడనే కల్పసూత్రకర్త "సమానమితర చ్ఛ్యేనేన- అనేలాంటి తకారాంతనపుంసకలింగాలను ప్రయోగించేటప్పుడు, అక్కడక్కడా 'సమాన మితరం జ్యోతిష్టోమేన' అని అకారాంతంగానే ప్రయోగించాడు. ఇల్లాగే- సమానమితరం గవా ఐకాహికేన-అని సూత్రకారులున్నూ ప్రయోగించారు. (2) ఆహీనే బహిష్పవమానైస్సదసి స్తుపీరన్ - అని కర్త్రభిప్రాయ క్రియాఫలవర్జితంగా వున్నా ముగ్గురుఋత్విక్కులు కర్తలుగాగల స్తవనమందు యజంతి యాజకాః - అన్న మోస్తరుగానే పరస్మైపదం ప్రయోగించవలసివున్నప్పటికిన్నీ వ్యాకరణాన్ని అపేక్షించకుండానే ఆత్మనేపదం ప్రయుక్తమైంది. (3)అల్లాగే ఆశ్వలాయనులు కూడా తమసూత్రగ్రంథంలో -ప్రత్యసిత్వా ప్రాయశ్చిత్తం జుహుయుః- అని సమాసవాక్యంలో కూడా ల్యప్పు ప్రయోగించకుండా వదలినారు. (4) అల్లాగే నారదశిక్ష అనే గ్రంథంలో నారదులు ప్రత్యూషే బ్రహ్మచింతయేత్తని ఉషసి - అని అనకుండానే గాపీశబ్దంతో సరిపోయిన అపశబ్దమే ప్రయోగించారు. (5) అల్లానే మనువు కూడా జ్ఞాతారస్సంతి మేత్యుక్త్వా అనేచోట సంతి మ ఇత్యుక్త్వాః - అని ప్రయోగింపవలసి వుండగా వ్యాకరణాన్ని లెక్కచేయకుండానే ప్రయోగించాడు. (6) ఆవిధంగానే మీమాంసాశాస్త్రంలో గూడా, తదాదిషు - అని గోర్వికారావయవ విషయంలో సాధుశబ్దంగా ప్రయోగించుటకు అర్హమైన గవ్యశబ్దాన్ని గవామయనం- అన్న అర్థంలో ప్రయోగించారు. (7) అదేరీతిగా ద్యావో స్తథేతి చేత్తని ద్యావాపృథివ్యోః - అని అనవలసినందులకు బదులుగా చాలాచోట్ల హీనలక్షణంగానే ప్రయుక్తమైంది. (8) ఆ ప్రకారమే గృహ్యసూత్రకారుడు మూర్ధన్యభిఘ్రాణం - అని చెప్పవలసినందులకు బదులుగా మూర్ధన్యభిజిఘ్రాణం - అని జిఘ్రాదేశంతో ప్రయోగించాడు. (9) వ్యాకరణపు నిరుక్తమందంతటానూ లక్షణహీనాలయిన ప్రయోగాలు అనేకం చేశారు. ఎల్లాంటివంటే - బ్రాహ్మణో బ్రవణాత్ అని. (ఇచ్చట వచ్యాదేశం చేయలేదు.) (10) సంవత్సరం శయానా- అనే మంత్రంలోని మండూకవిషయమైన బ్రాహ్మణ శబ్దాన్ని నిర్వచించేటప్పుడు వచనశీలత్వకారణాన్ని సూచిస్తూ నిరుక్తకారుడు, బ్రూఞ్ ధాతువునకు బ్రువో వచిః - అనేసూత్రంవల్ల రావలసినవచ్యాదేశం చేయకుండానే బ్రవణాత్ (అని అపశబ్దంగా) ప్రయోగించారు - (11) కాబట్టి లక్షణ గ్రంథాలే ఇల్లావుంటే మఱి తక్కిన ఇతిహాస పురాణాలలో అపశబ్దాలుండవా ? (అనేకంగా ఉంటవని తాత్పర్యం) ఆ విధంగానే ద్వివచనరూపములు గల శబ్దా

లకు హస్తిశిక్షాదిగ్రంథకర్తల గ్రంథాలల్లో ఉభాభ్యాః అని వాడడం కనిపిస్తూ వుంది. ఒక్కమాటుగా రెండుదంతాలతోను అయినప్రహారము ఉభాభ్యాః - అన బడుతుందని హస్తిశిక్షాగ్రంథాలు వ్రాసినపాలకాప్య రాజపుత్రాదులందరున్నూ ప్రయోగిస్తూనే వున్నారు. మఱిన్నీ (12-14) వేదాలలోకూడా అనేకప్రయోగాలు వాటిని అధ్యయనంచేసేవారు ఒప్పుకొని ప్రయోగించినవి వున్నవి. అవి సామాన్యంగా వున్నా ఛాందసంగా వున్ననూ వాటికి లక్షణమే లేదు. సుప్పులను తిఙ్లను ఉపగ్రహములనూ ఈ మొదలయినవాటిని వ్యత్యయంచేయడంవల్లకానీ, లేదా (గణపాఠాదులలాగా) ఏదో ఒక అధికారంలో కనిపిస్తూంటవి - అనే కారణంవల్ల గానీ, లేదా బహుళం ఛందసి - అనే సూత్రంవల్లగాని - అవి ఏమాత్రమూ రూప సిద్ధిని పొందేవి కావు. ఎల్లాగంటే - మధ్యం ఆపస్య తిష్ఠతి - అనీ, నీచీనవారం వరుణః కబంధం అనీ ఉన్న వైదికవాక్యాలలో అపాం - అని నిత్యస్త్రీలింగ బహు వచనంగాను, హలంత (అప్) ప్రాతిపదికగానూ ఉండవలసిన అప్‌శబ్దానికి ఆపస్య- అని ప్రయోగించడమనేది లక్షణానికి అనుగతంగా వున్నట్టు కనిపించడం లేదు. అల్లాగే ద్వారం- అనే మాటకు బదులుగా లాటదేశపువారిభాషలోతప్ప మఱి యెక్కడానూ వారం - అని ప్రయోగించడం లేనేలేదు. కాబట్టి [ఈవ్యర్థమైన] వ్యాకరణాన్ని ఆరంభించకుంటేనే మంచిదని తోస్తున్నది, విషయ వ్యాప్తి అంటూ లేదుకాబట్టి. అర్థం అనేది శబ్దానుగమంగా వుండాలె కదా. అందుకే కదా వ్యాక రణం ఏర్పడ్డది. వ్యాకరణ (మనేసముద్ర) మును ఈది ఆవలిగట్టుకు చేరామని అనుకొనేవారుకూడా ప్రయోగించవలసివస్తే, సుతరామూ గావ్యాదిశబ్దాలతో సమాన మైన(అంటే-అపాటివిలువగల) శబ్దాలనే ప్రయోగిస్తూ వున్నారు. [పోనీ తక్కినఆహి తాగ్నుల గ్రంథాలలోని అపశబ్దాలు ఎల్లావున్నానూ] వ్యాకరణశాస్త్రానికి సూత్రాలు వ్రాసినవారిసూత్రాల్లోనూ, దానిపైని వార్తికాలు రచించినవారివార్తికాలలోనూ, ఆ యుభయాన్నీ చర్చించి నిరూపించే భాష్యకారుడి భాష్యంలోనూ కూడా అపశబ్ద దోషం స్పష్టంగా కనిపిస్తూ వున్నదికదా! అశ్వారూఢులయినసచేతనులూ- (అంటే మేము గుఱ్ఱాలనెక్కామూ అని అనుకొనే ప్రజ్ఞాధికులూ) ఆ అశ్వాలను ఎల్లా మరచిపోతారో కదా ? (15-16) సూత్రగ్రంథంలో చూతాం. జనికర్తుః ప్రకృతిః అనే వ్యాకరణసూత్రంలో రెండు అపశబ్దాలు ఒక్క మొత్తంగా ప్రయోగించారు. జనిశబ్దంచేత, "ధాతువులను నిర్దేశించేటప్పుడు ఇక్కుతోజేర్చిగాని తిప్పుతోచేర్చి కాని ప్రయోగించాలనేకాని కేవలధాతువును ప్రయోగింపరాదు"- అనే నియమాన్ని

బట్టిచూస్తే లక్షణవిరుద్ధంగానే ఇక్కడ జనిధాతువే నిర్దేశింపబడ్డది. జనికర్తుః ప్రకృతిః- అనే అర్థంలో ప్రకృతిశబ్దానికి అపాదానత్వం (పంచమీవిభక్తి) లక్షణ శాస్త్రంవల్ల (వ్యాకరణంద్వారానే) రావలసి వుంటుంది. జాయమానమయిన అర్థానికి జనిశబ్దం వాచకంగా వుండడంచేత ఈ సూత్రంలోని ప్రయోగం లక్షణంతో అనుగతమే కావడంలేదు. అంటే లక్షణవిరుద్ధంగా వున్నదని అర్థం. కాబట్టి ఈ దరిద్రుడిలాంటిఅశ్వశబ్దం జనిమాత్రాన్నే చెప్పుతుందిగనక అసాధువే అని స్పష్టమే. (17) అల్లాగే తృజకాభ్యాం కర్తరి-అని అనుశాసనం నిషేధించిన షష్ఠీసమాసాన్నే వ్యాకరణసూత్రకర్తలు ప్రయోగించారు. దీనివల్ల- ఏకశ్శబ్దః - అని చెప్పే వ్యాకరణఫలం పోగొట్టుకొన్నారు వారు. (18) ఇల్లాగే దంభేర్హల్గ్రహణస్య జాతివాచకత్వాత్సిద్ధం అంటాడు వార్తికకర్త. (19) అన్యభావ్యంతు కాలశబ్దవ్యవాయాత్. ఇందులో అతికష్టంగా సమాసకల్పన చేసి దానిచేత గుణవచనసంజ్ఞ బాధితం కాగానే, గుణవచనబ్రాహ్మణాదిభ్యః - అనే లక్షణాన్ని తలచకుండానే ష్యఞ్ చేస్తాడు. (20) భాష్యంలోనూ- అవిరవికన్యాయేన అనేద్వంద్వగర్భమైనతత్పురుషలో సుపోధాతుఅనేలోపం చెయ్యనే లేదు. (21) అన్యథాకృత్వా చోదిత మన్యథాకృత్వా పరిహారః - కూడా ఇల్లాంటిదే. (22) అన్యథైవం కథం - అనేచోట ణముల్ ప్రయుక్తం కాలేదు. పోనీ నిపాతలనుకొని సాధుత్వం చెప్పడానికేనా వీలు లేదు. ఏమంటే వ్యాకరణలక్షణం లేనివిమాత్రమే నిపాతలవుతవి. ప్రకారాంతరంగా అనుగతాలయ్యేవి నిపాతలు కావు. అయినా లక్షణం ప్రయోగాన్ని బాధిస్తుంది కూడా. లక్షణం-శిష్టప్రయోగం అనేరెంటికీ విరోధం వస్తే లక్షణం బలీయమనడంచేతానూ, ప్రత్యక్షంగా ప్రతిషేధిస్తూవుండడంచేతానూ జనికర్తుఃప్రకృతిః ఇత్యాదులు అసాధుత్వాన్ని పొందుతూ వున్నవి. ప్రత్యక్షంగా లక్షణవిరోధమైతేనో అంటే- లక్షణరహితాలకుగూడా శిష్టాచారంగా ఏర్పడ్డప్రయోగంచేతే అవయవానుగమ లక్షణం వుండేదని అనుమానించి, తద్ద్వారా నివతించడంచేతనే సాధుత్వం ఏర్పడుతుంది. అంతేకాని లక్షణవాక్యంలోని శబ్దాలకు కాదు. అల్లాంటి లక్షణవాక్యంలోని శబ్దాలకు లక్షణానుగమనం వుండేటట్టు చూడవలెనే కాని అనాదరం చెయ్యరాదు. ప్రదేశాంతరసిద్ధమైనశబ్దంతో అనుగమనం - అని చెబుతారా ? అల్లాగైతే ప్రదేశాంతరస్థితమైన శబ్దరాశి కూడా, తక్కినవాటిలాగనే లక్ష్యభూతంగా ఏర్పడవలసి వుంటుంది"- అని భావం.

ఈ వుదాహరించిన గ్రంథభాగాలూ అందులోని చర్చలూ గమనిస్తే- పతం

జలి వుద్దేశించిన అపభ్రంశం అనేది అశ్లీలార్థకం అయిన అపభ్రంశం కాదనీ, అప శబ్దరూపమైనదనీ, అంతటిలక్షణవేత్తలూ ఆహితాగ్నులూ కూడా మహాఘోరము లని దండూరావేస్తూవున్న గావ్యాదిశబ్దాలలాంటి అపభ్రంశాలె వాడుతూ వుండేవా రనీ, లక్షణం- శిష్టప్రయోగం- అనేవాటిలో, అనుశాసనంలో తావులేకున్న వేళల్లో (తప్పకుండా శిష్టులప్రయోగాలను వెదకి అనుశాసనంలో చేర్చుకోవలసినబాధ్యత- వైయాకరణులదని మఱచిపోరాదు.) శిష్టప్రయోగాలను అనుసరించి, అనుగమన లక్షణం కల్పనచేయక తప్పదనిన్నీ, కనుక "పతంజలులవారే అపభ్రంశా లన్నారూ"- అని తాండవించే ఆహితాగ్నుల ఆచారఘోష- గుఱ్ఱాలనెక్కి- ఆ సంతో షంలో తమ్ముతాము మఱచిపోయి దొర్లడంతో సమానమే అనీ, అపభ్రంశం- లేక గ్రామ్యం అనేది కేవలం తమదృష్టిదోషమేగాని శబ్దదోషం కాదనీ స్పష్టపడు తున్నది. ఇప్పటికే చాలాదూరం చర్చతో జరిపినందుకు క్షమింపగోరుతూ అసలు కథను ఎత్తుతూ వున్నాను.

ప్రాకృతపఠనంకూడా ఒక ప్రత్యేకమైనకళ

ప్రాకృతంలో గ్రంథాలు వ్రాసినగ్రంథకర్తలున్నూ వాటికి లక్షణం వ్రాసి యోగ్యస్థితిని కల్పించిన వైయాకరణులూ, అందులో అలంకారగ్రంథాలూ నీతి గ్రంథాలూ కథలూ కావ్యాలూ వెలయించిన ఇతరులున్నూ ప్రాకృతంలో రచన చెయ్యడాన్నిమాత్రమే కాకుండా, దానిని చదవడమూ వినడమూ కూడా ఒకకళ అని అంటూ వచ్చారు. ఉదా:- అమియం పాయియకవ్వం పఢిఉం సోవుంచ- అంటాడు గాథాసప్తశతీకర్త సాలాహణుడు. ఇల్లాగా చాలామంది అన్నారు. అయితే ప్రాకృతం రచనచేయడం అయితే ఒక కళ కావచ్చుగానీ, చదవడమూ వినడమూకూడా కళ ఎల్లాగా అవుతుందీ ? అంటే దానిలో ఒక రహస్యం వుంది. ప్రాకృతంలో-

శ్లో. కగచానాం జకారస్య తదపానాం యవౌ రపి,
కగదానాం తకారస్య దపషాణాం చ సస్య చ.

అని పదమధ్యంలో వచ్చే కగచజతదప - అనే అక్షరాలను లోపింపచేసి, అవి లోపించినందువల్ల కలిగేలోటు తెలియకుండా, తేల్చి అనతిస్పష్టంగా అతి మృదు వుగా చదవవలసి వుంటుంది. ఇల్లాగే సంయుక్తవర్ణాలు పలికేటప్పుడు (నేటి

ఇంగ్లీషున ఫర్‌స్టు పలికినట్టుగా) పైఅక్షరాలు లోపించీ లోపించనట్లు వినిపింప చెయ్యాలె. కణ్ణః- ఇత్యాది సంస్కృతాలు వచ్చినప్పుడు మధ్యనున్న అనునాసికాక్షరపు స్వరూపం నశించకుండా, బిందుత్వం ద్యోతకం అయ్యేట్టుకూడా పలకవలెను. తత్సమతద్భవదేశ్యాలను ఉచ్చరించే సమయాలందున్నూ మహారాష్ట్రి శౌరసేన్యాదిభాషావిభాగాలను విశదపరిచేటప్పుడున్నూ ఆయా దేశిసంప్రదాయాలను జాతీయాలను చెదరకుండా ఉచ్చరించవలసి వుంటుంది. (స్వర్గీయులు సముద్రాల అప్పళాచార్యులూ, దుగ్గిరాల గోపాలకృష్ణయ్య, పూజ్యులూ వర్ధమానులూ అయిన రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మా చక్కగా ప్రాకృతపఠనం చేస్తారని ప్రతీతి. తొలి వారివి నేను విన్నాను. చాలా అందంగా వుంటవి.) అంతేకాకుండా మఱివక విశేషం కూడా వుంది. ప్రాకృతం చదివేకాలంలో ఛందస్సునడకకు భంగం కలగకుండా కొన్ని చోట్లను గురువులుగా వుండేఅక్షరాలను లఘువులుగా చేయాలి, మఱికొన్నిచోట్ల లఘువులను గురువులుగా చేయాలి. రెండోపాదం చివఱనూ నాల్గోపాదం చివఱనూ లఘువులుంటే తెనుగులోలాగానే గురువులుగా చదవాలి. నకారాదులగు కొన్నికొన్ని అక్షరాలను ణకారాదులుగానే పలకవలె. ఋకారం - ఉచ్చరించేప్పుడు పాణినిచెప్పినట్లు అజ్ భక్తినీ హల్భక్తినీ విశదంగా వినిపించేట్టు చూడాలి. ప్రాకృతచ్ఛందస్సు రచించిన పింగళిమహాముని కాబట్టే ఇల్లాగా-

శ్లో. జయి దీహోవియ వణ్ణో లహు జీహా పఢయి హోయి సోయి లహు,
వణ్ణోవి తురియపఢియో దోతిణ్ణి వి ఏక్క జాణేహు.

అంటాడు. ఇక వినడం ఎల్లా కళ అవుతుందీ అంటే - ఛందఃపాఠ్యాన్ని అనుసరించి త్వరత్వరగా చదువుతూ వుంటే రెండేసి మూడేసి అక్షరాలయ్యేట్టు చదువుతుంటారు. శ్రోత వాటిని పారిషదవు విఱుపులని జ్ఞాపకం వుంచుకోవాలె. సామవేదపాఠంలోని - ఊహాప్ ఊహావ్‌లాగా. ఒక్కొక్కచోట రెండేసీ మూడేసీ వర్ణాలుగా విరిచినా వాటిని ఏకపదంగా అర్థంచేసికోవాలె. మఱికొన్నిచోట్ల - ఆలాప మాధుర్యంగా కుత్తుకలోని పల్లటీకూతలవలె అతిఅంతర్వాణిగా చదువుతారు. వాటిని బోధపరచుకొనే సారస్యం తెలిసివుండాలి. ఇల్లాంటివి శ్రోతలవిషయంలో కళలు.

ప్రాకృతం - అష్టాదశదేశీభేదాలు

ఈ రీతిగా దాదాపు రెండూ, లేక మూడూ వేలయేండ్లక్రింద భారతవర్ష

ప్రజలకు వ్యవహారభాషగా ఉన్న ప్రాకృతం క్రమంగా ప్రజలు అభివృద్ధిచెంది భిన్నభిన్నదేశాలలో భిన్నభిన్నరీతులుగా నెలకొని, ఆయాదేశాలవారు ఆయాదేశ కాలపరిస్థితులకనుగుణము లయిన మార్పులు పొందుతూ వచ్చిన కారణంచేత, వారి భాషలున్నూ విభిన్నంగా వృద్ధిపొంది ఆయాదేశాల పేరుతోనే వ్యవహరింప బడుతూ వచ్చినవి. అల్లా వచ్చినవివిధములయిన దేశభాషలలోనూ విజ్ఞానపు ఆధిక్యాన్నిబట్టిన్నీ నాగరకతలోని ప్రాశస్త్యాన్నిబట్టిన్నీ కొన్నికొన్ని భాషలు విశేష ఖ్యాతిని గడించడమే కాకుండా, అసలుప్రాకృతపు మూలం ఆభాషే యేయో అనేంత ప్రాముఖ్యాన్నికూడా పొందినవి. కాబట్టే ప్రాకృతవ్యాకరణకర్తలలో కొందరు - ప్రకృతిశ్శౌరసేనీ, (వరరుచి ప్రా. ప్రకాశ.) అని అనేవారు. దానికి వ్యాఖ్యాతగా వున్న భామహాచార్యుడు- అస్యా మాగధ్యాః ప్రకృతిశ్శౌరసేనీతి వేదితవ్యం- అని వ్యాఖ్యానం వ్రాశాడు. హేమచంద్రాచార్యుడు-

శ్లో. అకృత్రిమస్వాదుపదాం పరమార్థాభిధాయినీం,
సర్వభాషాపరిణతాం జైనీం వాచ ముపాస్మహే,

(గ.) ఏకరూపా హి భగవతోర్ధమాగధీభాషా వారిదవిముక్తవారిధారావదాశ్రయానురూపా పరిణమతి. (కావ్యానుశాసన)

తమ్హా అణాయిపాయియపయట్టభాసావిసేసఓ దేసీ-(దేశీనామమాల) అని అర్ధమాగధీభాషను (దీనినే నేడు పాళీ అంటున్నారు) సర్వభాషా (ప్రాకృత) మూలమని అంటాడు. ఆచార్యభరతుడు నాట్యశాస్త్రంలో-

శ్లో. మాగ ధ్యవంతిజా ప్రాచ్యా శూరసేన్యర్ధమాగధీ,
బాహ్లికా దాక్షిణాత్యా చ సప్త భాషాః ప్రకీర్తితాః.

అని ఎనిమిదిభాషలను ప్రాకృతభాషలో ముఖ్యంగా పేర్కొంటాడు. జినదాస మహత్తరుడు అనే పండితుడు

మగహద్ధవిసయభాసానిబద్ధం అద్ధమాగహం,
అహవా అట్ఠారసదేశీ భాసాణియయం అద్ధమాగహం.

అని, మగధార్ధవిషయ భాషానిబద్ధమైనది అర్ధమాగధమవుతుందనీ, లేదా అష్టాదశ దేశీభాషానియత మైంది కాన అర్ధమాగధం అవుతుందనీ అంటాడు. విష్ణు ధర్మోత్తరంలో కావ్యాలంకారంలోనూ-

శ్లో. దేశేషు దేశేషు పృథగ్విభిన్నం
న శక్యతే లక్షణత స్తువక్తుం,
లోకేషు యత్స్యా దపభ్రష్ట సంజ్ఞం.
జ్ఞేయంచ త ద్దేశవిధోఽధికారం (విష్ణు.ఖం 3. అ 7)
అపభ్రంశస్తు యచ్ఛుద్ధం తత్తద్దేశేషుభాషితం. (కావ్యాలంకారం)

అని అంటారు. సంస్కృతం ప్రాకృతం అపభ్రంశం - అని మూడే భాషలుగా సూచిస్తవి కొన్ని శాసనాలు. (ఇండియన్ ఆంటిక్వేరీ. 10-284, వలభీరాజుకు చేసినవిశేషణం.) సంస్కృతం ప్రాకృతం చాన్యదపభ్రంశ ఇతి త్రిథా- అంటాడు కావ్యాలంకారకర్త. దండిపండితుడు కావ్యాదర్శంలో-

శ్లో. తదేత ద్వాఙ్మయం భూయః సంస్కృతం ప్రాకృతం తథా,
అపభ్రంశశ్చ మిశ్రం చేత్యాహురార్యాశ్చతుర్విధం.

అని నాలిగింటికి పెంచాడు. వాగ్భటుడు దండిమాటలోని మిశ్రశబ్దానికి బదులు భూతభాషితాన్ని (పైశాచిని) చేర్చి నాలుగు భాషలంటాడు. భోజరాజు రెంటినీ ఉంచుకొని అయిదుభాషలంటున్నాడు. చండసేనుడు త్రివిక్రముడు సింహరాజు లక్ష్మీధరుడు (ఆంధ్రుడు, షడ్భాషాచంద్రికకర్త.) క్రమదీశ్వరుడు మార్కండేయుడు, హృషీకేశుడు మొదలయినవారి వ్యాకరణాలు చూస్తే ఆరుభాషలుగా స్పష్టపడుతుంది. ఈరీతిగానే కావ్యాలంకారకర్త రుద్రటుడు అమరచంద్రుడు జినదత్తుడు భోజుడు ఆచార్యహేమచంద్రుడు ఈ మొదలయిన అలంకారికులు కూడా ఆరు భాషలనూ పరిగణించినవారే. కాని ఇందులో చాలామంది సంస్కృతప్రాకృత మాగధీశౌరసేన్యపభ్రంశ పైశాచీభాషలనే ఆరుభాషలనీ, కొందరుమాత్రం భూత భాష వేరనీ అంటారు. వీని అన్నింటిలోకీ అర్ధమాగదీభాషకునూ పైశాచికి అపభ్రంశభాషకునూ మహారాష్ట్రిభాషకునూ విపులంగా వాఙ్మయం కనిపిస్తూ వున్నది. దండికవి మెచ్చుకొన్న సేతుబంధం మహారాష్ట్రి ప్రాకృతభాషలో వ్రాయబడినది. ఔపపతికసూత్రం భగవతీసూత్రం ప్రజ్ఞాపనాసూత్రం జ్ఞాతసూత్రం విపాకశ్రుతం మొదలయిన జైనవాఙ్మయగ్రంథాలున్నూ బౌద్ధగ్రంథాలయినత్రిపిటకాదులున్నూ ఈ భాషలోనే వ్రాశారు అంటారు. రాజప్రశ్నసూత్రం మొదలయినవి కూడా ఇందులోవే. అలంకారికగ్రంథకర్తోదాహరణంచేత తెలియబడే అబ్ధిమథనం భీమకావ్యం మొదలయినవిన్నీ బృహత్కథా సంగ్రహం మొదలయినవిన్నీ పైశాచీభాషకు

ఉదాహరిస్తూంటారు. ఆచార్యపుష్పదంతుని త్రిషష్టిగుణాలంకారం నాగకుమార యశోధరచరిత్రలూ శ్రీచంద్రునికథాకోశం ఆచార్యధవళుని హరివంశపురాణం మొదలయినవి అపభ్రంశవాఙ్మయంలో వ్రాయబడినవే. ఇవిగాక పైశాషలన్నింటి లోనూ నాటకాలంకారప్రబంధకథాచరితోపదేశస్తోత్రచ్ఛందోగ్రంథాలు అనేకంగా కనిపిస్తూ ఉన్నవి. ఉత్తరాధ్యయనసూత్రం దశవైకాళికసూత్రం పరమాత్మ ప్రకాశం ఆవశ్యకనిర్యుక్తి - మొదలయినగ్రంథాలు అనంతంగా కూడా ఉన్నవి. ఇల్లాగా ఈప్రాకృతం ఆరుప్రధానభాషలుగా మాత్రమే గాకుండా అష్టాదశ (18 రకాలగు) దేశిభాషలుగా కూడా పరిణమించింది. ఒక్క పరిణమించడమే కాదు. వైదుష్యప్రకర్షను చాటునప్పుడు కవులు అష్టాదశదేశీభాషావిజ్ఞానం అనేది ఒక యోగ్యతగా కూడా పేర్కొన్నారు. వాత్స్యాయనాదులు చతుష్షష్టికళలలో దీనినే దేశీభాషావిజ్ఞానమని ఒకకళగా పేర్కొన్నారు. కౌటిల్యుడు కూడా రాజ్యాంగంలో సయితం రాజులకూ మంత్రులకూ మాత్రమే కాకుండా గూఢపురుషులకు సైతం (అష్టాదశ) దేశీభాషావిజ్ఞానము ఆవశ్యక మనుచున్నాడు. గ్రంథములను పరిషత్తు లలో పఠించేకాలంలో- దేశీపాఠ్యమని ఒకరీతి కలదు. ఇది గాంధర్వకళతో పొత్తు కలిపికొన్నది ఇటీవల. కాబట్టి ప్రాకృతమనేది క్రమంగా సమిష్టికుటుంబములు చీలి వ్యష్టిగా పెఱిగి అనంతత్వాన్ని పొందినవిధంగానే ఆయా దేశభేదాలతో నెల కొని అనంతరత్నప్రభవ మైంది, అనంతత్వాన్ని పొందింది. చివఱకీనాటికి పూర్తి దేశభాషలుగా పరిణమించింది.

కువలయమాలకథ - పద్దెనిమిది దేశభాషలూ

విక్రమశకం 9వ శతాబ్దినాటిగ్రంథం కువలయమాలాకథ - అని ఒక ప్రాకృతకావ్యం వున్నది. అది ఒక చిత్రమైన గ్రంథం. దీన్ని రచించినవాడు జాబాలిపురపువాడు, క్షత్రియరాజకులోత్పన్నుడైన ఉద్యోతనుడు. కాని ఇతనికి దాక్షిణ్యచిహ్నసూరి అని మఱో పేరు కూడా వుంది. ఇది సకలకథ ఖండకథ ఉల్లావ కథ పరిహాసకథ వరకథ- అనే అయిదురకాల కథాలక్షణాలూ గుదిగుచ్చి శ్రీనాథ మహాకవివీథిలాగానో, లేదా వల్లభరాయలక్రీడాభిరామకథలాగానో దీనిని రచించా డంటారు భగవాన్దాసూ మొదలయినవారు. అందులో అతని కాలంలో ప్రచారంలో వున్న పద్దెనిమిదిదేశాలవారూ వారిదేశభాషలూ అతను పేర్కొన్నాడు. చదువరులు పరికింపవలసి యున్నది. ఈ గ్రంథకర్త ఈ కథలో-

కువలయమాలలో వుదాహరించిన ప్రాచీనులగు ప్రాకృతగ్రంథకర్తలు

I. (1) పాదలిప్తాచార్యుని—తరంగవతీకథ (ప్రా)
(2) ఛప్పణ్ణకుని-ఛేకపణితి (ప్రా)
(3) గుణాఢ్యుని-బృహత్కథ (ప్రా)
(4) వ్యాసుని-భారతం (సం)
(5) వాల్మీకి - రామాయణం - (ప్రాకృతసూత్రం)
(6) బాణకవి - కాదంబరి (సం)
(7) సాతవాహనుని - గాథాకోశం, లేక గాథాసప్తశతి (ప్రా)
(8) విమాలాంకుని - ప్రాకృతనిబంధం (ప్రా)
(9) దేవగుప్తుని (లేక ద్రోణుని) త్రిపురుష చరిత్రం (ప్రా)
(10) హరివంశకారుని - హరివంశపురాణం (ప్రా)
(11) సులోచనాకర్త - సులోచనాకథ (ప్రా)
(12) ప్రభంజనకవి - యశోధరచరిత్ర (ప్రా)
(13) ఆచార్య రవిశేణుడి - పదుమచరియ (ప్రా)
(14) భవవిరహాంకుని - సమరమృగాంక కథ (ప్రా)

అనే గ్రంథాలనూ గ్రంథకర్తలనూ పేర్కొన్నాడు. ఆయన ఉదాహరించిన దేశాలు—దేశభాషలు ఈ క్రిందివి పద్దెనిమిది:

II. (1) గొల్లదేశం - గొల్లభాషా
(2) మజ్ఝదేశం (మధ్యదేశం)- మజ్ఝభాషా (మధ్యదేశభాష)
(3) మాగహం (మాగధం)- మగధభాషా
(4) అంతవేతే (అంతర్వేది) దేశం— అంతవేతేభాషా
(5) కీరదేశం - కీరదేశభాషా,
(6) ఉక్కదేశం - ఉక్కదేశభాషా
(7) సింధుదేశం - సింధుదేశభాషా
(8) మారుయా (మార్వాడీ) దేశం—మారుయా భాషా
(9) గుజ్జర (ఘూర్జర) దేశం- భాషా
(10) లాడదేశం- (లాట) భాషా

(11) మాళవదేశం - మాళవభాషా
(12) కణ్ణాడయ (కర్ణాటక) దేశం - భాషా
(13) తాయిదేశం - తాయిభాషా (తమిళమా?)
(14) కోసలియదేశం- (కోసలియ) భాషా
(15) మరహట్ఠ (మహారాష్ట్ర) దేశం- భాషా
(16) ఆంధ్రదేశం - ఆంధ్రభాషా
(17) ఖసదేశం - ఖసభాషా
(18) పారస్‌దేశం - పారసిభాషా ఇంకా బర్బరాదిదేశాలని అన్నాడు.

[1]III. (1) జావ ధోయంతరే దిఠ్ఠం ఇమిణా అణేయ వణియ ప్పసార యాబద్ధ కయవిక్కయపఉత్త వడ్ఢమాణకలయలరవం హట్ట మగ్గంతి. తత్థ య పవిసమాణేణ దిఠ్ఠే అణేయదేసభాసాలక్షియే దేసవణియే జహా-

(2) కసిణే ణిఠ్ఠురవయణే బహుకసమరభుంజయే అలజ్జేయ,
అరరే త్తి ఉల్లవంతే అహ పేచ్ఛయీ గొల్లయే తత్థ.

(3) ణయణీదిసంధివిగ్గహపడుయే బహుజంపియే య పయిత్‌యే,
తేరే మేరే ఆఉ త్తి జంపిరే మజ్ఝదేసే యి.

(4) ణీహరియపోట్టదువ్వణ్ణ మడహయే సురయకేలి తల్లిచ్ఛే,
ఏ గేలే జంపుల్లే అహ పేచ్ఛయ మాగహే కుమరో.

---

1 III తత్ర యావ త్స్రోతాంతరే దృష్టోఽనేన అనేకవణిక్ప్రసారితాబద్ధక్రియవిక్రయ ప్రవృత్తివర్తమానకలకలరవో హట్టమార్గ ఇతి. తత్ర చ ప్రవిశతా దృష్టా అనేక దేశ భాషాలక్షితా దేశవణిజః. తద్యథా-

శ్లో (2) కృష్ణాన్ నిష్ఠురవచనాన్ బహుకసమరభుంజానా నలజ్జాం శ్చ,
అరరే ఇత్యుల్లపతోఽథ ప్రేక్షతే గొల్లకాం స్తత్ర.

(3) నయనీతిసంధివిగ్రహపటుకాన్ బహుజల్పకాం శ్చ ప్రకృత్యా,
తేరే మేరే ఆఓ-త్తి జల్పతో మధ్యదేశ్యాం శ్చ.

(4) నిస్సృతోదరదుర్వర్ణవామనాన్ సురతకేళి లిప్సాన్,
ఏగేలే-జల్పకా నథ ప్రేక్షతే మాగధాన్ కుమారః,

(5) కవిలే పింగళణయణే భోయణకహమేత్తదిణ్ణవావారే,
కిత్తో కిమ్మో జియ జంపిరే య అహ అంతవేతే య.
(6) ఉత్తుంగథూలఘోణే కణయవణ్ణే య భారవాహే య,
సరిప్పారి- జంపిరే కీరే కుమారో పలోయేయి.
(7) దక్షిణ్ణ దాణ పోరుస విణ్ణాణ దయావివజ్జియ సరీరే,
ఏహం తేహం చవతే టక్కే-ఉణ పేచ్ఛయి కుమారో.
(8) సలలియమిదుమందపయే గంధవ్వపియే సదేసగయచిత్తే,
చవుడయమే- భణిరే సుహవు అహ సేంధవే దిత్థో.
(9) వంకే జడేయ జడ్డే బహుభోయీా కఠిణపీణధూణంగే,
అప్పాతుప్పా- భణిరే అహ పేచ్ఛయి మారుయే తత్తో.
(10) ఘియలాలియ పుత్థంగే ధమ్మపరే సంధివిగ్గహం ణివుణే,
ణవురే భల్లవు- భణిరే అహ పేచ్ఛయి గుజ్జరే అపరే.
(11) ణ్హాఉల్లిత్తు విల్లిత్తే కయసీమంతే సుసోహియసుగత్తే,
ఆహమ్హ కాయి తుమ్హ మిత్తు- భణిరే పేచ్ఛయి లాడే 12....

---

(5) కపిలాన్ పింగళనయనాన్ భోజనకథామాత్రదత్తవ్యాపారాన్,
కిత్తో కిమ్మో జియ – జల్పాకా నథాంతర్వేద్యాం శ్చ.
(6) ఉత్తుంగస్థూలఘోణాన్ కనకవర్ణాంశ్చ భారవాహాం శ్చ,
సరిపారి – జల్పాకాన్ కీరాన్ కుమారః ప్రలోకయతి.
(7) దాక్షిణ్యదానపౌరుషవిజ్ఞానదయావివర్జితశరీరాన్,
ఏహం తేహం బ్రువాణాన్ టక్కాన్ పునః ప్రేక్షతే కుమారః.
(8) సంలలితమృదుమందపదాన్ గాంధర్వప్రియాన్ స్వదేశగతచిత్తాన్,
చఉడయమే – భణతః సుభగా నథ సైంధవాన్ దృష్టవాన్.
(9) వక్రాన్ జడాంశ్చ జాడ్యే బహుభోజినః కఠినపీనస్థూలాంగాన్,
అప్పాతుప్పా – భణతోఽథ ప్రేక్షతే మారవాం స్తతః.
(10) ఘృతలోలితపుష్టాంగాన్ ధర్మపరాన్ సంధివిగ్రహే నిపుణాన్,
ణపురే భల్లవు భణతోఽథ పేక్షతే గౌర్జరా నపరాన్.
(11) స్నాతోల్లిప్తవిలిప్తాన్ కృతసీమంతాన్ సుశోభితసుగాత్రాన్,
అహమ్హ కాహిం తుమ్హం మిత్తు – భణతః ప్రేక్షతే లాటీయాన్.

(13) ఉక్కుడదప్పే ప్పియమోహణే పయరోద్దే పయంగ వత్తియే,
ఆదిరి పొందిరి మనెరే-భణిరే పేచ్ఛయి కణ్ణాడయే అణ్ణే.

(14) కుప్పాసపాఉఅంగే మాసరుయిూ పాణమయణతాల్లిచ్ఛే,
ఇసి కిసి మిసిం భణమాణే అహ పేచ్ఛయి తాయియే అవరే.

(15) సత్తకళాపత్థత్తే మాణీ పియకోవణే కఢిణదేహే,
జలతలలే- భణమాణే కోసలయే పులహియే అవరే.

(16) దఢమడహసామలంగే సహిరే అహిమాణకలహసీలే య,
దిణ్ణల్లే గహిల్లే-ఉల్లవిరే తత్థ మరహట్ఠే.

(17) పియమహిళాసంగామే సుందరగత్తేయ భోయణే రోద్దే,
అటు పుటు రటుం-భణంతే ఆంధ్రే కుమారో పలోయేతి.

(18) ఇయ అట్ఠానదేసీభాసాఉ పులయియూణ సిరియత్తో,
అణ్ణాయిం య పులయేది ఖసపారసబబ్బరాదీయే.

(కువలయమాలాకథా. 131 పేజి)

---

(12) తనుశ్యామలఘుదేహాన్ కోపనా న్మానజీవినో రౌద్రాన్,
భాయవు బహిణి తుమ్హే భణతోథ మాలవీయాన్ దృష్టవాన్.

(13) ఉత్కటదర్పాన్ప్రియమోహనాన్ పదరౌద్రాన్ పతంగవృత్తీం శ్చ,
ఆదిరి పొండిరి మనిరే భణతః ప్రేక్షతే కర్ణాటకీయా నన్యాన్.

(14) కూర్పాసప్రావృతాంగాన్ మాంసరుచీన్ పానమదవతల్లిప్సాన్,
ఇసికిసి మిసిం భణంతోఽథ ప్రేక్షతే తాయికా నపరాన్.

(15) శాస్త్రకళాకుశలాన్మానినః ప్రియకోపనాన్ కఠినదేహాన్,
జలతలరే - భణతః కౌసలికాన్ప్రలోకతేఽపరాన్.

(16) దృఢలఘుశ్యామాంగాన్ సహమానా నభిమానకలహశీలాం శ్చ,
దిణ్ణల్లే గహిల్లే ఉల్లపత స్తత్ర మహారాష్ట్రీయాన్.

(17) ప్రియమహిళాసంగ్రామాన్ సుందరగాత్రాంశ్చ భోగినో రౌద్రాన్,
అటు పుటురటుం భణంతః ఆంధ్రా న్కుమారః ప్రలోకయతి.

(18) ఇత్యష్టాదశ దేశీభాషాః ప్రలోక్య శ్రీదత్తః,
అన్యాం శ్చ ప్రలోకయతి ఖస- పారస- బర్బరాదీన్.

(అని సంస్కృతచ్ఛాయ.) (కువలయమాలాకథ పేజి 131)

దీన్ని తాత్పర్యం ఇదీ (1) కొంచెందూరంలో ఈయన (ఉత్సవాన్నిసంద ర్శించే వత్సరాజు అనే రణాహస్తిరాజు) అనేకులగు వర్తకులతోనిండి కొనుగోలు అమ్మకంచేయడంలో బయలుదేరిన కలకలధ్వనిగల అంగడివీధిని చూస్తురు గదా- అక్కడ అనేక దేశభాషాలక్షితులయినవర్తకులు ప్రవేశిస్తూ వున్నారు. ఏల్లాగంటే- (2) కృశించినశరీరాలున్నూ నిష్ఠురమైనమాటధోరణీ అనేకంగా ఒట్టులూ తిట్టు లున్నూ లజ్జలేనిరూపులున్నూగలవారై - అరరే - అని మాట్లాడుకొనే గొల్లదేశం వారిని కుమారుడు అక్కడ చూచాడు. (3) నయంలో నీతిలో సంధివిగ్రహచాతు ర్యంలో నేర్పుగలిగి, సహజంగానే వాచాలకులుగా వుండే మధ్యదేశాలవారిని-తేరే, మేరే, ఆవు - అని మాటలాడుతూపుండగా చూచాడు. (4) పొట్టలు పైకుబికి, పొట్టిగా కురూపులుగాను సురతకేళిలాలసులుగాను వున్నమగధదేశంవారిని ఆరాచ బిడ్డడు - ఏగేలే అని మాట్లాడుతూ వుండగా చూచాడు. (5) కపిలవర్ణంగలిగి పచ్చనికన్నులతో భోజనకథామాత్రవ్యాపారంగల అంతర్వేదిదేశపు జనులను-కిత్తే కిమ్మె జియ - అని అనుకొంటూ వున్నవారిని వీక్షించాడు. (6) పొడుగ్గా లావె క్కినముక్కులూ అపరంజివంటిమేనిచాయలూ గల్గి బరువులను అనాయాసంగా మోయగలకీరదేశప్రజలను-సరి, పారి అనుకొంటూవస్తూవున్నవారిని కుమారుడు నిరీక్షించాడు. (7) దాక్షిణ్యంగానీ దానంగానీ పౌరుషంగానీ విజ్ఞానంగానీ దయ గానీ- లేనేలేనిశరీరాలతో - ఏహం తేహం - అనుకుంటూవున్నఉక్క దేశస్థులను విలోకించాడు. (8) సుకుమారంగానూ మృదువుగానూ మెల్లగానూ నడకలు సాగిస్తూ సంగీతమంటే ప్రియపడుతూ స్వదేశంపైనే మనసుపెట్టుకొని - చఉద యమే అనుకొంటూ వచ్చే అందమైన సింధుదేశపువారిని దర్శించాడు. (9) వంక రలు వంగి, దుక్కలుగా కదలలేకుండా వుండి, విస్తారం తిండిపోతులవడంచేత, గట్టిగాకొవ్వెక్కినస్థూలశరీరాలతో అప్పాతుప్పా అనుకొంటూ వస్తూన్న మారువ దేశంవారిని కన్నెత్తి పరికించాడు. (10) నెయ్యిగారుతూ పుష్టిఅయిన అవయవా లతో ఒప్పినవారై, ధర్మంవిషయంలో ఆసక్తి సంధివిగ్రహాలు పొసగించడంలో నేర్పు కలిగి- ణవు- రే భల్లఉ ?- అంటూ వస్తూన్నగూర్జరదేశీయులను చూచాడు. (11) చక్కగా స్నానంచేసి గంధాలు పూసికొని తలలు దువ్వుకొని, అందంగా అలంకరించుకొన్న శరీరాలతో- ఆహమ్హ కాయి తుహం మిత్తు- అని చెప్పుకొంటూ వస్తూన్న లాటదేశీయులను ఆ రాచబిడ్డ వీక్షించాడు. (12) సన్ననివీ శ్యామల వర్ణంగలవీ అయినదేహాలతో ముక్కోపులుగానూ అభిమానశాలులుగానూ కోపం

వస్తే రౌద్రాకృతులుగాను ఒప్పుతూ భావు అబహిణీ తుమ్హే అనుకుంటూ వస్తూన్న మాళవదేశంవారిని కన్నారా కాంచినాడు. (13) హద్దుమీరిన దర్పంతో ప్రియమైె మోహనంగా వుండేశరీరాలుగలిగి, మాటల్లో రౌద్రం వెల్లడిస్తూ పతంగవృత్తులుగా (గాలిపడగల్లా) వుండి- ఆదిరి పోండి మనిరే- అని మాటాడుకొనే కర్ణాటకదేశీయులను చిత్రగించాడు. (14) కుప్పసంతో ఒళ్ళంతా కప్పేసికోని, మాంసం అంటే లొట్టలువేస్తూ పానం మన్మథవిహారం అంటే లాలసపడుతూ- ఇసి కిసి మిసి- అని చెప్పుకొంటూ వచ్చే తాయికదేశస్థులను విలోకించాడు. (15) శాస్త్రాలూ కళలూ- వీటిల్లో ప్రసిద్ధికెక్కి, మానవంతులూ కోపప్రియులూ గట్టి శరీరాలుగలవారూ అయి - జల తల వే- అనుకుంటూ వస్తూన్న కోసలికులను (కోసలదేశంవారిని) కూడా విలోకించాడు. (16) గట్టిదనమూ లఘుత్వం (లాఘవం-తేలికా) గల శ్యామలశరీరాలతో మానవంతులూ అభిమానవంతులూ కలహశీలురూగా వుండే మహారాష్ట్రదేశీయులను దిణ్ణలే గహిల్లే - అనుకొనేవారిని కన్నారా చూచినాడు. (17) అందగత్తెలన్నా అథవా యుద్ధరంగమన్నానూ సమానంగా ప్రేమించే వాళ్ళున్నూ అందమైన శరీరాలు గలవాళ్ళున్నూ తిండిలోదిట్టలున్నూ అయిన ఆంధ్రులు-అటూ పుటూ (పెట్టూ - కాబోలు ?) రటూ (రట్టూ-ఏమో)అనుకొంటూ వస్తూండగా చూచాడు. (18) ఇల్లాగా అష్టాదశవిధాలయిన (పద్దెనిమిదిరకాలయిన) దేశీభాషలను మాటలాడే [అష్టాదశదేశాల] వారినీ ఆ శ్రీదత్తుడు చూచి, ఇంకానూ తక్కిన ఖస పారసీ బర్బరాది దేశబాషలను మాట్లాడే వారిని చూస్తూ వున్నాడు - అని భావం.

ఈ పైనిచూపిన సందర్భంవల్ల 18 రకాలదేశభాషలవారు ప్రసిద్ధంగా వుండే వారని మనకు బోధపడుతుంది. కువలయమాలాకథను వ్రాసిన దాక్షిణ్యచిన్హసూరి తన జీవితకాలాన్ని స్పష్టంగానే-

శ్లో. సగకాలే వోలీణే వరిసాణ సయేహిం సత్తయిం గయేహిం,
ఏగదిణేణూణేహిం ఏస సమత్తా వరణ్హమ్మి. (వి.శ. 835)

అని చెప్పుకొన్నాడు. కాన నాటి కాలంలో ఈ పద్దెనిమిదిభాషలూ ప్రాముఖ్యం పొంది ఉన్నవి- అనడంలో ఏమాత్రమూ సాహసవచనం లేదనవచ్చును.

ఆలంకారికులు - భాషాభేదప్రయోగనిబంధనం

సంస్కృతంలో మహర్షి భరతుడు (నాట్యశాస్త్రకర్త) మొదలుకొని విశ్వనాథకవిరాజుదనుకను గల ఆలంకారికగ్రంథకర్తలలో - చాలామంది దృశ్యకావ్యలక్షణములను నిర్వచించేటప్పుడు ఆయాపాత్రల గుణశీలగౌరవాల ననుసరించి ప్రయోగింపదగ్గ భాషాభేదం కూడా నిబంధించారు. అందులో నాట్యశాస్త్రం వ్రాసిన భరతమహర్షి -

శ్లో. ధీరోద్ధతే ధీరలలితే ధీరోదాత్తే తథైవ చ,
ధీరప్రశాంతే చ తథా పాఠ్యం యోజ్యం తు సంస్కృతమ్.
ఐశ్వర్యేణ ప్రమత్తస్య ఐశ్వర్యేణాఽప్లుతస్యచ,
దారిద్ర్యేణ ప్రమత్తస్య దారిద్ర్యేణాప్లుతస్య చ.
ఉత్తమస్యాపి బ్రువతః ప్రాకృతం సంప్రయోజయేత్,
వ్యాజలింగప్రతిష్ఠానాం శ్రమణానాం తపస్వినాం.
భిక్షుచక్రచరాణానాం చ ప్రాకృతం సంప్రయోజయేత్,
బాలే గదోపసృష్టే చ స్త్రీణాం చ ప్రకృతౌ తథా.
నీచే మత్తే సలింగే చ ప్రాకృతం పాఠ్యమిష్యతే,
పరివ్రాణ్మునిలింగేషు వాక్యేషు శ్రోత్రియేషు చ,
ద్విజా యే చైవ లింగస్థా స్సంస్కృతం తేషు యోజయేత్.

అని ధీరోద్ధతాదినాయకులకు నల్వురకున్ను వర్ణాశ్రమచిహ్నాలు గల బ్రాహ్మణులు పరివ్రాజకులు తపస్వులు శ్రోత్రియులు మున్నగువారికిన్నీ సంస్కృతం ప్రయోగించవలయు ననీ, ఐశ్వర్యమత్తులు ఐశ్వర్యప్లుతులు దారిద్ర్యంచేత ప్లుతులు మత్తులూ అయినవారు - వీరు ఉత్తమపాత్రలుగా వున్నా ప్రాకృతమే ప్రయోగించాలనీ ఇత్యాది నియమం ఆయన చేస్తున్నాడు. ఇంతమాత్రమే కాకుండా ఆయనే - ఆనాట్యశాస్త్రంలోనే -

శ్లో. మాగధ్యవంతిజా ప్రాచ్యా శూరసేన్యర్ధమాగధీ,
బాహ్లీకీ దాక్షిణాత్యా చ సప్త భాషాః ప్రకీర్తితాః.

మాగధీ తు నరేంద్రాణాం అంతఃపురనివాసినాం.
చేటానాం రాజపుత్రాణాం శ్రేష్ఠినాం చార్ధమాగధీ.
ప్రాచ్యా విదూషకాదీనా ధూర్తానా మ ప్యవంతిజా,
నాయికానాం సఖీనాం చ శూరసేనావిరోధినీ.
యోధ నాగరకాదీనాం దాక్షిణాత్యాథ దీవ్యతాం,
బాహ్లీక భాషోదీచ్యానాం ఖసానాం చ స్వదేశజా.
శబరాణాం శకాదీనాం తత్స్వభావ శ్చ యోగణః,
శకారభాషా యోక్తవ్యా చండాలీపుల్కసాదిషు.
అంగారకారవ్యాధానాం కాష్ఠయంత్రోపజీవినాం,
యోజ్యా శబరభాషా తు కించి ద్వానౌకసీ తథా.
గవాశ్వాజావికోష్ట్రాది ఘోష స్థాననివాసినాం,
ఆభీరోక్తి శ్శాబరీ వా ద్రావిడీ ద్రావిడాదిషు.
సురంగాఖనకాదీనాం సౌండీ కారాగ్రరక్షిణాం,
వ్యసనే నాయకానాం స్యా దాత్మరక్షాసు మాగధీ.
న బర్బరకిరాతాంధ్రద్రవిడాద్యాసు జాతిషు,
నాట్యప్రయోగే కర్తవ్యం కావ్యం భాషాసమాశ్రయమ్.

మాగధి అవంతి ప్రాచ్య శూరసేని అర్ధమాగధి బాహ్లీకి దాక్షిణాత్య—అని ఏడుభాషలున్నవనిన్నీ రాజులు అంతఃపురనివాసులూ వీరికి మాగధీభాషా, చేటులు రాచబిడ్డలు శ్రేష్ఠులు - వీరికి అర్ధమాగధీ భాషా ప్రయోగించవలెననిన్నీ, విదూషకులకు ప్రాచ్యభాషానూ ధూర్తులకు అవంతిన్నీ, నాయికలకు వారిచెలికత్తెలకూ శూరసేనినీ, యోధనాగరకాదులకున్ను జూదరులకున్నూ దాక్షిణాత్యభాషయున్ను, బాహ్లీకులు ఉదీచ్యులు ఖసదేశస్థులకు వారిదేశభాషా, శబరులు శకపహ్లవులూ ఆలాంటి యితరులూ వీరికి చండాలురు బోయలూ వీరికి శబరభాషా (చెంచులు బోయలుమున్నగువారిభాష)నూ, బొగ్గులుచేయువారు వేటరులు గుఱ్ఱపువారు, కట్టెలు యంత్రాలు జీవికగా కలవారూ గొల్లలు ఒంటెలవారు మేకలమందలవారు వీరికి ఆభీరభాషయున్నూ [శబరభాషయైననుకానీ] ఒడ్డెలు ఉప్పర్లు

కసాయివారు తలారులు ద్రావిళ్ళు - వీరికి ద్రావిడభాషనూ, ఉత్తమనాయకులకు వ్యసనకాలంలో ఆత్మరక్షణలో మాగధిన్నీ వాడవలయు నని న్నీ - బర్బరులు కిరాతులు ఆంధ్రులు (ఇంకా అప్పటికి నాగరకత రాలేదేమో) ఇల్లాంటి జాతుల భాష వాడరాదనిన్నీ అన్నాడు. సాహిత్యదర్పణకర్త విశ్వనాథకవిరాజు సైతమూ.

శ్లో. పురుషాణా మనీచానాం ప్రాకృతం సంస్కృతాత్మనామ్,
శౌరసేనీ ప్రయోక్తవ్యా తాదృశీనాం చ యోషితామ్.
ఆసా మేవ తు గాథాసు మహారాష్ట్రీం ప్రయోజయేత్,
అత్రోక్తా మాగధీభాషా రాజాంతః పురచారిణామ్.
చేటానాం రాజపుత్రాణాం శ్రేష్ఠానాం చార్ధమాగధీ,
ప్రాచ్యా విదూషకాదీనాం ధూర్తానాం స్యాదవంతిజా.
యోధనాగరకాదీనాం దాక్షిణాత్యాహి దీవ్యతామ్,
శబరాణాం శకాదీనాం శాబరీం సంప్రయోజయేత్.
బాహ్లీకభాషోదీచ్యానాం ద్రావిడీ ద్రావిడాదిషు,
ఆభీరేషు తథాభీరీ చాండాలీ పుక్కసాదిషు.
ఆభీరీ శాబరీచాఽపి కాష్ఠ పాత్రోపజీవిషు,
తథైవాంగారకారాదౌ పైశాచీ స్యా త్పిశాచవాక్.
చేటీనా మప్యనీచానామపి స్యా చ్ఛౌరసేనికా,
బాలానాం షండకానాం చ నీచగ్రహవిచారిణామ్.
ఉన్మత్తానాం ఆతురాణాం సైవ స్యా త్సంస్కృతం మహత్,
ఐశ్వర్యేణ ప్రమత్తస్య దారిద్ర్యోపద్రుతస్యచ.
భిక్షువల్కధరాదీనాం ప్రాకృతం సంప్రయోజయేత్,
సంస్కృతం సంప్రయోక్తవ్యం లింగినీ షూత్తమాసు చ.
దేవీ మంత్రిసుతా వేశ్యా స్వపి కైశ్చిత్త థోదితమ్,
యద్దేశ్యం నీచపాత్రం స్యాత్తద్దేశ్యం తత్ర భాషితం.
కాల్యతశ్చోత్త మాదీనాం కార్యా భాషావిపర్యయః,
యోషిత్సఖీబాలవేశ్యాకితవాప్సరసాం తథా.

వైదగ్ధ్యార్థం ప్రదాతవ్యం సంస్కృతం చాంతరాంతరా–
[సాహిత్యదర్పణం, 6 పరిచ్ఛేదం, కారిక 158–169]

అని భరతాచార్యునిమాటలనే కొద్దిభేదాలతో అనుకరిస్తాడు. అచ్చం ప్రాకృత పాత్యాలతో వుండే సట్టకాదులుకూడా ఆకాలంలో వుండేవి. గ్రంథకర్తలు ఇన్ని భాషలలో పరిశ్రమం చేయడం సాధ్యంకాదనికాబోలు భరతమహర్షి అచ్చం ఒక్క సాధారణప్రాకృతాన్నే మార్చుకొని ప్రయోగించడానికి సూత్రం కూడా చెబుతున్నాడు చూడండి.

ప్రాకృతం దేశభేదానుసారంగా మార్చుకొనేవిధం కూడా వుండేది

శ్లో. జాతిష్వేతాసు సర్వాసు శుద్ధాసు చ ద్విజోత్తమాః,
శౌరసేనీం సమాశ్రిత్య భాషా కార్యా తు నాటకే.
అథవా ఛందతః కార్యా దేశభాషాప్రయోక్తృభిః,
గంగాసాగరమధ్యేతు యేదేశా స్సంప్రకీర్తితాః.
ఏకారబహుళాం తేషు భాషాం తజ్ఞః ప్రయోజయేత్,
వింధ్యసాగర మధ్యే తు యే దేశాః స్మృతి మాగతాః.
నకారబహుళాం తేషు భాషాం తజ్ఞః ప్రయోజయేత్,
హిమవత్సింధుసౌవీరా యే చ దేశా స్సమాశ్రితాః.
ఉకారబహుళాం తజ్ఞః తేషు భాషాం ప్రయోజయేత్,
సురాష్ట్రావంతిదేశేషు వేత్రవత్యుత్తరేషు చ.
యే దేశా స్తేషు కుర్వీత చకారబహుళా మిహ,
చర్మణ్వతీనదీపారే యే చార్బుదసమాశ్రితాః.
తకారబహుళాం నిత్యం తేషు భాషాం ప్రయోజయేత్.
ఏవం భాషావిధానం తు కర్తవ్యం నాటకాశ్రయం.
అత్రనోక్తం మయా యచ్చ లోకా ద్గ్రాహ్యం బుధైస్తు తత్.

"ఈ చెప్పిన వివిధజాతులందు శౌరసేనిని ఆశ్రయించి కానీ, లేదా ఆయా దేశభాషాప్రయోక్తల యభిరుచిని పట్టిగానీ భాషాభేదమును కూర్చవలెను. గంగా

సాగరమధ్యనున్న దేశాలపాత్రలకు ఏకారబహుళమైన ప్రాకృతాన్నీ, వింధ్య సాగర మధ్యదేశాలవారికి నకారబహుళమైన భాషనూ, హిమవత్సింధు సౌవీర దేశాలవారికీ వారికి చుట్టుప్రక్కలనున్న వారికీ ఉకారబహుళమైనభాషనూ, సురాష్ట్రా వంతి దేశాలవారికీ వేత్రవతీనదికి ఉత్తరపువైపునగల దేశాలవారికీ చకారబహుళ మైనభాషనూ, చర్మణ్వతీ నదికి ఆవలనుండేవారికీ అర్బుదదేశవాసులకూ తకార బహుళమైన ప్రాకృతభాషనూ వాడవలెను. ఈరీతిగా భాషానిబంధనం నాటకాలలో చేసికోవాలె. నేను చెప్పకుండా వదలింది ఏదైనా వుంటే. లోకంలోని వాడుకా మర్యాదా అనుసరించి పండితులు తెలిసికోదగును" అని పైబంతులకు తాత్పర్య మేర్పడుతున్నది. సంస్కృతాలంకారశాస్త్రంలో రీతులు ఈ దేశభేదాలవల్లే ఏర్పడి వుంటాయి.

పూర్వం పండితులు ప్రావీణ్యం కొఱకేనా దేశభాషలు చదివేవారు - అనడానికి నిదర్శనం.

ప్రాచీనపండితులు కొందరు ప్రాకృతాదిదేశభాషలను ఈసడించుకొన్నా కొందరుకొందరు చక్కగా చదివేవారు. రాజుల ఆస్థానాలలో చారులూ గణికులూ వాగ్జీవకులూ కుశీలవులూ తప్పకుండా పఠించేవారు. పాఠశాలలూ కళాశాలలూ మొదలయిన విద్యాసంస్థలలో కూడా దేశభాషలలో బోధించే ఆచార్యులుండేవారు. సమస్తదేశభాషలూ సమస్తదేశ లిపులూ నేర్చిఉండడం వాటిలో కావ్యగోష్ఠీ ప్రసంగాదులు సభలు జరిపి సత్కరించడాలున్నూ ఉండేవి. భారతావని భాగ ధేయం విపరీతంగా వుండడంవల్ల అన్నీ మారిపోయినవి. ఈ విషయాలు నిరూపించే ఉదాహరణాలను కొన్నింటిని మనవిచేస్తాను.

(1) వ్యాసమహర్షి-మహాభారతంలో శాంతిపర్వం 46 అధ్యాయంలో- శ్లోకం 106—

నానాచర్మభి రాచ్ఛన్నా నానాభాషా శ్చ భారత,
కుశలా దేశభాషాసు జల్పంతోన్యోన్య మీశ్వరాః.

(2) భరతమహర్షి-నాట్యశాస్త్రం, అధ్యా 17 శ్లో. 46-47 -

అథవా చ్ఛందతః కార్యా దేశభాషాప్రయోక్తృభిః,
నానాదేశసముత్థం హి కావ్యం భవతి నాటకే.

(3) వాత్స్యాయనమహర్షి- కామసూత్రంలో [1-4-50] -

నాత్యంతం సంస్కృతే నైవ నాత్యంతం దేశభాషయా,
కథాం గోష్ఠీషు కథయన్ లోకే బహుమతో భవేత్.

(4) బృహత్కల్పము -

నాణాదేసీకుశలో నాణాదేసీకవ్వస్స సుత్తస్స,
ఆలావేయాత్థకుశలో హోయీ తయోణేణ గంతవ్వం.

(5) విష్ణుధర్మోత్తరము :-

సంస్కృతైః ప్రాకృతై ర్వాక్యైః య శ్శిష్యమనురూపతః,
దేశభాషా ద్యుపాయై శ్చ బోధయై త్స గురుఃస్మృతః.

(6) విపాకశ్రుతసూత్రము :- అ 2, సూ. 8.

తత్థ ణం వాణియాగమే కామజ్ఝయా ణామ గణియా బావత్తరి కళాపండియా చవుసట్ఠిగణియా గుణోవేయా ఏగూణతీసవి సేసే రమమాణీ ....అట్ఠారసదేసీభాసావిసారయా.

(7) శూద్రకకవి- మృచ్ఛకటిక - అంకం 6-

చందనకః- అరే! కో అప్పచ్ఛయో తుహ? వయం దక్ఖిణత్తా అవ్వత్థభాసిణో ఖస- ఖత్తిఖడ- ఖడత్థే - కిలయ - కణ్ణాట- కణ్ణప్పావరణయ- దవిడ- చోల- చీణ- బర్బర- ఖేర - ఖానముఖ - మదుఘాత ప్రభృతీనాం మ్లేచ్ఛజాతీనాం అనేకదేశభాషాభిజ్ఞాః యధేష్టం మంత్రయామో- దిట్ఠో దిట్ఠా దిట్ఠంవా అజ్జోఅజ్జువ కిం శబ్దవిచారః.

(8) బాణకవి- కాదంబరి (పుట 102)-

శిక్షితాశేషదేశభాషావిశేషేణ సర్వలిపిజ్ఞేన- ఇత్యాది.

(9) విశాఖదత్తుడు - ముద్రారాక్షసంలో-

ప్రయుక్తాశ్చ స్వపక్షపరపక్షయో రనురక్తాపరక్తజనజిజ్ఞాసయా బహువిధదేశభాషావేషాచార సంచారవేదినో నానావ్యంజనాః ప్రణిధయః. (1-9)

(10) దశరూపకమునందు -

శ్లో. దేశభాషాక్రియావేషలక్షణైః స్యుః ప్రవృత్తయః,
లోకా దేవావగమ్యైతా యథౌచిత్యం ప్రయోజయేత్.
యద్దేశం నీచపాత్రం స్యాత్తద్దేశం తస్యభాషితమ్–ఇత్యాది.

మిశ్రభాషలతో కవిత్వం చెప్పడం ఒక గొప్పగా భావించడం కూడా ఆకాలంలో వుండేది

కొందరుకొందరు కవులు రెండేసి మూడేసి భాషలు కలిపి కవిత్వం చెప్పడం కూడా ఒకకళ అనిన్నీ తెలుస్తుంది గ్రంథాలవల్లను. రాజశేఖరమహాకవి తాను రచించిన కావ్యమీమాంసలో ప్రాచీనులశ్లోకం ఒకటి ఉదాహరించి ఈ విషయాన్ని రుజావుచేసినాడు. చూడండి -

శ్లో. ఏకోర్థ స్సంస్కృతోక్త్యా స సుకవిరచనః ప్రాకృతేనాపరస్మిన్
అన్యోపభ్రంశగీర్భిః కిమపర మపరో భూతభాషాక్రమేణ,
ద్విత్రాభిః కోఽపివాగ్భిర్భవతి చతసృభిః కించ కశ్చిద్వివేక్తుం
యస్యేత్థం ధీః ప్రసన్నా స్నపయతి సుకవే స్తస్య కీర్తి ర్జగంతి.

ఈ రీతిగానే విశ్వనాథకవిరాజు కూడా దర్పణంలో అంటున్నాడు చిత్తగించండి -

శ్లో॥ సంస్కృతే నైవ కేఽప్యాహుః ప్రాకృతే నైవ కేచన,
సాధారణ్యాదిభిః కేచి త్కేఽచన మ్లేచ్ఛభాషయా.

అని. మఱిన్నీ రాజశేఖరకవీ, భోజరాజు మున్నగు ఆలంకారికులు మఱికొందరూ కూడా -

సంస్కృతే నైవ కోఽప్యర్థః ప్రాకృతే నైవ చాపరః,
శక్యో రచయితుం కశ్చి దపభ్రంశో న జాయతే.

అన్నారు. ఉదాహరించారు కూడా మఱికొందరు ఆల్లాగంటి శ్లోకాలను అనేకంగా; మచ్చుకు వకటి మాత్రమే -

శ్లో. అకట గుమటీచంద్రజ్యోత్స్నాః కళంకియకోయిలో
లవయియ ముహుర్యామ్యోవాయు ర్నివారయవాయియా,
అవి సఖి అలా రక్తాశోక స్తవాఽపి మనోముదే
నకజనకజం మానేనా ద్య ప్రియంప్రతి జాహుదా.

వివిధ దేశాలవారూ వివిధంగా భాషల్లో పరిశ్రమించేవారు వారివారి అభిమానానుసారం

సంస్కృతప్రాకృతాలలో సాధారణంగా అందరూ పూర్వకాలాన పరిశ్రమం చేస్తూవచ్చినా ఆయాదేశాలవారికి కొందరికొందరికి కొన్నికొన్ని దేశభాషలందే అభిమానం వుండేదని, [అంటే ఒక్కొక్కదేశంవారు ఒక్కొక్కభాషా పాండిత్యాన్ని హెచ్చుగా గౌరవించేవారని] కూడా గ్రంథాలను పట్టి తెలుస్తుంది- రాజశేఖరమహాకవి - గౌడాద్యాః సంస్కృతస్థాః - అనే శ్లోకంలో, గౌడదేశీయులు సంస్కృతంలోనే హెచ్చుగా కృషిచేస్తారనిన్నీ, లాటదేశంవారు ప్రాకృతంలోనే మిక్కుటంగా పరిశ్రమంచేస్తారనిన్నీ, మరుదేశంవారున్నూ టక్కదేశంవారున్నూ భాదానకలున్నూ అపభ్రంశంతో మిశ్రమమైన భాషాపరిశ్రమను చేసేవారనిన్నీ, అవంతిదేశస్థులూ పారియాత్రదేశీయులూ దరపురజాలతోసహా - వీరందరున్నూ పైశాచీభాషలోనే పరిశ్రమంచేసేవారనిన్నీ, మధ్యదేశానికి చెందినకవి, అన్నిభాషలకూ మధ్యగా అన్నిభాషలలోనూ సమానంగానే కవితావ్యవసాయం చేసేనేర్పు కలవాడనిన్నీ - సూచిస్తాడు. మఱిన్ని ఆయన అందే (అంటే కావ్యమీమాంసలో) సంస్కృతంతో కలిపి అపభ్రంశవాఙ్మయాన్ని అతిలలితంగా ఉచ్చరించు నేర్పు అలవరచుకోవలె ననీ, ప్రాకృతభాషనున్నూ పైశాచీభాషనున్నూ అంతకంటేనూ ఇనుమడించిన సౌష్ఠవంతో (మార్దవంతో) చదువవలసి వుంటుందనీ ఇత్యాది విషయాలు చక్కనిధోరణితో తెలుపుతున్నాడు. ఎంతచక్కని అనుభవమూ !!

జైనబౌద్ధమతాలవారూ—ప్రాకృతాభివృద్ధీ

విదేశస్థులూ స్వదేశస్థులూ అయిన చరిత్రకారులు అంటూవుంటారు- భారత వర్షం ఒక చమత్కారమైన దేశం అని, అందులో ఏ ఉద్యమం వృద్ధిపొందినా మతసంబంధం తప్పకుండా వుంటుందని. సంస్కృతప్రాకృతభాషల ఉత్పత్తి వికాసాల దశాపరిణామాలను వర్ణించేవారు కూడా ఈ మాటలే సెలవిస్తూ ఉంటారు తరుచుగా. ఆర్యసంప్రదాయంవారి మతపునీడను సంస్కృతం వివిధశాఖలతో రూఢమై బ్రహ్మాండమైన ఆకారంతో ఎల్లా నెలకొన్నదో, ప్రాకృతం కూడా జైనబౌద్ధమతాలవారి అండను అంతటిసుస్థితిని పొందింది. ఆ మతాలవారిని నేటికి గూడా ఆర్యమతంవారు విగానానికి పాలుపరుస్తూ వున్నా, ఒకప్పుడు వారు అచ్చం భారతవర్షంలోనేగాక ఖండఖండాంతరాలలో గూడా తమతమ మతసంప్రదాయాలను వ్యాపింపచేశారు. ఆర్యమతాలవారు సంస్కృతాన్ని చేపట్టి సంస్కృత ప్రజ్ఞలను కూడగట్టికొని రాగలిగితే, వారు ప్రాకృతభాషలను చేపట్టి ప్రాకృత ప్రజ్ఞలను అనుగ్రహించి ఉద్ధరించారు. ఒకరిది కలవారికే కలిగించడం ధర్మమైతే, రెండోవాడికి లేనివారి లేమిని తొలగించడమే పరమార్థంగా ఏర్పడ్డది. నామట్టుకు నాకు—ఒక మహానుభావుడు చెప్పినట్లుగా—

శ్లో. పక్షపాతో న మే వీరే న ద్వేషః కపిలాదిషు,
యుక్తిమ ద్వచనం యస్య తస్య కార్యః పరిగ్రహః.
(రాజేంద్రకోశకర్త.)

జైనబౌద్ధమతాలూ వారభివృద్ధిచేసిన ప్రాకృతభాషా అంటే పక్షపాతంగానీ, ఆర్యసంప్రదాయం వారూ వారు అభివృద్ధిచేసిన సంస్కృతభాషా - అంటే ద్వేషం గానీ లేదు. ఉభయమూ భారతవర్షానికీ భారతీయులకూ అమోఘంగా సేవచేసినట్టివే. ఒకప్పుడు అపరిమితంగా అభివృద్ధి కాధారభూతములుగా ఉన్నవే కాని మరొకటికాదు. విషయంయొక్క ఉత్పత్తివికాసాదిదశలను వివరించే బాధ్యతతో వున్నందుననే ఉన్నస్థితిని తెల్పవలసి వస్తున్నది. కాబట్టి జైనబౌద్ధమతాలవారు ప్రాకృతానుగ్రహం కోసం- చేసిన ప్రజాసేవను దిఙ్మాత్రంగా చూపుతాను.

(i) **జైనమతమువారిలో** - గ్రంథవ్యాఖ్యాతలు గ్రంథకర్తలూ - కవులూ మున్నగువారు-

1. **మలయగిర్యాచార్యుడు** :- ఈయన ఆచార్య హేమచంద్రునికి సమకాలికుడు. అనేకంగా జైనగ్రంథాలకు వ్యాఖ్యానాలు సంస్కృతంలోనూ ప్రాకృతంలోనూ కూడా వ్రాసి ఆ కాలంలో చాలా ప్రజాసేవ చేసినవాడు. ఆవశ్యకబృహద్వృత్తి, క్షేత్రసమాసటీక, చంద్రప్రజ్ఞప్తివ్యాఖ్య, జీవాభిగమవృత్తి, జ్యోతిష్కరండటీక, నందిటీక - మొదలయిన మహావ్యాఖ్యానాలను గ్రంథతః అర్థతశ్చ విపులమైనవాటిని 15 గ్రంథాలను వ్రాశాడు. విక్రమశకం 12వ శతాబ్ది ఆరంభంవాడు. చాలా ప్రామాణికుడు.

2. **హరిభద్రసూరి** ;- ఈయన్ను విరహాంకహరభద్రసూరి అనికూడా అంటారు. విక్రమశకం 9వ శతాబ్దివాడు. అనుయోగద్వారటీక, ఆవశ్యకబృహద్వృత్తి, ఉపదేశపదం మొదలయిన గొప్ప గ్రంథాలకు 15 టికి మహాప్రజ్ఞతో వ్యాఖ్యానాలు వ్రాసి ప్రజలకు సౌకర్యం కలిగించి విజ్ఞానాన్ని ఇచ్చినాడు. ఈయనగ్రంథాలలో సమరాయిచ్చకహ (సమరాదిత్యకథ) బాణునికాదంబరిని కూడా గ్రంథవిస్తృతిలో గుణగౌరవంలో మించుతుంది అనడం అతిశయోక్తికాదు. గొప్ప నైయాయికుడూ శాబ్దికుడూనూ.

3. **అభయదేవసూరి** :- ఈయన మహాతార్కికుడు. అనేకాంతజయపతాకకు వ్యాఖ్య వ్రాశాడు. దాదాపు 10 వేల గ్రంథం. వాదమహార్ణవం అని ఒక మహాగ్రంథంకూడా ఈయనది ఉండేదంటారు. ముంజరాజుసభలో ఈయన శిష్యుడు ధనేశ్వరసూరి వాదివిజయంచేశాడు. కాబట్టి 10 శతంలో (విక్రమశకంలో) వుండినవాడంటారు. జ్ఞాతవృత్తి మొదలయిన పదిగ్రంథాలు ఈయన వ్రాశాడు.

4. **తిలకాచార్యుడు** :- ఈయనా అనేకగ్రంథాలకు వ్యాఖ్యలు వ్రాసి మత ప్రచారం సాగించాడు. ప్రసిద్ధుడు.

5. యశోదేవసూరి, శ్రీచంద్రుడు, సంగ్రామసింహుడు, సాధారణసిద్ధసేనసూరి, పూర్ణభద్రగణి, దేవభద్రసూరి, హేమప్రభసూరి మొదలయినవారు అనంతంగా వున్నారు మహావ్యాఖ్యాతలుగానూ పరమప్రామాణికులుగానూ పేరు పొందినవారు అనేకులు.

6. **హేమచంద్రసూరి** - మలధారి : ఈయన వ్యాఖ్యాతా మహాకవీ కూడానూ.

ఆవశ్యకవృత్తి టిప్పణం, నేమిచరితం, భవభావనావృత్తి, శిష్యహితా-మున్నగు గ్రంథాలు అనేకం వ్రాశాడు.

7. **హేమచంద్రాచార్యుడు :-** ఈయన కలికాలసర్వజ్ఞుడనీ కవికులపతి అనీ కీర్తిగాంచాడు. ఈయన గ్రంథాలు శతాధికంగా వున్నవి అంటారు. ఈయన సంస్కృతప్రాకృతాలలో సమంగా లేఖిని నడిపి, అనేక గ్రంథాలు స్వయంగా రచించి, అనేకకృతులకు వ్యాఖ్యాతయై శిష్యకోటికి అనంత రీతిని గురువై యుగపురుషుడుగా తేజరిల్లినవాడు మహాప్రామాణికుడు. జైనమతానికిన్నీ సంస్కృతప్రాకృతాలకున్నూ ఈ మహాపురుషుని ప్రాదుర్భావం ఒక మహాజీవాతువు. ఈ క్రిందివి ఈయనగారి గ్రంథాలలో కొన్ని. పేరునుబట్టే వాటిగౌరవం వెల్లడి అవుతుంది. కుమారపాలమహారాజుగారికి గురువు. విక్రమశకం 1145 మొదలు 1230 వఱకు వెలిగినవిజ్ఞానమూర్తి.

1. ప్రమాణమీమాంస
2. మహార్ణవన్యాసం
3. అయోగవ్యవచ్ఛేదద్వాత్రింశికా
4. అన్యయోగవ్యవచ్ఛేదద్వాత్రింశికా
5. అర్హన్నీతి
6. త్రిషష్టిశలాకాపురుషచరిత్ర
7. యోగశాస్త్రం
8. కావ్యానుశాసనం
9. ఛందోనుశాసనం
10. లింగానుశాసనం
11. వాదానుశాసనం
12. ధాతుపారాయణం
13. అభిధానచింతామణి
14. అనేకార్థసంగ్రహః
15. హైమనిఘంటు
16. దేశీనామమాల
17. పరిశిష్టపర్వం
18. ద్వ్యాశ్రయకావ్యం
19. సప్తసంధానకావ్యం
20. వీతరాగస్తుతి
21. భువనకోశః
22. శిష్యానుశాసనం-ఇత్యాది

N.B. ఇందులో 8 మొదలు 19 వఱకూగల గ్రంథాలు నేటి ఆంధ్రపండితులూ విమర్శకసుధీవరులు పఠించి విమర్శించి వెలయింపతగినవి. ఇవి అన్నీ అచ్చైలభించేవే కాని మఱోటికాదు.

8. వీరుగాక- అభయతిలకోపాధ్యాయుడు, అమరచంద్రుడు, అజ్ఞాసుందరకవి,

ఋషభదాసు క్షమాకల్యాణుడు క్షేమకీర్తి గుణచంద్ర గుణపాల గుణ వినయులు, గోవిందగణి చక్రేశ్వరుడు చంద్రతిలకోపాధ్యాయుడు జంబూ నాగ- జంబూకీర్తి- జయతిలక- జయవిజయ- జయసాగర జయసింహాలు, జినచంద్ర జినపతి జినపాల జినభద్ర జినరత్న జినవల్లభ జినేశ్వర- దేవగుప్త దేవచంద్ర దేవప్రభ దేవసాగర దేవేంద్రసూరి ధనదేవ ధనపాల ధనేశ్వర నన్నసూరులున్నూ నమిసాధు నయరంగ నరచంద్ర నేమిసూరి పద్మప్రభ పరమానంద పుణ్యసాగర పూర్ణభద్ర పృథ్వీచంద్రులున్నూ ప్రద్యుమ్న ప్రబోధమూర్తి బుద్ధిసాగర బ్రహ్మదేవ మహేంద్ర మహేశ్వర మాణిక్యచంద్ర మాణిక్యసూర్యాదికవులున్నూ సంస్కృతప్రాకృతాలలో గ్రంథాలు వ్రాసినవారు పరశ్శతాలున్నారు. వీరినిగురించి వ్రాయడం ఆరంభిస్తే ఒక మహాగ్రంథమే అవుతుంది.

ii. బౌద్ధమతమువారిలో - గ్రంథవ్యాఖ్యాతలూ గ్రంథకర్తలూ కవులూ పండి తులూ మున్నగువారు:

1. శాంతిరక్షితుడు దిజ్నాగుడు ధర్మకీర్తి ధర్మోత్తరుడు అనంతవజ్రుడు- మొద లయిన మహాప్రామాణికులున్నూ, ధమ్మపదం- అర్థశాలినీ రచించిన బుద్ధ ఘోషుడూ ఆచార్యవసుబంధుడూ మహాపండిత రాహులసాంకృత్యాయ నుడూ బోధిసత్త్వమైత్రేయుడూ క్షేమేంద్రుడు (అవదానకల్పలత గ్రంథ కర్త) ప్రజ్ఞాపారమితసూత్రకర్తా ఆర్యదేవుడు మహాయానాదిసూత్రాలు రచించినవారూ జాతకమాలరచించిన ఆర్యశూరుడూ తథాగతగుహ్యక సమాజగ్రంథకర్త దాఢావంశగ్రంథకర్త దివ్యాదాన దీపవంశగ్రంథకర్తలూ అశ్వఘోషుడూ ఈ మొదలయిన మహాపండితులూ కవులూ గ్రంథకర్తలూ వ్యాఖ్యాతలూ తార్కికులూ శాబ్దికులూ కథాఖ్యాయికాగ్రంథకర్తలూ మొదలయినవారు అనంతంగా అనంతగ్రంథాలకు కర్తలైవున్నారు.

ఉత్తమమైన ప్రాకృతసాహిత్యమునుండి కొన్ని వాఙ్మయ రత్నాలు మచ్చుకై చూడండి

జైనులూ బౌద్ధులూ ప్రాకృతంలో ప్రాకృతులయాత్మల కున్నతిని కలి గించుటకై శాస్త్రాలూ వ్యాఖ్యానాలూ తత్త్వగ్రంథాలూ ఉపదేశగ్రంథాలూ కథలూ

కావ్యాలూ నాటకాలూ అనంతంగా రచించారు. ఈ వ్యాసం పేరునుబట్టి వాటిని పూర్తిగా వివరించవలసినబాధ్యత కలిగివున్నా స్థలసంకోచంచేత ఆ పనిని చేయలేక పోయినందుకు పాఠకులు మన్నించవలె. అయినా ఆ వాఙ్మయంపైని వుండే ప్రేమవల్లా రసతృష్ణచేతా సరసములయిన కొన్నికొన్ని భాగాలు ఆయాగ్రంథాల నుండి వుదాహరించి, దీనితో సంతృప్తులు కాండి - అని చదువరులను అంజలి పూర్వకంగా వేడుకొంటూ వున్నాను, చిత్తగించండి.

1. **అంజనాసుందరీచరితం** - దీనిని రచించింది గుణసమృద్ధిమహత్తర అనే జైనసన్యాసిని. ఈమె 14వ శతాబ్దివాడైన జినచంద్రసూరికి శిష్యురాలు.

శ్లో. సిరిజేసలమేరుపురే విక్కమచపురహసతుత్తరే వరిసే,
వీరజిణజమ్మదివసే కియ మంజణిసుందరీచరియం.

ఇతి శ్రీ అంజణాసుందరీ మహాసతీకథానకం కృతి రియం శ్రీజినచంద్ర సూరిశిష్యణీ శ్రీగుణసమృద్ధిమహత్తరాయాః- అని ఈమే స్పష్టంగా గ్రంథాం తంలో చెప్పుకొన్నది. చక్కని ప్రాకృతరచన అంటారు. నేను కంటితో చూడలేదు[1]. ప్రాకృతంతో రచించినగ్రంథమే. దాదాపు వెయిశ్లోకాల గ్రంథం అంటున్నారు.

2. **అతిముక్తచరిత్రం** - పూర్ణభద్రగణి వ్రాశాడు. ఈయన జినపతిసూరి శిష్యుడు. దశశ్రావకచరిత్ర ధన్యశాలి భద్రచరిత్ర- మొదలయినగ్రంథాలు కథలు సంస్కృత ప్రాకృతాలలో సమంగానే వ్రాశాడు. విక్రమశకం 13లో ఉన్నాడంటారు.

3. **అలంకారదప్పణం** - ఈ గ్రంథకర్త పేరేమో తెలీదు. ప్రాకృతభాషలోనే ఈయన అలంకారశాస్త్రం రచించాడు ప్రాకృతకవులకూ ప్రాకృత పాఠ కులకూనూ. మచ్చుకు ఒకటి రెండు శ్లోకాలు ఇస్తున్నాను. శాస్త్రమార్గంలో కూడా ధారాళత చూపుతుంది ఈయనశైలి:-

---

1. ఇక్కడ దిక్ప్రదర్శనంగా వివరించేగ్రంథాలన్నీ - శ్రీలాల్చంద భగవాన్ దాసుగారి గ్రంథ వివరణపట్టికనుండియే యిస్తున్నాను. కొన్ని నా సొంతాలు కూడా వున్నవి. వానిని అక్కడే ప్రస్తావిస్తాను.

శ్లో. సుందరపయయవిణ్ణాసం విమలాలంకారశోహియ శరీరం,
సుయదేవియం చ కవ్వం పణవియం పవరవణ్ణడ్ఢం.
సవ్వాయిం కవ్వాయిం, సవ్వాయిం జేణ హోంతి భవ్వాయిం,
తమలంకారం భణిమో లంకారం కుకవికవ్వాణం.
అచ్చంతసుందరం పి హు నిరలంకారం జణమ్మి కీరంతం,
కామిణిముహం వ కవ్వం హోయి పసణ్ణం పి విచ్ఛాయం.
తా జాణిఊణ నిపుణం లక్ఖిజ్జహ బహువిహ మలంకారం,
జేహం అలంకరియాహం బహుమణ్ణిజ్జంతి కవ్వాయిం.

4. **ఆదినాథచరియం**-దీనిని వర్ధమానుడనే జైనాచార్యుడు వ్రాశాడు. 11 వేల శ్లోకాలుగల్గి ఐదు అవసరాలుగా విరచింపబడ్డ ప్రాకృతకావ్యం ఇది. ఇంత విపులమైన జినచరితం ప్రాకృతభాషలోనేకాదు ఏభాషలోనూ వ్రాయబడ లేదని వివరణపట్టిక వ్రాసినవారు ఆశ్చర్యపడ్డారు. మధ్యమధ్య-అపభ్రంశ భాష మొదలయినభాషలు వివిధరీతులవాడాడు ఈయన. ఇతనిశైలికి మచ్చు ఈ క్రింద రెండుపద్యాలు చాలి వుంటవి. విక్రమశకం 11వ శతాబ్దివాడు ఇతడు.

శ్లో. విక్కమనివకాలాఉ సయేసు ఏక్కారసేసు సత్తేసు,
సిరిజయసింహనరిందే రజ్జం పరిపాలయంతమ్మి.
ఖంభాయిత్థత్తియేహిం సియపక్ఖే చిత్తవిజయదసమీయే,
పుస్సేణం సురగురుణో సమత్థియం చరియ మేయంతి-ఇత్యాది.

5. **కయిసిత్థం**-ప్రాకృతభాషలో వ్రాసిన గొప్పఛందశ్శాస్త్రగ్రంథం ఇది. ఆరు నియమాలుగా-గ్రంథభాగాలుగా ఇది విభక్తమై వుంది. మాత్రావృత్త వర్ణ వృత్తాదులను చక్కని ఉదాహరణాలతో ప్రదర్శిస్తుంది. రచించినకవిపేరు లేదు. కాని కయిసిత్థం కవిసిట్టం కృతసిద్ధం ఛందోవిచితి-మొదలయినపేర్లు దీనికి గ్రంథకర్తే వ్యవహరిస్తూవున్నాడు. దండికవి కావ్యాదర్శంలో తానొక ఛందోవిచితి వ్రాసినట్లు చెప్పుకొన్నాడు. ఈకవి-సద్భావలాంఛనుడు గంధహస్తి అవలేహచిహ్నుడు అనే కవులనూ పింగళమహర్షినీ స్మరించి నమస్కరిస్తాడు. దీనికి భట్టగోపాలుడు అనే అతడు వృత్తి వ్రాశాడు.

ఈ వ్యాఖ్యాత కాత్యాయనుడిని భరతుడిని కంబళాశ్వతరాదులను ఉల్లే ఖిస్తాడు. దలాలు మొదలయినవారు ఇది విరహాంకుడిదని ఉల్లేఖించారు. మచ్చుకు-ఆరంభంలో.

శ్లో. దేయిం సరస్సయిం పణమిఊణ గరుయాకయి గంథహత్థిం య,
సబ్భావలంఛణం పింగళంచ అవలేవయిణ్హాం య.
కామిణికవోలపమ్హ పరితణుయ బుద్ధివిహవోది దయియామే
సాహయి సముచ్చయం విరహలంఛణో విత్తజాయీణ.
తం జియలోయే దువిహం మత్తావిత్తంచ వణ్ణవిత్తంచ,
తస్సమయే తుహ లఖ్ఖణేణ లఖ్ఖణం సీసయి నయంగీ,

7. **కాలకాచార్యకథ**-ఇది చతుర్థపర్యూషణాపర్వ చరిత్రకారుడి కథ. పంచమీ ప్రబంధం పర్యూషణాకల్పం మొదలయివాట్లల్లోనూ కూడా ఈ కథే వస్తుంది. కర్త ఎవ్వరో? గ్రంథం చిన్నది.

8. **కువలయమాల** - దీనిని దాక్షిణ్యచిహ్నుడనే మారుపేరుగల ఉద్యోతనా చార్యుడు రచించాడు. ప్రసంగసందర్భంగా ఇదివరకే కొంత పుదాహరింప బడ్డది. చాలా చమత్కారమైనగ్రంథం. వీధినాటకం-ప్రహసనం-ప్రబంధం-చంపూ మొదలయినవాటి లక్షణాలు కనిపింపజేస్తూ హాస్యంగా సరసంగా వర్ణిస్తాడు. హాస్యం సంభాషణశైలిగా గల భాగాలనుండీ కొంచెం ఉదాహ రిస్తాను. కవి స్వయంగానే దీనిని తాను మహారాష్ట్రం ప్రాకృతం మొద లయిన నానాప్రాకృతాలలోనూ మధ్యమధ్య - సంస్కృతంలోనూ కూడా రచిస్తున్నాననీ తాను చంద్రకులంవాడననీ విక్రమశకం ఏడవశతాబ్ది చివరవాడననీ చెప్పుకొంటాడు. ఉదా:-

రేరే ఆరోట్టః భణ రే జావ ణ పమ్హుసయి, జనార్దన పుచ్ఛయి కత్థ తుజ్ఝే కల్ల జిమిల్లియా? (తేణ భణివు) సాహిఉం జే తేతఉత్తస్య వలఖ్ఖయి కొల్లయహ తణయే జిమిఅల్లయా. (తేణ భణివు) కిం సా విసేమహిళా వళఖ్ఖఇయేల్లివ? (తేణ భణివు) సా యబడారియ సంపూణ్ణా సలక్షణ గాయత్రి

యద్దుసియ. (అణ్ణేణ భణియం) వణ్ణి! కీదిశం తత్థ భోయణం వాసుయీ ?
(పుణ అణ్ణేణ) చాయీ భట్టో ! మయె భోయణం వుట్ఠం తక్ఖోహం
న వాసుయీ! (అణ్ణేణ ఉణ)కత్తు ఘడయి తఉ హద్దయ ఉల్లావ. భోయణం
పుట్ఠం సో నామ సింఘసి? (అణ్ణేణ)అరేరే వడ్డో! మహాముఖ్ఖ జే పాడలిపుత్త
మహానయరవత్థవ్వే తే కుత్థా సమ్మసుత్తి వుజ్ఝాణం ? (అణ్ణేణ) అమ్హాని
ఇఅం ముఖ్ఖత్తి. (అణ్ణో) కాఽఙం కజ్జ? (తేణ భణీవు) అనిఉణ నివుణత
త్థుత్తిప్పఉర? (తేణ ఉణ) భట్టో సచ్చం త్వం విదత్థో కింవుణ భోయణే
సుత్థుపుత్థం. మామ కహింయం? (తేణ భణేఉ) అరే మహాముఖ్ఖ వాసుయీ
వయనసాస్సం కజ్జేయి. శ్రుత్వా కుమారేణ చింతితం - అహో అసం
బద్ధఖ్ఖరాలాపత్తణం బాలదేసిఆణం అహవా కో అణ్ణో వావారో ఇమాణం
పరపిండపుట్ఠందేహాణం - విజ్జా విణ్ణాణ ణాణావిణయ విరహియాణం
చట్టరసాయణం మోత్తుణ"—ఇతి.[1]

దీని అర్థం ఇది:-"ఓరీ ఓరీ ఆరట్టా - చెప్పరా మరచిపోకముందే. జనార్దనా!

---

1. ఛాయః- రేరే ఆరోట్టః భణ రేః యావన్న విస్మరతి. జనార్దన పృచ్ఛామి కుత్ర యూయం కల్యే శమితవంతః ? (భోజనం కృతవంతః!) (తేన భణితం-) సాధితం, యఃస్సజేతపుత్రస్య బలక్షయి గృహస్యతనయా, తత్ర భుక్తం. తేన భణితం) కిం సా వైశ్యమహిళా బలక్షయికస్య గృహే? (తేన భణితం) సాచ భట్టారికా సంపూర్ణసలక్షణా, గాయత్రీ యాదృశీ తాదృశీ. (అన్యేన భణితం) వర్ణిన్, కీదృశం తత్ర భోజనం ? వాసుకీ? (పునరన్యేన) త్యాగిన్ భట్టః; మయా భోజనం స్పృష్టం. తస్మాదహం న వాసుకిః (అన్యేన) కుతో ఘటతే ఏవమధిక్ ఉల్లాపః? భోజనే స్పృష్టే స్వనామ కథయసి? (అన్యేన) అరేరే వడ్ఢా! మహామూర్ఖ! యే పాటలిపుత్ర మహానగరవాస్తవ్యాః తే కుతో సమాసోక్తిం విజానంతి? (అన్యేన) అస్మాదపి ఇయం మూర్ఖతరీ? (అన్యో) కస్మాత్కారణాత్? (తేన భణితం) అనిపుణ! నిపుణార్థోక్తిప్రచురా. (తేన) భట్ట! సత్యం త్వం విదగ్ధః కింపునః భోజనం సుష్ఠు పృష్టం! మామ! కథితం? (తేన భణితం) అరే మహా మూర్ఖ! వాసుకివదనసహస్రం కథయతి. శ్రుత్వా కుమారేణ చింతితం-అహో! అసంబద్ధాక్షరాలాపిత్వం బాలదేశ్యానాం. అథవా కః పున రన్యోవ్యాపార ఏషాం పరపిండపుష్టదేహానాం విద్యావిజ్ఞాన జ్ఞానవినయ విరహితానాం చట్టరసాయనం ముక్త్వా-ఇతి.

అడుగుతున్నాను-ఎక్కడ నీవు పొద్దుటే భోంచేశావు? (వాడు) చెప్తాను. వాడు ఉండలేదూ జేతపుత్రుడూ - బలక్షయీ - వాడికూతురు! అక్కడ భోంచేశాను. [వాడు-అంటే రెండోవాడు] ఏమీ? ఆ కోమటిఆవిడా? బలక్షయి యింట్లో వుంటుందీ? (వాడు) ఆమె కూడా మహాఇల్లాలు. సంపూర్ణలక్షణ గాయత్రి యేల్లాంటిదో, అల్లాంటిదీ? (ఇంకోడు) అక్కడ భోజనం ఎల్లావుంది? (వా) సుకవేనా? (మఱల ఇంకోడు) త్యాగీబట్టా నేను భోయనమే స్పృశించాను. తక్షకుణ్ణి నేను. వాసుకిని గాను. (వాసుఖే-అని సంస్కృతం సుఖంగానేవుందా అని ప్రశ్న. ఆప్రశ్న విరవకుండా ప్రాకృతంలో ఒకేమాటగాఉచ్చరిస్తే వాసుకి-అని వినిపిస్తుంది.) (ఇంకోడు) ఎక్కడనుంచి వస్తుందోయీ నీకు సంభాషణచాతుర్యం? భోజనం అడిగితే పేరు చెప్పకొంటున్నావూ?. [వాడు] ఓరీ! బడ్డూ మహామూర్ఖుడా! పాటలిపుత్రనగరంలో వుండేవారికి సమాసోక్తి [తెలిసికొనే] నేర్పు ఎక్కడిది రా? [ఇంకోడు-కోపంతో మొదటివాణ్ణిచూపిస్తూ] మాకంటే ఈఅమ్మ ఇంకా మూర్ఖురాలు. [ఇంకోడు] ఎందు చేతా! [వాడు] అనిపుణులమాటల్లో నిపుణార్థపు మాటసొంపు చూపుతానంటుంది కాబట్టి. [మఱల వాడు] భట్టా! నీవు నిజంగానే నేర్పరివే లే! ఎందుకుఅంటే భోయనం బాగుందా? అనిఅడిగింది-మఱి-మామా! జవాబు చెప్పావా? [వాడు] ఓరీ మహామూర్ఖుడా చెప్పలేదూ? వాసుకివెయ్యినోళ్లా చెప్పాలెననీ?-ఈ మాటలు విని రాజకుమారుడు అనుకున్నాడు-ఓహోహో! మహామూర్ఖాగ్రేసరుల అసంబద్ధసంభాషణం!! అథవా, వీరికీ ఎత్తుడుకూళ్ళతో పొట్టపెంచేవారికీ-విద్యావిజ్ఞానం జ్ఞానం వినయం - లేనివారికి ఇంతకంటే పనేముంది? చట్టరసాయనం [బాతాఖానీ] వదలిపెడితే-అని భావం.

మఱోఘట్టంలోంచి మఱికొంచెం చూపుతున్నాను దదువరుల ఉల్లాసంకోసం-

“భోభో భట్టఉత్తా! తుమ్హేణ యాణహ యో రాయకులే వుత్తంతః (తేణ భణియం) భణ హే వ్యాఘ్రస్వామీ ! కా వార్తా రాజకులే? (తేణ) కువలయమాలాయే పురిసద్దేసిణీయే పాతయో లంబిదో, (ఇమం చ సోఊణ ఆఫ్పోడియ ఏక్కో ఉత్థియ చట్టో, భణియం చ ణేణం)-యది పాండిత్తేనా

1. భోభో భట్టపుత్రా యూయం న జానీథ యో రాజకులే వృత్తాంతః? (తైర్భణితం) హే వ్యాఘ్రస్వామిన్ కా వార్తా రాజకులే? (తేన) కువలయమాలయా పురుషద్వేషిణ్యా పాదో లంబితః (ఇదం చ శ్రుత్వా ఆస్ఫోట్య ఏక ఉత్థితశ్చట్టః. భణితం చ తేన) యది పాండిత్యేన తతో

తదో పరిణేతవ్వ మయిం కువలయమాల. (అణ్ణేణభణియం) అరే కవణు తడు పండిత్తు? (తేణ) షడంగు పఢమి త్రిగుణమంత్త పఢమి, కింణ పండిత్తు? (అణ్ణేణ) అరే ణ మంతేహిం త్రిగుణేహిం పరిణిజ్జయి, జో సహియే పాయే భిందయి సో తం పరిణేడి. (అణ్ణో) అహం సహితఉజ్జో గాథీ పఢమి. (తేణ) కయిసీ రే వాఘ్యస్సామి గాథో? (తేణ) ఇవి రే గాథో-సా తే భవతు సుప్రీతా అబుధస్య కుతో బలం?, యస్య యస్య యదా భూమి స్సర్వత్ర మధుసూదనః, (అణ్ణో) అరే రే ముఖ్ఖ కంధయోవి గాధాణం భణిసి? అమ్హ గాధం ణ పుచ్ఛహ (తేణ) తుం పఢ భట్టో యజుస్సామి! గాధో, (యజు) సుత్థు పఢమి-ఆయే కప్పే మత్తా గయా గోదారి ణ ముంచయి, కోతహు దేసహు ఆవయది కో వ పరాణధి వాత్త, (అణ్ణో) పఠహో (తేణ) అరే! సిలోగో అమ్హే ణ పుచ్ఛయ గాధో (అణ్ణో) సుత్థు పఢమి-తంబోలరయియరావు అహకో కామిణిం దిత్థా, అమ్హంచియ క్ఖుభయి మణో దారిద్దగురూ ణివారేయి. (సర్వే) అహో! భట్టయజుస్సామి విడ్డో పండిత్తు. విద్దావంతు. గాథో పఢయి. ఇమిణం సా పరిణిజ్జా (అణ్ణో) అరే కేరిసో సో పాతఉ. సో సే విస్మృతు, సవ్వలోకు పఢతి త్తి-ఇమంచ సోఊణ చింతయం రాయ ఉత్తేజ - అహో అణాహవట్టియాణం అసంబద్ధప్రలావత్తణం చట్టాణం చట్టరసాయణం త్తి.

మయా పరిణేతవ్యా కువలయమాలా? (అన్యః) అరే కీదృక్తవ పాండిత్యం? (సః) షడంగం పఠామి త్రిగుణం మంత్రం పఠామి. కిం న పాండిత్యం? (అన్యః) అరే న మంత్రైస్త్రిగుణైః పరిణీయతే, యః పాదాన్ భినత్తి స తాం పరిణయతి. (అన్యః) అహం సహృదయో గాథాం పఠామి. (త్రైర్భణితం) కీదృశీ రే వ్యాఘ్రస్వామిన్ గాథా? (తేన) ఇయం గాథా - సా తే భవతు మధుసూదనః. (అన్యస్సకోపం) అరే మూర్ఖ స్కంధక మపి గాథాం భణసి? అస్మాన్ గాథాం న పృచ్ఛథ? (త్రైః) త్వం పఠ భట్ట యజుస్వామిన్ గాథాం? (తేన) సుష్ఠు పఠామి-ఆదౌ కల్పే మృతిం గతా గౌదావరీం న ముంచతి, కస్తస్మాద్దేశా దాపతతి కో వా పర్యాణయతి వార్తాం. (అన్యః) అరే! శ్లోకః! అస్మాన్న పృచ్ఛథ గాథాం పఠామి. (అన్యః) పఠ (సః) సుష్ఠు పఠామి-తాంబూలరచితరాగమధరం కామిన్యా దృష్ట్వా, అస్మాక మపి క్షుభ్యతి మనో దారిద్ర్యగురు ర్నివారయతి. (సర్వే) అహో భట్టయజుస్స్వామీ విదగ్ధపండితః విద్వాన్ గాథాః పఠతి. ఏతేన సా పరిణేతవ్యా. (అన్యః) అరే కేరిసో సో పాఠఉ జే తీయం లంబిఉ? (తేన) రాజాంగణే మయా పఠిత ఆసీత్ సతు విస్మృతః, సర్వోలోకః పఠతీతి. ఇమం శ్రుత్వా చింతితం రాజపుత్రేణ-అహో అనాథవృత్తికానా మసంబద్ధ ప్రలాపిత్వం!

దీనిఅర్థం ఇదీ :- ఓయ్ ఓయ్ భట్టపుత్రుల్లారా ! మీరు వినలేదా ఏమిటోయి రాజకులంలో కబురు ? (వారు) చెప్పోయి వ్యాఘ్రస్వామీ ! ఏం విశేషం రాజ కులంలో ? (వాడు) కువలయమాల మగవాడంటే ద్వేషిస్తూ పాదం పట్టుకొని వుందిట. (ఈమాట విని ఒకడు చప్పట్లు చరుస్తూ లేచాడు భట్టువాడు] పాండిత్యం పనికివొస్తే నేనే పెళ్ళాడాలి కువలయమాలను. (ఇంకోడు) ఎల్లాంటి పాండిత్యం వుంది నీకు ? (వాడు) షడంగం (వేదం) చదివాను. త్రిగుణంగా (సంధివిగ్రహాది రూపంగా) వుండే మంత్రం చదివాను. ఇది పాండిత్యం కాదా ? (ఇంకోడు) అరే మంత్రాలతో త్రిగుణాలతో పెళ్ళాడదురా ! ఎవడు ఆ పాదం విడదీస్తాడో వాణ్ణే పెళ్ళాడుతుంది.(ఇంకోడు)నేను సరసుడనే రా! గాథలు బాగా చదవగలను.(వారు) ఏదిరా వ్యాఘ్రస్వామీ ! గాథ?(వాడు) ఇదిగో ఇదిరా గాథ-సా తే భవతు (చదువు తాడు.) దాన్నివిని ఇంకోడు కోపంతో - అరేరే మూర్ఖుడా ! స్కంధకాన్నికూడా గాథ- అంటున్నావురా ? నన్నడగ్గూడదూ ? గాథ ? (వాడు) నీవు చదవరా భట్ట యజుస్వామీ ! గాథా ? (వాడు) ఓ. బాగా చదువుతానూ- "తొల్లింటికల్పంలో చచ్చినవాళ్లు గోదావరిని వదలడం లేదు. అక్కడనుంచి తిరిగీ వచ్చేవాడెవడూ ? వార్త చెప్పేవాడెవడూ?(అని అర్థం) మజోడు-అరే ! శ్లోకం రా ! నమ్మలిని అడ గ్గూడదూ? గాథ చదువుతామూ? (వాడు)చదువూ మరీ.(మొదటి వాడు) ఓ, చక్కగా చదువుతాను - తాంబూలంతో ఎర్రబడ్డ కామినీఅధరం చూచి మామనస్సు కూడా క్షోభిస్తూ వుంది. అయితే దారిద్ర్యమనే గురువుగారు వారిస్తూ వున్నారు [అని అర్థం. అందరూ-] ఓహోహో ! భట్టయజుస్వామి విదగ్ధపండితుడూ. విద్వాంసుడూ. మహాచక్కగా గాథలు చదువుతాడు. (ఇంకోడు) ఆవిడ పట్టుకొన్న ఆ పాదం ఏదోయ్ ? (ఇంక ఒకడు.) రాజాంగణంలో నేనూ చదివాను. మరిచాను. లోకం అందరూ చదవగలరు- ఈమాట విని రాజపుత్రుడు అనుకొన్నాడు - ఓహో పని లేని సోమరుల అసంబద్ధప్రలాపం !!-అని.

9. ఆవశ్యకనిర్యుక్తి— భద్రబాహు సూరి అనే జైనాచార్యుడు జైనగ్రంథకర్తల్లో గొప్పప్రసిద్ధిగాంచిన వ్యాఖ్యాత. ఆయన తాను రచించిన వ్యాఖ్యాగ్రంథా లలో ప్రాకృతవాఙ్మయంలోనుండి ఆనాడు ప్రసిద్ధంగా వున్న వుదాహర ణాలను చాలా ఇస్తుంటాడు. ఆయన ఉదాహరించిన ప్రాకృతపద్యాలు చక్కనివి- మచ్చుకు,

[1]శ్లో. లద్ధిల్లియం చ జోహిం అకరెంతో ణాగయం చ పత్థంతో,
దచ్ఛిసి జహ తం బిచ్ఛల ఇమం చ అన్నం చ చుక్కిహిసి.
(గీతికా)
సుత్థు వాయియం సుత్థు గాయియం సుత్థు వచ్చియం సామ సుందరి!
అణుపాలియ దీహరాయియయో సుమిణం తే మా పమాయయే.
(గాథా 1099, 1290)
ఏఉ సగడాలో భణయి జం సగడాలు కరెస్సయి,
నందరాయో మారే విఃఖ సిరియవు రజ్జే ఠవిస్సయి
(కథావళి పే 290)
వరరుయీ ఉింభరూవాణే మోయయే దాఉణ ఇమం పాఢేయి-

[2]శ్లో. రాయనందు న వి జాణయి జం సగడాలో కాహియి,
రాయ నందం మారేత్తా తో సిరియం రజ్జే ఠవేహియ.
సా భణయి.
న దుక్కరం తోడియ అంబయించియా
న దుక్కరం నచ్చిఉం సిక్ఖియాఏ,
తం దుక్కరం తం చ మహాణుహావం
జం సో మునీ పమయవణంమి వుచ్ఛో.

---

1 ఛాయ- లబ్ధం చ బోధి మకుర్వన్ అనాగతం చ ప్రార్థయమానః,
ద్రక్ష్యసి యథా త ద్విహ్వల ః అస్మాచ్చాన్యస్మా ద్భ్రంశిష్యసి;
సుష్ఠు వాదితం సుష్ఠు గీతం సుష్ఠు నర్తితం శ్యామసుందరి!
అనుపాల్య దీర్ఘరాత్రీః స్వప్నాంతే మాప్రమాదీః (ఆవశ్యకనిర్యుక్తి.)
ఏష శకటాలో భణతి య చ్ఛకటాలః కరిష్యతి.
నందరాజో మారయితవ్యో శ్రీయకం (చంద్రగుప్తం) రాజ్యే స్థాపయిష్యతి.

2 వరరుచిః డింభరూపేభ్యో మోదకా న్దత్వా పాఠయతి-
శ్లో. రాజా నందో నైవ జానాతి య చ్ఛకటాలః కరిష్యతి,
రాజానం నందం మారయిత్వా శ్రీయకం రాజ్యే స్థాపయిష్యతి.
సా భణతి.
శ్లో. న దుష్కరం త్రోటితామ్రలుంబికా న దుష్కరం నర్తితం శిక్షితయా,
తద్దుష్కరం త చ్చ మహానుభావం య త్స మునిః ప్రమదావనఉషితః.
(ఆవశ్యకసూత్రవృత్తి.)

10. ఉత్తరాధ్యయనసూత్రం - దీనిపైని వాదిబేతాళసూరి గొప్పవ్యాఖ్య కూడా వ్రాశాడు. జైనుల ఆగమగ్రంథం కాబట్టి దీనికి కర్త ఎవరో చెప్పలేము. ఇందులోనూ బేతాళసూరివ్యాఖ్యలోనూ అక్కడక్కడా చాలా ప్రాచీనపు ప్రాకృతగాథలూ వాటిలక్షణాలూ వుదాహరిస్తూంటారు. ఇల్లాంటివి ఉపదేశ పదంపై వ్యాఖ్యల్లో టీకాల్లో కూడా చాలా వుదాహరింపబడ్డాయి కూడా. ఒకటి రెండు మచ్చుకు -

శ్లో[1]. అధువే అసాసయంమి సంసారంమి దుఖపయురాయే,
కిం ణామ హోజ్జ తం కమ్మయం జేణాహం దుగ్గయిం న గచ్ఛేజ్జా.
జం గిజ్జయి పువ్వం ధువం చియ పుణపుణో సవ్వకవ్వబంధేసు,
ధువయం తి త మిహ తివియం ఛప్పయం చ ఉపయం ధువయం.

[ఏవం చ భగవతోద్గీతే తే ప్యేనమేవ ధ్రువకం ప్రత్యుద్గాయంతి.]

జవా లోహమయా చ్ఛేవ్వ చాలేయవ్వా సుదుఖరం,
జహా దుఖం భరేఉం జే జే హోయి వాయస్సకోత్థలో.
భాయరా మే మహారాయ సగా జిత్థ కణిత్థగా,
పుల్వేవ ముఠీ జహసే అసారే (ఇత్యాది).

ఉత్తరాధ్యయనసూత్రం ఆరంభం ఇల్లా వున్నది.

శ్లో. సంజోగా విప్పముక్కస్స అణగారస్స భిక్ఖుణో,
విణయం పాఉ కరిస్సామి అణుపువ్విం మణేహు మే.

---

1 అధ్రువే అశాశ్వతే హి సంసారే దుఃఖ ప్రచారకే,
కిం నామ భవతి తత్ కర్మకం యేనాహం దుర్గతిం న గచ్ఛేయం.
యద్ గ్రథ్యతే పూర్వం ధ్రువం చైవ పునఃపునః సర్వకావ్యబంధేషు,
ధ్రువకమితి తమిహ త్రివిధం షట్పదం చతుష్పదం ద్విపదం,
[ఇల్లాగే పూజ్యుడు ధ్రువకాన్ని చదివితే వారూ దీనినే పాడేవారు.]
యవా లోహమయా శ్చైవ చర్వయితవ్యా స్సుదుష్కరాః,
యథా దుఃఖం భర్తుం భవతి వాతస్య కోష్ఠ,
భ్రాతరో మే మహారాజ స్వకా జ్యేష్ఠకనిష్ఠికాః,
రిక్తేవ ముష్టి స్సోఽసారః, (ఇత్యాది)

ఆణాణిద్దేసకరే గురూణ ముపవాయకారయే,
ఇంగియాగారసంపన్నే సేవిణీ యేత్తి వుచ్చయీ.
జహాసుణీ పూయికణ్ణీ నిక్కసిజ్జయి సవ్వసో,
ఏవం దుస్సీలపడిణీ యే ముహరీ నిక్కసిజ్జయీ.
కణకుండగం చయిత్తాణం విఠ్ఠం భుంజయి సూయరే,
ఏవం సీలం చయిత్తాణం దుస్సీలే రమయీ మియే.

1. గౌడవహో (గౌడవధ):- ఇది 12 వందల శ్లోకాలకు పైబడిన మహా కావ్యం. చక్కని (అంటే నిర్దుష్టం - అయిన) ప్రౌఢరచన గల కావ్యం. కవి సుప్రసిద్ధుడు. కావ్యం కూడా అట్లాంటిదే. మోనియరు విల్లియం-మొదలయిన పాశ్చాత్యపండితులూ పండిట్ శంకరపాండురంగపండితుల వంటి ప్రాచ్యపండితులూ కూడా అత్యధికంగా విమర్శించి ప్రశంసించిన మహాగ్రంథం. శైలికై ఒకటిరెండు పద్యాలిచ్చి విరమిస్తాను అల్పమతిని కనుకా.

ఇయ దే జయంతి కయిణో జయిమిణమో జాణ సయల పరిణామం,
వాయాసుత్థియం దీసయి ఆమోఘఘణం వ తుచ్ఛం వా.
ణియయా యే వచ్చియ వాయాయే అత్తణో గారవం నివేసంతా,
జేయేంతి వసం సంచియు జయంతి ఇహ తే మహాకయిణో. (62-63)
మహుమహవియ యపవుత్తా వాయా కహణామమ మయులీఇమప్పి,
పఢమకుసుమాహి తళిణం పచ్ఛాకుసుమం వణలయాణం. (69)
అణుకంపా వా హాసో వా హోయి అవహీరణవ్వ గరుయాణ,
ఇయ రే సుఅణాయగుణంతరేసు న ఉణో హియయదుఖ్ఖం. (94)
అప్పా ఎత్తియమేత్తేణ వరవిరసోయి జస్స పడిహాయి,
సిరకమలాఉహ చలణేహిం కహావి జం గహియ బహుమాణో.
భవభూయి జలహిణిగ్గయకవ్వామయరసకణావ్వ,
ఫురంతి జస్స విసేసా అజ్జవి వియడేసు కహాణివేసేసు.
భాసమ్మి జలణమత్తే కంతీ దేవేయ జస్స రహుయారే,
సో బంధవేయబంధమ్మి హారియం దేవ ఆణందో.
(789-800) - గౌడవధకావ్యం.

12. చంద్రప్రభచరియం - ఇది ధనదేవుడనే ప్రాకృతనామమూ యశోదేవుడనే దీక్షానామమూ గల ఒక జైనపండితుడు రచించినప్రాకృతకావ్యం. విక్రమశకం 1192 వాడు. నవపదప్రకరణం వ్యాఖ్య మొదలయిన ఇతర గ్రంథాలు రాశాడు. సిద్ధరాజ జయసింహరాజ్యకాలంలో అణహిల్ల నగరాన ఉన్నాడంటారు. ప్రారంభం-

శ్లో. జస్సారుణచరణనహ పహాణరత్తా నమంత అమరపహూ,
అంతో అమంతనీహారియ భత్తిరాగవ్వ డీసంతి.

చివఱ—

సిరిదేవగుత్తసూరీ తస్స వి సీసో అహేసి సచ్చరణో,
తస్స విణేయేణ ఇమం ఆయిమధణదేవణామేణం.
ఉజ్ఝాపయయే పత్తంమి జాయ జసయేన నామహేయేణ,
సిరిచందప్పహచరియం మయే కియం మందమయిణా వి.
సిరిధవలభండ సావియ కారియ యే పాససామిజిణభవణే,
అసాసల్లిపురీయే ఠియేణ ఏయం సమాఢత్తం.
అణహిల్లవాడ పత్తణే తయ ఋ జిణవీరమందిరే రమ్మే,
సిరిసిద్ధరాయ జయసింహదేవరజ్జే విజయమాణే.
ఏక్కారసవాససయేసు అయిగయేసు య విక్కమనివాయో.
అడసత్తరీయే అహియేసు కన్హతేరి సయే పోసస్స.

13. చతుష్పంచాశన్మహాపురుష చరిత్ర - ఇది శీలాంకాచార్యుడనే నామాంతరం గల విమలమతి అనే జైనపండితుడు రచించిన చరిత్రగ్రంథం. శీలాంకాచార్యుణ్ణి శీలాచార్యుడూ అనికూడా పిలుస్తారు. ఈయన ఆచారాంగానికి వృత్తి వ్రాశాడు. చతుష్పంచాశన్మహాపురుష చరిత్రను మహాపురిస చరియం - అని కూడా అంటారు. కాని గ్రంథకర్త నిర్దేశించిన పేరు చఉప్పన్న మహాపురిసాణ చరియ- అని.

శ్లో. చఉప్పన్నమహాపురిసాణ ఏత్థ చరియం సమప్పయే ఏయం.
సుయదేవయాయే పయకమలకంతి సోహాణుహావేణ.

ఈయన నిర్వృతికులీన మానదేవసూరిశిష్యుడు. కుమారపాలుని రాజ్యంలో వున్నాడు. విక్రమశకం 9వ శతాబ్దివాడు.

శ్లో. అసి జనుజ్జజోహ్ణధవళియ నేవ్వయకులంబరాభోయో,
తుహిణ కిరణోవ్వ సూరి ఇహయిం సిరిమాణదేవో త్తి.
సీవేణ తస్స రయియం సీలాయరియేణ పాయడపుడత్థం,
సయలజణజోహణత్థం పాయియభాసాయే సుపసిద్ధం....
సయణు పరియణు బంధువగ్గం పి ఖిచ్చయణు,
సుహి సజ్జణు వి ఘరి కలత్తు అణావడిజ్జఉ.
అత్థుమ్హ కిల ఘరిఘరయి జాన, తావ పుణ్ణోహిం సమగ్గలు-
(చతుష్పంచాశన్మహాపురుషచరిత్ర)

14. **చాఉరంగిజ్జం** -

చత్తారి పరమంగాణి దుల్లహాణీహ జంతుణో,
మాణుసత్తం సుయీ సద్ధా సంజమం మియవీరియం.
సమావన్నా ణసంసారే నాణాగోత్తాను జాయిసు,
కమ్మా నాణాకిహా కత్తు పుత్థో విస్సం భియా, పయా.
సముద్దగంభీర సమా దురాసయా,
అచక్కియా కేణవి దుప్పహంసయం,
మయస్స పుణ్ణా విపులస్స తాయిణో
ఖవిన్ను కమ్మం గయి మత్తమం గయా.

ఇది ఏగ్రంథకర్తదో తెలియదుగాని, రెండువేలశ్లోకాలూ 40 కథలూ గల గ్రంథం. చాలా ధారాళమైనరచన. ఎన్నో లోకోక్తులు. చక్కనివాక్చాతుర్యం కలిగి వున్నది. ఇంతకంటెను దీన్ని గురించినవివరం తెలియదు.

15. **జంబూచరియం**- కర్త ఎవ్వరో తెలియదు. కాని ప్రద్యుమ్నసూరి పట్టధర వీరభద్రాచార్యుల శిష్యుడట.

శ్లో. నమిఉం దుక్ఖరంతసమత్థసత్థసత్థభవజలహితారణసమత్థే,
పాయే చక్కుంకుసకువిసలంఛియే జిణ పదాణం....

భవ్వకుమోహోహపడిబోపంపచ్ఛలో పావతిమిరనిత్థవణో,
ఆసీ ససివ్వపరశో సూరీ పజ్జున్నవరణామో.
జోదంపణనాణచారిత్తసీలతవసంజమేసు కుసలమయీ,
జయియో గుణగణకవియో ముత్తిధమ్మో య అవయరియో.
తస్స య పయంమి జాయో ఆయరియో వీరభద్దనామో త్తి,
పరిచింతియదిన్న ఫలోఆసీ సో కప్పరుఖ్ఖో త్తి.
జస్స య సీసో పయకో పయడియమూణత్తపరమత్థో,
దంసణచారిత్తధరో సూరి పజ్జున్నణామో త్తి.
అన్నేవి జస్సబహవే సీసా జయియణగుణేహిం పరికలియా,
సంజాయా ధమ్మరయా సద్దంసణనాణచరణ పాహడ్డా.
గుణపాలణేకక్కణిత్థేణ సాహుణా పవయణభత్తేణ,
సీసేణ తస్స రయియం చరియ మిమం జంబునామస్స.

16. **జినదత్తాఖ్యానం**— సమతిగణి రచించిన ప్రాకృతకావ్యం, జినదత్తకథ అని జినదత్తచరిత్ర అని మఱిరెండుగ్రంథాలు కూడా వున్నవి. కాని అవి సంస్కృతములు. సుమతిగణి నేమిచంద్ర సూరిశిష్యుడు. గొప్పజ్ఞాని.

శ్లో. జయఉ విణిజ్జియదుజ్జయ దురంతకందప్పదప్పమాహప్పం,
దుత్థరకమ్మదోగట్టకేసరీ జిణవరో వీరో.
ఆసీ అసేసమేయిణిఅస్సంతభమంతకిత్తిపబ్భారో,
సిరినేమిచందసూరీ పాడిచ్ఛయగచ్ఛకప్పతిమో.
చందో వ్వ అమలముత్తీ సూరోఇవ సత్తవాయిసంపణ్ణో,
సింధువ్వవివిహరయణో వపోహియో సీరసహిహియోయ
జోసోఉత్తమగుణరయణవిఉలనిద్దోసకోసభూయేహిం,
సిరిసవ్వదేవసూరిత్థావియోఉత్తమపయంమి.

17. ధమ్మవిహి— దాదాపు 12 వందల శ్లోకాలకు తక్కువలేనిప్రాకృతగ్రంథం. జినధర్మం వెల్లడిస్తూ వ్రాసినగ్రంథం. అతిసులభమైనరచన. అనేక గ్రంథాలను సంగ్రహించి తెలుపుతున్నానని చెప్పుకొంటాడు. కర్త ఎవరో ?

శ్లో. కిజ్జాహరనరకిన్నర....పయుసిరమఉడఘట్టపయవీఢం,
సిరివచ్ఛం కియవచ్ఛం పణమామి జిణేయరిసభం.
వోచ్ఛమహం ధమ్మవిహిం సమత్థసత్తాణ ఉద్ధరేఊణ,
భవియజణబోహణాత్థం సుమచయా సన్నసూరీహిం....
ధమ్మవిహిప్పగరణ మిమం విసోహగం నాణదంసణగుణాయిం,
వసదిక్ఖంతేహిం జయం సమ్మత్తం దేవ సివసోఖ్ఖం.

18. **దాఠావంశో**— ఇదిసుప్రసిద్ధగ్రంథం. రిచర్డు మోరిసు (M.A.)మున్నగు పాశ్చాత్యపండితులూ, ఖాంతాకర్మకు మొదలయిన ప్రాచ్యపండితులూ దీనిపైని ఎన్నెన్నో చర్చలు సలిపారు. 1884 లో మొదటికూర్పు పడ్డది. కవితాశైలి చూపడమే నాపని. గనుగ మచ్చుకు ఒకటిరెండు పద్యాలు -

శ్లో. విశారయం వాయపహాతివత్తినం
తిలోయపుజ్జం తమసహ్యశాహినం,
అనేసనేయావరణప్పహాయినం
ణమామి సత్తార మణంతగోసరం.

తిలోయణాహప్పహవం భయావహం
విసుద్ధవిజ్జాచరణేహిం సేవియం,
పపంచసణ్ణోజనబంధనచ్ఛిదం
ణమామిధర్మం జివుణం సుదుద్దసం.

పసాదమత్తేవియ జత్థ పాణినో
వుసంతి దుఖ్ఖాఖ్ఖం అనచ్చుతం పదం,
తమాహనేయం సుసమాహియే దియం
ణమామి సంఘం మునిరాయశావకం.

విభూసయం కాలకనాగరాన్వయం
పరక్కమో కారుణియో చమూపతీ,
గవేసమాణో జిణసాసనస్స యో
విలోహిమత్తాణజణస్సపత్తయం.

19. **నేమిచరియం—** ఇది మలధారి హేమచంద్రునికృతి. ఈయన భవభావనా వృత్తి మొదలయిన గ్రంథాలు వ్రాశాడు. దాదాపు వేయి శ్లోకాలుగల గ్రంథం. 11వ శతాబ్దిదని కొందరూ 10వ శతాబ్దిదని కొందరూ అంటారు.

శ్లో. అజ్జవి జస్స పవత్తయి ధమ్మోకసీయీా య భరహవాసమ్మి,
తం పఢమజిణవరం పణివయామి జిద్దలియదురియోషం.

ఇందులో నేమినాథుడు తొమ్మిదిభవములలో చేసిన వృత్తాంతములు సరసంగా కూర్చబడి వున్నవి.

20. **నర్మదాసుందరిచరియం —** ఇది మహేంద్రసూరి రచించినది. ప్రాకృత బాష. ఇందులో శీలమాహాత్మ్యం హెచ్చుగా వర్ణితమై వున్నది. శీలోపదేశ మాలావృత్తి మొదలయిన గ్రంథాలలో ఈకథ వస్తుంది.

21. **నేమినాథచరిత్ర—** హరిభద్రసూరి రచించినది. ఈయనే ప్రాకృతంలో- చఉవీస జిణపుంగవ సుచరియ రయణాభిరామ సింగారో - అని తాను చతుర్వింశతి జినపుంగవచరిత్ర వ్రాశానని చెప్పుకొంటాడు. ఎనిమిదివేల శ్లోకాలు గల గొప్పకావ్యం. చాలా రసవత్తరంగా వుంటుంది అంటారు. అచ్చుపడలేదు. లయతాళం- నడక విచిత్రంగా నడుపుతూ ఇప్పటికీ జైన పండితులు గానంచేస్తారు ఇందులోని గీతాలను.

మచ్చుకు- (ఆరంభంలోనే)

(1) దుహవియడియ కరణ ఆయాడ,
దుహదంసియ ధమ్మనిహి దుహనమంతవిషయపారణు.
దుషకమణాణందయరు, దుహసువణ్ణరయణప్పహావణు,
మహసుహు వియరియు విమలగుణరాసి జలహిరయణిందు.
పణయసురాసురనరనియరకయథుయి రిసహ జిణిందు.

22. **నాలాయణం—** మాణిక్యసూరి రచించింది. కుబేరపురాణం- అని కూడా ఇంకోపేరు వుంది. 12వ శతాబ్దివాడు. ఇది పదిస్కంధాలున్నూ ఒక్కొక్క దానికి పదేసిసర్గలున్నూ గల మహాగ్రంథం. యశోధరచరితం అనుభవ

సారం మొదలయిన గ్రంథాలు వ్రాసినట్లు చెప్పుకొన్నాడు. ఇది ఇంకా ముద్రితం కాలేదు.

23. **పంచమీకహా**— మహేశ్వరసూరిది. అచ్చైంది భవిస్సయత్తకహ (భవిష్యద్దత్తకథ) అని కూడా మరో పేరున్నది. అపభ్రంశప్రాకృతంలో వ్రాయబడిన మహాగ్రంథం. చక్కని శైలి. మంచి కథాగ్రంథము కూడాను. గ్రంథకర్త తననుగురించి కేవలం- సజ్జనోపాధ్యాయుశిష్యుణ్ణి అనుకోవడం తప్ప మరేమీ చెప్పుకోడు. ప్రాకృతభాషలో 2000 శ్లోకాలకు మించిన గ్రంథం. పది పెద్దకథలు ఇందులో వున్నవి.

శ్లో. దోపక్ఖుజ్జోయకరో దోసాసంగేణ వజ్జియో అమయో,
సిరిసజ్జణఉజ్ఝాయో అవువ్వచందువ్వ అక్ఖత్థో.
సీసేణ తస్స రయియా దసవి కహాణాయి మేఉ పంచమియే.
సూరిమహేసరయేణం భవియాణం బోహణత్థాయే.

24. **పంచమీకహా**— ధనపాలమహాకవిది. ఇదిన్నీ దాదాపు అంతటిగ్రంథమే. వాఙ్మయపరిశ్రామికులకు ఇందులో ఎన్నెన్నో వింతలూ విశేషాలూ కనిపిస్తవి. కథ మహేశ్వరసూరిగ్రంథంలోదే. పాకం వేరు.

1. అహిణవరంభగబ్భసోమాలఉ
ధణవయిఘరిపరివడ్ఢయిబాలఉ
కమలసిరిహిపీణుణ్ణయసట్టయం
పిల్లివిహాతుపియయి ధణవట్టహిం.

2. హత్థి హత్థు భమయిం జణకిందహో
చరియసుహావహు సుత్థు ణరిందహో
ణరణాహిం సయిం అంకిలయిజ్జయి
చామరగాహిణీహిం విజ్జజ్జయి.

పరమ విలాసిణీ హిం చుంబిజ్జయి
అణ్ణహిం పాసిడు అణ్ణహిం విజ్జయి.

25. **కుమారపాలప్రతిబోధ :-** సోమప్రభాచార్యరచితం. చక్కని రచనం. గద్యపద్యాలలో రచన పరుగులెత్తుతూ వుంటుంది. ముద్రితమైంది బరోడా వారి సంస్కృతగ్రంథమాలలో. ఉదాహరణం (నలునికథనుండి)-

రన్నా భణియం- కో ఏసో నళో ? గురుణా వుత్తం-సుణు!

శ్లో. అత్థి ఇహ భరయఖిత్తే కోసలదేశంమ్మి కోసలా ణయరీ,
జాయాంతిగుణావసణస్స హేయుణో జత్థ ఆచ్ఛరియం.

శ్లో. ఇక్ఖాగుకులుప్పణ్ణో నిరువమనయచాయలిక్కమప్పుళ్లో,
అరిపత్థియదివ్వినసహో నిసహో నామేణ తత్థనివో.

తస్స సుందరిదేవీ కుక్ఖిసంభూయా జణమణాణంద హేదుణందణా నలో కూబరోయ విదబ్భదేసమండణం కుండిణం నయరం, తత్థ అరి సంఘసింహసరహో భీమరహో రాయా. తస్స సయలం తేవురతరు పుప్పం పుప్పదంతీదేవీ !

26. **పృథ్వీచంద్రచరియం -** దీనిని శాంతిసూరిపండితుడు విక్రమశకం 11 వ శతాబ్దిలో రచించాడు.

శ్లో. ఇగతీసాహియసోలషసయేహిం వాసాణనివ్వుయే వీ,
క త్తియచరమతిషియే కి త్తియరిఖ్ఖేపరిసమత్థం.

27. **పార్శ్వనాథచరియం -** దేరభద్రసూరి రచించాడు. 9 వేల శ్లోకాలుగల ప్రాకృతగ్రంథం ఇంకా అచ్చుకాలేదు.

28. **లీలావయీకహా :-** దీనినే లీలావతీ అనికూడా అంటారు. ఇది 192 వఱకు ఉన్నదని చాలామంది ఎరగరు. అందులో తెలుగువారికి దీనిని ఎరు పఱచింది శ్రీయుతులు మానవల్లి రామకృష్ణకవిగారు ఇందులో శాతవాహ మహారాజు సింహళద్వీపపు రాజకుమారిక సంయోగము ఉపవర్ణిత మైనది దీనిని రచించినకవి తనపేరు చెప్పుకొనలేదు. అసారమతి యని తను దా చెప్పుకొన్నాడు. కవి తాత బహుళాదిత్యుడనీ, తండ్రి భూషణభ ఆనీ, వారిద్దరు నాల్గువేదముల నధిగమించినవారనీ యజ్ఞయాగాదిక్రియ

కర్మృతులనీ చెప్పుకొన్నాడట. హేమచంద్రాచార్యుని కావ్యానుశాసనము నందున్నూ వల్లభాచార్యుని న్యాయలీలావతీయందున్నూ భోజదేవుని దౌత్య ప్రకాశం లోనూ- ఈ లీలావతి పేర్కొనబడినదట. రామకృష్ణకవిగారు గ్రంథకర్తకాలం షుమారు క్రీ 6-7 శతాబ్దులమధ్యనై యుండుననిన్నీ, లాల్చందుభగవాన్దాసు గాంధిగారు 12వ శతాబ్దిలోనో అంతకుపూర్వమో అయి వుంటుందనిన్నీ నిర్ణయిస్తూ వున్నారు. కథావస్తువు మిక్కిలీ మనోహరంగాను శోకకరుణరసాలు వెల్లివిరిసేట్టున్నూ వర్ణింపబడ్డది అంటారు. గ్రంథం నేను చూడలేదు. రామకృష్ణకవిగారు కాపీచేయించి తెప్పించారని వింటున్నాను. ఈ క్రింద ఉదాహరించే శ్లోకాలు కవిగారి వ్యాసంలోనూ గాంధిగారి పుస్తకసూచిలోను ఉద్ధరించి ప్రదర్శించినవి అని చదువరులకు మనవి.

ప్రారంభంలో :-

శ్లో. నమహ సరోససుయరియ సణసవ్వవియం కరరుహావళీజుయలం,
హరిణక్క సవియడోరత్థలత్థిదలగబ్భిణం హరిణో. (1)
తం ణమహ జస్స తయియా తయియదయం తిహూయణం
తులంతస్స,
సాయారమణాయారే అప్పణ మప్పచ్చియ నిసణ్ణం. (2)
తస్సేన పుణో పణమహ నిహుయం హావిణా హసిజ్జమాణస్స,
అపహుత్త దేహకిలం ఘణద్ధవహసంఠియం చలణం. (3)
సో జయఉ జస్స పత్తో కంఠేరిత్థాసురస్స ఘణకసణో,
ఉప్పాయపవడ్డియకాలవాలకారిణీ భుయప్పవిహో. (4)
రక్ఖంతు వో మహోవహిసయణే సేసస్స ఫణిమణిపయీవా,
హరిణో సిహిసిహిణోత్థయకోత్థహంకందంకురాయారా. (5)
హరిణో జమలజ్జుణరిత్థకేసికంసస్స సురింద సేలాణ,
భంజణవళణవియారణ కట్టణధరణే భుయే ణమహ. (6)
కక్కసభుయకోప్పరపూరియాణణో కఢిణకయకరాలేసో,
కేసికిసోరకయత్థణకఉజ్జమో జయయి మహుమహణో. (7)

సో జయఉ జేణ తయలోయకవలణారంభగబ్భియము హేణ,
ఓసావణి వ్వ పీయా సత్త వి చులయత్థియా ఉహయిా. (8)

.... అహవా—

శ్లో. సో జయఉ జేణ సుయణా వి దుజ్జణా ఇహ విణిమయా భుయణే,
న తమేణ విణా పావంతి చందకిరణా వి పరిహావం. (13)

దుజ్జణసుయణాణ ఐమో ణిచ్చం పరకజ్జ వావడమణాణ,
ఏక్కే భసణసహాహ పరదోసపరంమ్ముహ అణ్ణే. (14)

అహవా న కోవి దోసో దీసయి సయలంమి జీవలోయమ్మి,
సవ్వోచ్చియ సుయణయణో జం భణిమో తం నిసామేహ. (15)

....ఆసి తివేయతిహోమగ్గిసంగసంజయణియతియసపరియోసో,
సంపత్త తివగ్గఫలో బహులాయిచ్చోత్తి ఐమేణ. (19)

అజ్జవి మహగ్గిపసరియధూమసిహాకలుసియం వ వచ్చయలం,
ఉవ్వహయి మయకలంకచ్ఛలేణ మయలంఛణో జస్స. (20)

తస్స య గుణరయణమహోవహీతే ఏక్కో సుయో సముప్పణ్ణో,
భూసణభట్టో ణామేణ నియయకులణహయలమయంకో. (21)

జస్స పియబంధవేహిమ్మి చఉవయలిణగ్గయే హిం వేయేహిం,
ఏక్కవయణారవిందత్థియేహిం బహుమణ్ణియోఅప్పా,
తస్స తణయేణ ఏయం అసారమయిణావి విరయియం సుణహ,
కోఊహలేణ లీలావయిత్తిణామం కహారయణం. (23)

ఈక్రింది శ్లోకాలు శ్రీమానవల్లి రామకృష్ణకవిగారు-(క్రోధన మాఖమాసపు) భారతిలో లీలావతీ కావ్యాన్నిగురించి పుష్పాంజలి అనేపేరుతో వ్రాయుచు ఉద్ధరించి వ్యాఖ్యానించినవి. శ్రీవారు లీలావతీకావ్యాన్ని కాపీచేయించి తెప్పించారనీ దానిని ఆంధ్రంలోకి తర్జుమాకూడా చేయించారనీ తెలిసింది కొందఱుమిత్రులద్వారా. ఎప్పుడు వస్తుందో. వీనిలో(18వది) శాతవాహనుని గ్రంథం చివఱ పేర్కొన్నది. 2, 3, 4, 5 లు భోజదేవుడు అనురాగప్రకాశలో - 321, 435, 487 గా

పేర్కొన్నారని, వారే చెప్పారు. ఆరోది ప్రాకృతప్రాశస్త్యాన్ని తెలిపేది లీలావతి లోనిదే. ఏడవది లీలావతిలో 777 వ పద్యమట 8, 9, 10, శాలివాహనివర్ణన సందర్భములవి. 11 వది లీలావతిలోని మధుపానవర్ణనలోనిదట. 12, 13, 14-లు ఆంధ్రదేశంలోని చారిత్రికప్రాంతాలను వర్ణించేవిన్నీ అసలు లీలావతిలో- 190, 242, 1147 సంఖ్యగల శ్లోకాలున్నూ, 16, 17 శాలివాహనుని హాలత్వ స్వీకార కాలు. 18, 19 లు నాగార్జునప్రశంసాకములు. 20-21 సింహళవర్ణనపరములు. చదువరులు ఈ ప్రతీతులు మనసునందుంచుకొనే ఈక్రిందిపద్యములు చదువవలయు నని ప్రార్థితులు.

894-813109
30-200 AD

శ్లో. (1) జయి వఢయి సాయశాయణ గంధవ్వకళంజ....తుంబురుణా,
సరరువిణోదేణ కిదం నాడయగేయం సలక్ఖణం యేదం.

(2) తా కిం బహు యేహింమ్మి చింతియేహిం నళకూయరో వరో హోయి,
విత్తాహివస్స తణయో గయముహ మహతుహపసాయేణ.

(3) జం అణుయి యం కుమారీఅణస్సలజ్జాయే సాహియకులస్స,
తం సవిసేనం పియసహీ మహ హయహియయేణ పారద్ధం.

(4) తం సిద్ధఉమారం పేచ్ఛియూణ ఏయేహిం సహియణజ్జేహిం,
అవిణయ మగ్గో హయలోఅణాహిం నీయమ్హో కిం భణిమో.

(5) ణ సహయి కాలక్ఖేవో హియయయం మహ మయణహు అవహపతిత్తం,
Acc NO - 27498
తస్స వి సందేహగయం నిసుయం చియ తవే వి.

(6) భణియం చ పియయమాయే రయియం మరహట్టభాసాయే,
అంగాయిం ఇమీ కహాయే సజ్జణా సంగజోగాయి.

(7) అహ కహ వేయజడస్స తస్స విసయాహిలాసవిముహస్స,
నిప్పజ్జయి లోయపియామహస్స ఏవంవిహం రూపం.

(8) జోసో అవిగ్గహో వి హు సవ్వాంగావయవసుందరో సుహయో,
దుద్దంసణో వి లోయణలోయణాణం దసంజణణో.

(9) కువయీ వి వల్లహో పణయియాణ తహ నయవరో వి
సాహసియో,
పరలోయభీరుయో వి హు వీరేక్కరసో తహచ్చేయ.

(10) సూరో వి సత్తాసో సోమో వి కలంకవజ్జియో నిచ్చం,
భోయీ వి న దోజీహో తుంగో వి సమీవదిన్నఫలో.

(11) వివిహేయిం వివిహవణ్ణుజ్జలాయిం సహయావసురహివాసాహిం,
నీలుప్పలపరిమళ వాసియాయిం దిజ్జంసి పాణాయిం.

(12) తం సత్తముహవిహత్తంబునివహనిద్ధోయ కలిమలుప్పంకం,
కహకహవి దేవ సుయిరేణ సత్తగోయావరీభీమం.

(13) ఇయతస్సకణయదేవాలయస్స దాహిణదిసాయి అణులగ్గం,
గోలాణయివయణవిసేసయం వరమ్మం మతాయయణం.

(14) ఏవం భణియో సో తేణ నరవయీయకణియేహిం దియహేహిం,
సంపత్తో కమలదళచ్ఛి సత్త గోయాయరీభీమం.

(15) తో గురువయణేణ ఏసా తం చియవష మన్నిఊణ తహ భణియం,
సవ్వాయరేణ హాలస్య పేసియావచ్ఛహో పహవో.

(16) బహుమన్నతో తంచియ మరణం సంతోసదిన్నని యహియయో.

(17) నాయజ్జుణోవరోహేణ నిగ్గయో నియపురాహిం తో.

(18) నాయజ్జుణభిక్ఖుపురస్సరేణ సరితీరసంఠియో రాయా,
విజయాణందేణసమం వివరాహుత్తం పరిక్కంతో.
లక్ఖిజ్జయి అజ్జవి గుంజిరాళిఉలవలయవాయులలఆహిం,
మహణుత్తిణ్ణో రావణ్ణమగ్గో సత్తిచ్ఛయతరూహిం.
సేవిజ్జయి సరసో హంసకణయభవణేసు సిద్ధమిధుణేహిం,
జమ్మలవంగేలావణ పరిమళవాసియో పవణో. (20-21)(ఇత్యాది)

29. **వసుదేవహిండీ** :- ఇది సంఘదాసవాచకులు రచించినది. ప్రాకృతభాషలో అతివిస్తృతములుగా వ్రాయబడ్డ వసుదేవచరిత్రల్లోకి ఇది మిన్న. ఈయన హరిభద్రసూరికంటెనూ ప్రాచీనుడనిన్నీ మహత్పంచకల్పభాష్యం మొదలయినగ్రంథాలు ప్రాకృతంలోనే వ్రాశాడనిన్నీ అంటారు.

30. **విలాసవతీకథ** :- ఇది 11 సంధులుగల గొప్ప అపభ్రంశభాషాకావ్యం అనీ సమరాయిచ్చకహలోనుండి ఉద్ధరించి పెంపుచేయబడ్డదనీ, కవే చెప్పుకొన్నాడు. కావ్యంపు ఆరంభం అంతం ఇట్లావున్నది :-

ఆరంభం:-

బహురయణమనోహరు నిమ్మల
పయహరు సగుణు సువణ్ణాహిత్థియవు,
భణ కన్న న సోహయి నయణు
మోహయి కవ్వహారు కంఠత్థియహు.

ఫఢమం పణమేవిణు ఉసహసామి
పుణు అజిఉవి వినిజ్జియభయు ధుణామి,
సంభవు భావేవిణు భవవిణా
సణు వందిలి అభినందణు గుణనిధాణు.

అంతం :-

పాణిజ్జమూలయూలే కోడియగణపిఉలవయిరసాహాఎ,
విమల మియచందఉలే వంసమ్మియ కవ్వకలాణం.
సంతాణేరాయసహసిహరిభప్పభట్టిసూరిస్స,
జసభద్దసూరిగచ్ఛే మహు రాదేసే సిరోహాయే,
ఆసి సిరిసంతిసూరీ తస్స వి సీసో జడమయియో,
సాహారణోత్తి ణామం సుపసిద్ధోఅత్థి పువ్వణామేణం.

మధ్య :-

జణ ఏక్కు ఖణంతరు ఖంతు దేవు అఖ్ఖంమి ధమ్మ ఖ్ఖరు తం సుణేవు,
జాయ దూమిజ్జయి అణ్ణులోఉ తా వరి కిఉ ధమ్మకహావిణోవు.

జావయ పరిద త్తిహిం జాయి కాలు తావరిపరిభావిఉ కమ్మజాలు,
సవ్వహో పరదోసుప్పడణేణ గుణుకవయు హోయి చింతహు
మణేణ. (ఇత్యాది.)

31. **వ్యవహార వివరణం**- ఇది ఎవరు చేశారో తెలియదు. ప్రాకృతంలో వ్రాయబడిన గొప్ప భాష్యగ్రంథం. వ్యవహారచూర్ణిభాష్యం అనికూడా దీనికి మఱోపేరు. చాలాశాస్త్రచర్చగల గ్రంథం.

32. **వజ్జాలగ్గం**- ఇది చక్కని అలంకారగ్రంథం. సరసమైనశయ్య. కవిత పరుగెత్తుతూ హాయి అనిపిస్తుంది. కావ్యశోభలూ లక్షణశోభలూ రెండూ ఉన్నవి. దాదాపు వేయిశ్లోకాలకు పైగాగల గ్రంథం. అన్ని కావ్యభాగాలు (వ్రజ్య) వజ్జలలో విభక్తాలు అయినవి. వజ్జాలగ్గగ్రంథకర్త జయవల్లభ సూరి అంటారు. మచ్చుకు సోయరవజ్జ (శ్రోతృవ్రజ్య)లోనుండి కొన్ని శ్లోకాలు. దీన్ని ఏ అనంతకృష్ణశర్మగారో ఆంధ్రీకరిస్తే ఎంతో ముచ్చటగా ఉంటుంది. కవి ఏ కాలంవాడో నేను చెప్పలేను.

శ్లో. దుఖ్ఖం కీరయి కవ్వం, కవ్వమ్మి కియే పయుంజాణా దుఖ్ఖం,
సంతే పయుంజమాణే సోయారో దుల్లహా హోంతి.

సక్కయం అసక్కయం పిహు అత్థో సోయారసంగమవసేణ,
అప్పువ్వరస విసేసం జణేయిజం తం ముహచ్ఛరియం.

ముత్తాహలం వ కవ్వం సహావవిమలంసువణ్ణసంఘడియం,
సోయారకణ్ణకుహరమ్మి పయడియం పాయడం హోయి.

కవ్వవజ్జనుండి.-[అంటే కావ్యవ్రజ్యనుండీ-మఱికొన్ని]-
సద్దావసద్దభీరూ పయేపయే కింపి కింపి చింతంతో,
దుఃఖేవి కహవి పావయి చోరో అత్థం కయీ కవ్వం.

సద్దపలోత్థం దోసేహిం వజ్జియం సులవియం పుఢం మఘరం,
పుణ్ణేహివి కహ పావయి ఛందే కవ్వం కళత్తం చ.

అణవరయబహుళరోమంచకంచుయం జణియజణమణాణం విదం,
జం ణ ధుణాణయి సీసం కవ్వం పేమ్మం చ కిం తేణ?

దీని అర్థం ఇదీ:. కవి అతికష్టపడి కావ్యం చేస్తాడు. చేసింతర్వాత దాన్ని లోకంలో ప్రచారానికి తీసికోరావడానికీ చాలా కష్టపడతాడు. ఒకవేళ ప్రయోగించినా (ప్రచారానికి తెచ్చినా) వినేవాళ్ళు దుర్లభంఅవుతారు. సంస్కృతంకానీండి అసంస్కృతకావ్యం కానీండి, అర్థస్ఫూర్తి అనేది వినేవారు లభించడంపైని ఆధారపడి వుంటుంది. అల్లాంటిశ్రోతలు దొరికీ, అది అపూర్వరసవిశేషాన్ని గలిగించడం అనేది చాలా వింతఅయినవిషయం. ముత్యాలకోవలాగా కావ్యంసహజంగా విమలంగానూ స్వర్ణసంఘటితంగానూ ఉంటుంది. శ్రోతలకర్ణకుహరాల్లో ప్రవేశించి ప్రకటం అవుతుంది. (కవ్వవజ్జ) శబ్దమే వస్తుందో అపశబ్దమే వస్తుందో అని భయపడుతూ వున్నవాడై మాటమాటకూ ఏమేమో ఆలోచించుకొంటూ ఎల్లాగో (కవిత) దొంగ సొమ్ముకోసరం కవి కవిత్వంకోసరం కష్టించి పొందగలుతారు. పదాలపొందికా - దోషవర్జనం-లాలిత్యమూ విస్పష్టతా, తీయందనమూ అనేవిగల భార్యానూ కావ్యమునూ ఎంతోపుణ్యంచేతనే లభిస్తాయి. సదా రోమాంచాన్ని గల్గిస్తూ విన్నవారికి ఆనందాన్ని వెల్లివిరియిస్తూ, తల పంకింపచేస్తూ వుండనట్టి కావ్యమున్నూ ప్రేమా కూడా నిష్ప్రయోజనాలు-అని తాత్పర్యం ఏర్పడుతుంది.

33. **శాంతినాథచరియం**-దీన్ని ప్రాకృతంలోనే పజ్జెండువేల శ్లోకాలగ్రంథంగా రచించాడు దేవచంద్రసూరి. సుప్రసిద్ధుడై సంస్కృతప్రాకృతాలలో ఆచార్యుడని పేరుపొందిన హేమచంద్రాచార్యునికి ఈయన గురువు. ఇంతవఱకూ అచ్చుకాలేదు ఈ గ్రంథం. ప్రాకృతపరిశ్రామికులకు నిధి. జేసల్మేరు భాండాగారంలో వున్నది.

34. **శత్రుంజయోద్ధారం** - ఋషభదాసు. ఈయన రాజపుత్రుడని కొందరూ, కాదు సాంగణ శ్రేష్ఠివంశం వాడని కొందరూ వివదిస్తారు. అతిప్రాచీనమైన ఘూర్జరప్రాకృతంలో 10 వేల గ్రంథంగా దీన్ని ఈయన వ్రాశాడు. ప్రాకృతం పరిశ్రమచేసేవారికి అమోఘములయిన ఎన్నో దేశీపదాలూ వృత్తాలూ అద్భుతంగా ఇందులో లభిస్తవి.

35. **సమరాయిచ్చకహా** - సాధారణాంకసిద్ధసేనసూరి రచించాడని కొందరూ, హరిభద్రుడిదని కొందరూ వాదిస్తారు. అచ్చైంది. చాలా గొప్పగ్రంథం. శైలి ఉయ్యాలలు ఊగుతూవుంటుంది. గద్యంలో పద్యంలో కూడా శైలిని

బట్టి హరిభద్రుడిదే అనడం న్యాయమనిపిస్తూవుంది. కొంచెము మచ్చు చూడండి కవిత ఎల్లాంటిదో-

ప్రారంభం:-

పణమహ విజియసుదుజ్జయనిజ్జియసురమణుయవిసమసరపసరం,
తిహుయణమంగళనిలయం వసహగయిగయం జిణం ఉసహం. (1)

పరమసిరివద్ధమాణం పణఢ్ఢమాణం విసుద్ధవరణాణం,
గయజోయం జోయీసం సయంభువం వద్ధమాణం య. (2)

పేసేచియ వావీసే జాయిజరామరణబంధణవిముక్కే,
తేలోక్కమత్థయత్థేతి తిత్థికరే భావయోణమహ. (3)

దేహుసుహం వో సురసిద్ధమణుయవందేహిసాయరం నమియా,
తిత్థియరవయణపంకయవిణిగ్గయా మణుహరా వాణీ. (4)

అలం పవిత్థరేణ! సుణహ సోయవ్వాయిం. పసంసహ పసంసయియవ్వాయిం, పరిహరహ పరిహారియవ్వాయిం ఆయరిహ ఆయరియవ్వాయిం, తత్థ,

శ్లో. సోయవ్వాయి జరామరసివసుహజణయాయి అత్థసారాయిం,
సవ్వన్నుభాసియాయిం భువణంమ్మి పయత్థియజసాయిం.

శ్లో. తాయించియవిజుహాణం పసంసణిజ్జాయి తహయజాయిం చ,
తేహించియ భణియాయిం సమ్మత్తన్నాణచరియాయిం.

36. సముద్దపాలీయం.-గ్రంథకర్త పేరేమో తెలీదు. కాని చక్కనిఅనుష్టుప్పుల్లో 500 శ్లోకాల గ్రంథం ఉన్నది. చక్కనికథలు శైలి ప్రశస్తమైనదే. రెండు శ్లోకాలు ఉదాహరణార్థం:-

శ్లో. చంపాయే పావియేణామ సావయే ఆసి వాణియే,
మహావీరస్స భగవయో సీసే సోఉ మహప్పణో.
నిగ్గంథే పావయణే సావయే సేవి కోవియే,
సోయేణ వవహారం తే పిహుద్దం నగరమాగయే.

పిహుడ్డే వవహరంతస్స వాణియో దేయి ధూయరం,
తం ససత్తం పయిగిజ్ఝసదేసపత్థియో.

37. **సుమతినాథచరిత్ర**-గ్రంథకర్త ఎవ్వరో తెలియదు. కాని 9500 శ్లోకాలుగల మహాగ్రంథం.

38. **సూక్తిముక్తావళి**-లేక సిందూర ప్రకరం-దీనికే సోమశతకం అనికూడా మరో పేరు ఉంది. చక్రసేశయ్యా ధారాశుద్ధిగల కవిత్వం. అతి సరసంగా వున్నది.

39. **హితోపదేశామృతం** - 500 గాథావృత్తాలతో 5 కథాభాగాలుగా వ్రాయబడినది. అచ్చుకాలేదు. కాని చక్కని రచనగల గద్యపద్యమయమైన ప్రాకృత కథా గ్రంథం.

చివఱ:-

సిరిఅభయదేవముణివయి విణేయ సిరిదేవభద్దసూరీణం,
అనివుణమయీాహిం సీసేహిం సిరిపరమాణంద సూరీహిం.
గాహాణం సంఖాయే పంచసయా పంచవీసహియా,

ఆరభం:-

నమియ సురాసురసిరల్హ సిరసరసమందారకుసుమరేణూహిం,
నిమ్మజ్జియపయహదప్పణే పణమిమో సిరసా.

40. **సేతుబంధకావ్యం**- ప్రవరసేనుడిది. దండిపండితుడని కీర్తిగన్న దండి పండితుడి ప్రశంసగన్న కావ్యం ఇది. ఉత్తమప్రాకృతమయిన మహారాష్ట్రి ప్రాకృతంలో వ్రాయబడ్డది. గ్రంథం అచ్చై సులభసాధ్యంగా వున్నందున ఒకటిరెండు శ్లోకాలే ఉదాహరిస్తాను. జగమెరిగిన బ్రాహ్మడికి జందెం ఎందుకూ? 15 ఆశ్వాసాలగ్రంథం, కాస్తాకూస్తా కాదు. కావ్యమాలలో ప్రకటితమైంది ఈ గ్రంథానికి కవిపెట్టిన అసలుపేరు రావణవహ మని. అయినా సేతుబంధమనే లోకంలో విఖ్యాతి పొందివున్నది.

శ్లో. ఐమహ అవడ్డియతుంగం అవసారియవిత్థయం అణోణయ గహిం,
అప్పలహుయ వరిసంగం అణాయపరమత్థ పాఉడం మహతుఉణం.

దణుయేంచరుహిరలగ్గే జస్స పురం తేణావుహావిచ్ఛడ్డే గుప్పం,
తీవివలాయా గలియవ్వధణంసుయే మహాసురలచ్ఛీ.

....అహిణవరాయారద్ధా చుక్కఖలియేషు విహతియపరిత్థవియా,
మేత్తివ్వ పముహరసియా ణివ్వోఢుం హోయి దుక్ఖరం కవ్వకహా.

....తం తిదసబందిమోఖ్ఖం సమిత్థత్తేల్లోక్కహియయసల్లుద్ధరణం,
సణయి అణురాయఇణ్హాం సీయా దుఖ్ఖఖయం దహముహస్సవహం.

గమియా కలంబవాయా దిత్థం మేహం ధయారియం గయణయలం,
సహియోగజ్జియసద్దో తహ వి హు స్సేత్థి జివియా ఆసంగో.

....దిత్థత్తి ణ సద్దహియం సచాహమందరం ణీససియం,
సోయయితుమంతిరుణ్ణంపహుణాజీయయిత్తి మారుయిఉవహూఢో.

కవిరాజు—ప్రాకృతాదికవుల స్థానం

ఈల్లా వుదాహరించడంసాగిస్తే అంతుముట్టడంకష్టం, కాబట్టి ఈ విషయం ఇంక కొంచెం కట్టిపెడతాను. ఇంతవఱకూ ప్రాకృతం అంటే నాటివ్యవహారికమైన శిష్టభాషే అనీ, అది తొల్తటిరోజుల్లో లాక్షణికులూ ఆచారపరులూ మున్నగువారిచేత తిరస్కరింపబడ్డా, ఆ తర్వాత శిష్టులూ ప్రమాణభూతులూ అయిన పండితులూ కవులూ గ్రంథకర్తలూ దార్శనికులూ కథకులూ ఆ భాషలోనే గ్రంథాలు వ్రాసీ, లక్షణాలు అలంకారశాస్త్రాలు ఏర్పరచీ వుండడంచేతనున్నూ, మతప్రచారకులునూ మతకర్తలున్నూ దానికి అగ్రస్థానం ఇచ్చి ప్రోత్సాహం చూపడం చేతనున్నూ, ఆ ప్రాకృతానికి గ్రంథప్రయోగార్హతా గ్రంథసమృద్ధీ లక్ష్యలక్షణ సంపదా ఇత్యాదులన్నీ యేర్పడ్డవి. కేవలం ఇంతమాత్రమే గాక కవిరాజులు రాజులూ తమతమ సారస్వతసభల్లో దానికి ఒక ప్రత్యేకమైన స్థానమున్నూ ఆ భాషలో కవితచెప్పేవారికి సంస్కృతికులతోపాటుగా సమానాలయిన గౌరవ

ప్రపత్తులూ కలిగించి పెంచి పోషించారు. ఇది రాజశేఖరకవిరాజు మాటలనుబట్టి విశదమవుతుంది. రాజశేఖరమహాకవి రాజకవి. రాజసభలను వర్ణించే ప్రస్తావనలో 10వ అధ్యాయంలో అంటున్నాడు వినండి -

పూర్వేణ ప్రాకృతాః కవయః, తతఃపరం నట నర్తక గాయన వాదన వాదక వాగ్జీవన కుశీలవ తాలవచారః, అన్యేపి తథావిధాః, పశ్చిమేనాఽపభ్రంశినః కవయః, తతః పరం చిత్రలేప్యకృతో మాణిక్య బంధకాః....దక్షిణతో భూతభాషాకవయః....ఉత్తరత స్సంస్కృతాః కవయః నివేశేరన్. (రాజశేఖర కావ్యమీమాంస 10. పే 54 - 55)

ఇల్లా అనడమే కాకుండా, ఆ మహారాజే ఆయాదేశాలలో ప్రాకృతభాషల యుచ్చారణసౌష్ఠవము చెడకుండా వాడుకలోనుంచికొని పోషించినమహారాజులను కూడా కొందరిని వుదాహరిస్తూవున్నాడు చిత్తగించండి -

1) శ్రూయతే హి మగధేషు శిశునాగోనామ రాజా. తేన దురుచ్చారా నష్టౌ వర్ణా నపాస్య స్వాంతఃపుర ఏవ ప్రవర్తితో నియమః. టగారాదయ శ్చత్వారో మూర్ధన్యాః తృతీయవర్జ మూష్మాణః త్రయః ఋగా రశ్చేతి. 2) శ్రూయతే చ శూరసేనేషు కువిందో నామ రాజా తేన పరుష సంయోగాక్షరవర్జ మంతఃపుర ఏవ ప్రవర్తితో నియమః 3) శ్రూయతే చ కుండలేషు సాతవాహనోనామ రాజా. తేన ప్రాకృతభాషాత్మక మంతఃపుర ఏవేతి సమానం పూర్వేణ. 4) శ్రూయతే చ – ఉజ్జయిన్యాం సాహసాంకోనామ రాజా, తేన చ సంస్కృత భాషాత్మకం అంతఃపుర ఏవేతి సమానం పూర్వేణ.

ఈ వాక్యాలనుబట్టి రానురాను ప్రాకృతభాషలు తొలుత తెగడబడ్డవే అయినా, తర్వాత ఎల్లా పొగడబడ్డవో, శిశునాగ కువింద కుంతల సాతవాహనాది రాజులు ఆ భాషల కెంతటి ఉన్నతిని ఇచ్చారో. పండితులూ కవులూ శాస్త్రవేత్తలూ నిరంతరమూ ఏరీతి శ్రమించి, గ్రంథాలు వ్రాసి ప్రబోధం కల్గించారో, స్పష్టము అవుతూనే వుందికద. కనుక ఈ చెప్పిన - లేక - వ్రాసినగ్రంథసందర్భం ప్రాకృత గ్రంథకర్తలూ - వారిప్రజాసేవా - అనే విషయాన్ని నిరూపించడమునకు పర్యాప్త

మనే తలుస్తున్నాను. ఇందులో స్థలసంకోచంచేతా, నా తెలివితక్కువచేతా నేను పేర్కొనని గ్రంథాలు వందలూ వేలూ ఉన్నవని చదువరులు జ్ఞప్తిఉంచుకో ప్రార్థితులు.

అంతవృద్ధి పొందిన ప్రాకృతభాషలు నేడు ఏమైనవి ?

ఇక ఈ విషయం ముగిస్తున్నాను. ప్రకృతం ఇక్కడ శేషించిన రెండు మూడు విషయాలు చెప్పవలసి వున్నది. కొందరికి ప్రాకృతం నిజంగా ఇంత యభివృద్ధి పెరిగివుంటే - మఱి ఆ వాఙ్మయం ఏదీ ? - అనే ప్రశ్న కలగడం సహజం. కాబట్టే అల్లా చాలామంది ప్రశ్నిస్తూ వుంటారు కూడాను. వారికి నాది ఒక్కటే మనవి. వాఙ్మయం నాటిది నేడూ వున్నది. ఇక లేనిదేమంటే ఇప్పుడు ప్రాకృతం మఱి ప్రచారంలో లేకపోవడమే. ఈ దోషం సంస్కృతానికి కూడా నేడు వుండనే వున్నది. ఆనాటి ప్రాకృతం నేడు వివిధములయిన దేశభాషల క్రింద మారి వృద్ధిపొంది గుర్తింపలేనంతటి విభిన్నతను పొందింది, విభక్తులయి దేశదేశాలకు చెదరిపోయిన సోదరకుటుంబాలలాగానే. ప్రత్యేకించి దేశభాషా రూపులతో వికాసం పొందడం ఆరంభం గావడంతోటే ఆ తొల్లిటి గ్రాంథికభాషా - వ్యావహారిక భాషా (అంటే ప్రాకృతం) అల్లాగే స్తంభించిపోయినవి. అంటే వున్నంతవఱకూ ఆనాటిగ్రంథరూపం గానే నాటిసంస్కృతప్రాకృతాలు స్తంభించి పోయినవి. దేశభాషలు దేశకాలపరిస్థితుల ననుసరించి పెఱుగుతున్నవి. పెఱిగినవి. ఇంకా పెఱుగుతవి కూడా. ఇదే కారణం అంటాను.

వివరింపవలసిన ప్రధానవిషయం వివరించాను. ఉపాదేయంగా వుంటే గ్రహించండి. అనుపాదేయమైయితే త్రోసిపుచ్చండి. నాకు పట్టుదల లేదు. సిగ్గూ అభిమానం అంతకన్నా లేదు తెలిసింది కొంచెం. తెలియవలసింది హెచ్చు. నాకు గల ప్రాయంలోనూ ప్రాజ్ఞతలోనూ వుపయోగించనిది హెచ్చు, లోకానికి వుపయోగించేది తక్కువ. అయినా ఏదో గోలపెడుతూనే వుంటాను. అది నాస్వభావమైనట్లే ఇష్టం లేకుంటే వినకండావుండటం మీకున్నూ.

ఆంధ్రులు - అందులో నేటిపండితులూ ప్రాకృతపరిశ్రమం చెయ్యవలసిన ఆవశ్యకం చాలా విస్తారంగా వుంది ;

నేడు ఆయుష్మంతులై ఆదర్శమణులై వున్న ఆంధ్రదేశపు గ్రాంథిక

వాదులపైని నేను చాలా గౌరవాదరాలు చూపేవాడనే. తిరుపతి వేంకటేశ్వర కవులు, వేంకటరాయశాస్త్రిలు, మండపాక పార్వతీశ్వరులు, కవిరాజులు, (సారస్వతంలో గాకున్నా సంపదలోనేనా) గొప్పవారుగావుండే జయంతివారూ, త్రిపురానదొరలు ఆచంటలు జనమంచిపీఠాలు ఈ మొదలయిన వారందరికీ ప్రాత స్స్మరణలు సమర్పిస్తూనే వుంటాను. కాలం మారినది. ప్రవృత్తులూ అభిరుచులూ మారినవి. సారస్వత క్షేత్రం విస్తరించింది. ప్రాతవి కల్పవృక్షాలుగాకున్నా కల కాలం వుపయోగించే సంజీవనీమహౌషధులే. కాని కొత్తమొక్కలు నాటేకాలం సమీపించింది. యువకవర్గంవారిది నేటికాలం రాబోయే కాలం కూడా. వారు వెనుకటివారికి కృతజ్ఞత చూపుతూ వారివ్యవహారాన్ని మఱవకండా జ్ఞాపకంవుంచు కొని, ముందుకాగలవారికి మార్గదర్శకులు కావాలని నా కోరిక. (భాష కట్టుదిట్టం చెడవలెనని నేను అనను. శిష్టవ్యవహారం గ్రంథస్థంగా అంగీకరిస్తే చాలు.) వివిధ దేశాలవారూ తమతమ సారస్వతోద్యానాలు బాగుచేసికొంటున్నారు. ఆంధ్రుల్లో అట్టిప్రయత్నం జరగాలి. కొంత ఆరంభమైంది కూడా. నేటిపండితులు శక్తి గలవారు కొందరేనా ప్రాకృతాలలో పరిశ్రమించవలె నని ప్రార్థన. ప్రాకృత వాఙ్మయ పరిశ్రమచేయగలపండితులు - అయిదు ఆరుగురుకంటే లేరు. శ్రీ రాళ్ళ పల్లి అనంతకృష్ణ శర్మ, తల్లావఝ్ఝుల శివశంకరశాస్త్రి, వేటూరి ప్రభాకరశాస్త్రి, చిలుకూరి నారాయణరావు, మానేపల్లి రామచంద్రశాస్త్రి, వేలూరి శివరామశాస్త్రి, పింగళి లక్ష్మీకాంతం, మేడేపల్లి వెంకటరమణాచార్యులు ఇత్యాదులు కొంద రున్నారు. ఈ సంఖ్య చాలదూ. నేడు వాఙ్మయవిమర్శనంకోసం పరిశ్రమించే వారూ, చరిత్రకోసం వెదకేవారూ కూడా ప్రాకృతం గాలించాలి. ఎన్నో దేశ్యాలు ఎన్నో కల్పనలు ఎన్నెన్నో వాక్చమత్కారాలు, సరసపణితులు, ఎన్నో చరి త్రాంశాలు - ప్రాకృతం ఇస్తుంది. తక్కినవాటిని వదలుకొనవలెనని నా మనవి కాదు. దీన్నిన్నీ ప్రధానంగా ఎంచండి-అనే.

ఉపసంహారం - నేటివ్యావహారికభాషా - గ్రాంథికభాషావాదుల కొకమనవి.

ప్రాకృతాన్ని గురించే ఈవ్యాసంలో వ్రాయవలసివున్నా, సాదృశ్య సాన్ని హిత్య సంబంధాలనుబట్టి నేటి గ్రాంథికవ్యావహారికవాదాన్నికూడా, ఆద్యంతాలూ ఐతచేశాను. పుత్తికొకక బుద్ధి. ఇది నా బుద్ధి. క్షమించి ఈ ప్రార్థన చిత్తగించండి.

భాషమారగూడదూ నన్నయతిక్కన్నలనాటిరూపమే వుండాలి అనడం భాషాభివృద్ధికి సాధనం కాదని మనవి. కనుక నేడు శిష్టులని వ్యవహరించే ప్రామాణికుల ప్రయోగాలకూ వ్యవహారానికిన్నీ తాము అనుశాసనం ఇస్తే చాలు. వ్యావహారికవాదులు తృప్తి పొందుతారు. కాదని తెగిందాకా బిగదీయడం గ్రాంథికమునకు గూడా ముప్పే. ఇది గ్రాంథికవాదులకు మనవి. అష్టదిగ్బంధాలూ చేయడం తన్మూలాన - అలో అనిపించడం ఎంత తప్పో, వ్యావహారికంలోనైనా న్యాయములగు నీతినియమాలకు బద్ధులై సంచరించడమూ గ్రంథాలు వ్రాయడమున్నూ లేకుండా ఉత్పథవిహారం చెయ్యడం కూడా అంతే తప్పు. నేడు కొందరుకొందరు నవసంప్రదాయంవారి గ్రంథాలల్లో వ్రాతల్లో కూడా ఈ నవ హెచ్చుతూంది. విశృంఖలత్వం అనేది స్వాత్మపతనానికి కారణం. కాబట్టి లోకవ్యత్యయం కలగకుండా ఆవశ్యకములయిన కట్టుబాట్లను చేసికొని నడవడం వ్యావహారిక భాషాసంప్రదాయంవారికి ముఖ్యకర్తవ్యమని సవినయంగా మనవిచేస్తున్నాను.

వ్యావహారిక భాషావాదపు అర్హతా ప్రామాణ్యం స్థాపించడం అయిపోయింది. ఇప్పుడందులో అభివృద్ధి గ్రంథరచనా ధారళంగా ఏర్పడాలె. అందుకై శ్రీ రామమూర్తి పంతులుగారూ వారి యనుయాయివర్గం కృషిచేసి రస్తాలూ రోడ్లూ మేడలూ మిద్దెలూ తోటలూ దొడ్లూ తీర్చి పామరజనాలను అనుగ్రహించాలని ప్రార్థన. ఈప్రార్థనతోనే న్యాయములూ ధర్మ్యములూ అయినకోర్కెలు కొనసాగించే దేవికి అనంతంగా నమోవాకాలు సమర్పించుకుంటాను. శ్రీరామమూర్తి పంతులుగారు - శేషించిన వారిజీవితంలో వ్యావహారికభాషాకల్పవృక్షపు దివ్యపరిమళములను తనివి దీర గ్రోలగలుగునట్లు భగవాను డనుగ్రహించుగాక, స్వస్తి.